తెలుగు మాసపత్రిక

రూ.25/-

పేజీలు : 52

# కమలవాణి

# KAMALAVANI

సంపుటి : 27 సంచిక : 4 ఏప్రిల్ 2026



## బెంగాల్, అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా ఘనవిజయం

## కేంద్ర కార్యాలయంలో మార్మోగిన విజయోత్సాహం!

# మహిళా బిల్లును కాంగ్రెస్ ఓడించినందుకు ప్రజల నిరసన కార్యక్రమాలు




















తెలుగు మాసపత్రిక

# కమలవాణి
KAMALAVANI

సంపుటి : 27 సంచిక : 4 ఏప్రిల్ 2026

## లోపలి పేజీల్లో

బెంగాల్, అస్సాంలలో భాజపా ప్రభంజనం 4
బెంగాల్‌లో కొత్త అధ్యాయం 8
భాజపాకు ప్రజల ఆశీర్వాదం 12
బెంగాల్‌లో చారిత్రక విజయం 14
తెలంగాణలో రాబోయేది భాజపా ప్రభుత్వమే! 18
దేశాభివృద్ధిలో తెలంగాణ పాత్ర కీలకం - మోడీ 20
రైల్వే జోన్ ఏర్పాటుపై గెజిట్ నోటిఫికేషన్ జారీ 24
ఆంధ్రప్రదేశ్‌కు గ్రోత్ ఇంజన్‌గా గూగుల్ 26
మహిళా సాధికారతకు కాంగ్రెస్, ఇండీ కూటమి ద్రోహం 30
మహిళలను అణచివేస్తున్న కాంగ్రెస్ ఇండీకూటమి 32
మహిళల ఆగ్రహాన్ని కాంగ్రెస్ ఎదుర్కోక తప్పదు 36
మహిళలకు ద్రోహం చేసిన కాంగ్రెస్, మిత్రపక్షాలు 40
కాంగ్రెస్, ఇండీ కూటమిల కుట్ర 42
మహిళల కలల్ని అణచివేసిన ప్రతిపక్షాలు 44
ప్రజాస్వామ్య చరిత్రలో ఇది ఒక చీకటి రోజు 46
మహిళల హక్కులను కాలరాసిన ఇండీ కూటమి 48
భాజపా ఆవిర్భావం జాతీయ పునర్నిర్మాణ ప్రారంభం 54
విజయాల్లో పౌరుల క్రియా శీలక భాగస్వామ్యం కీలకం 60
భారత్-న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం 62
భారత్-దక్షిణ కొరియా వ్యూహాత్మక భాగస్వామ్యం 64

మీ వార్తలు, సంబంధిత ఫొటోలు, ఫొటోలోని వారి పేర్లు, బాధ్యతలతో సహా మెయిల్‌లో కూడా కమలవాణికి పంపించవచ్చు. మీరు పంపాల్సిన చిరునామా ఈ మెయిల్
Kamalavani 2017@ gmail.com

Published and Printed by NUKALA MADHUKAR on behalf of Bharateeya Janata Party and Printed at Kala Jyoti Process Pvt Ltd, Nidumukkala village, Tadikonda mandal,GUNTUR - 522016. A.P. Editor : VAMARAJU SREE SATYA MURTY Phone: 0866-2441135

Vulluri Gangadhar, Associate Editor,
Ch.Srinivas, Sub Editor

## సంపాదకీయం

### సోనార్ బంగ్లా స్వప్నం సాకారం

సంకల్పం గెలిచింది.. సోనార్ బంగ్లా స్వప్నం సాకారమైంది! పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల గెలుపు భారతీయ జనతా పార్టీ ప్రస్థానంలో ఒక సువర్ణ అధ్యాయం. మన ప్రాతఃస్మరణీయుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ జన్మభూమిని కాషాయమయం చేసిన అక్కడి ఓటర్లకు హృదయపూర్వక కృతజ్ఞతలు. ఆయన ఏ కాశ్మీర్ కోసం బలిదానం చేశారో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆర్టికల్ 370 రద్దుతో దానికి సంపూర్ణ విలీనం కల్పించారు. నేటి తాజా ఫలితంతో ముఖర్జీ ఆశయాలు మరింత బలంగా నెరవేరాయి.

ఇది కేవలం రాజకీయ విజయం కాదు. తృణమూల్ సృష్టించిన భయంపై మోదీ గారి మీద పౌరులు ఉంచిన నమ్మకం సాధించిన ఘనత. దశాబ్దాలుగా వామపక్షాల అణచివేత, ఆపై టీఎంసీ హింసాత్మక పాలనను ధైర్యంగా ఎదుర్కొని నిలబడిన కిందిస్థాయి శ్రేణుల త్యాగాలకు దక్కిన ప్రతిఫలం. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, బెదిరింపులకు భయపడకుండా సైద్ధాంతిక మార్గంలో నడిచిన అమరవీరుల కుటుంబాలకు ఈ అఖండతీర్పు గొప్ప నివాళి. ఇటువంటి చారిత్రక ఘట్టంలో రాష్ట్ర అధ్యక్షుడు సమీక్ భట్టాచార్య, ప్రతిపక్ష నేత సువేందు అధికారి, జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సహా అంకితభావంగల ప్రతి ఒక్కరి కృషి ఎంతో అభినందనీయం. దేశంలో హిందూ వ్యతిరేక విధానాలను అమలుచేస్తూ, బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడిన ఇండీ కూటమి, ముఖ్యంగా రాహుల్ గాంధీకి సామాన్యులు తగిన గుణపాఠం చెప్పారు. నారీ శక్తి వందన్ చట్టాన్ని అవమానించిన వారిని, చొరబాటుదారులను రక్షించేవారిని నిర్ద్వంద్వంగా తిరస్కరించారు.

కేవలం తూర్పు రాష్ట్రంలోనే కాకుండా అస్సాం, పుదుచ్చేరిలలో లభించిన ఆధిక్యం కేంద్ర ప్రభుత్వ అనుకూలతకు (ప్రో-ఇన్‌కంబెన్సీ) సజీవ సాక్ష్యం. పన్నెండేళ్లయినా ప్రధానిపై ప్రేమ ఏమాత్రం తగ్గలేదు. అభివృద్ధి హామీలు నెరవేర్చడం, మోదీ గ్యారెంటీలను వాస్తవరూపంలోకి తీసుకురావడం వల్లే ఎన్డీయే పట్ల అచంచల విశ్వాసం వ్యక్తమవుతోంది.

చైతన్య మహాప్రభు, స్వామి వివేకానంద, రవీంద్రనాథ్ ఠాగూర్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ నడయాడిన పుణ్యభూమి పూర్వవైభవాన్ని తిరిగి తెచ్చేందుకు మన అగ్రనాయకత్వం కృతనిశ్చయంతో ఉంది. సురక్షితమైన 'సోనార్ బంగ్లా' కల సాకారానికి కాషాయదళం అహర్నిశలు శ్రమిస్తుంది. గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు ఆత్మనిర్భర్ జెండా సగర్వంగా ఎగురుతోంది. భవిష్యత్ సవాళ్లను దీటుగా ఎదుర్కొనేందుకు సంస్థాగత యంత్రాంగం పూర్తి పోరాట పటిమతో అడుగులు ముందుకు వేస్తోంది.

# బెంగాల్, అస్సాంలలో భాజపా ప్రభంజనం




దేశవ్యాప్తంగా నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ, ఎన్‌డీఏ మిత్రపక్షాలు తిరుగులేని మెజార్టీతో విజయం సాధించాయి. ఇందులో కీలకమైన పశ్చిమ బెంగాల్‌ను భాజపా భారీ మెజారిటీతో కైవసం చేసుకుంది. 15 ఏళ్లుగా అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ ఇచ్చింది. అస్సాంలో హిమంత బిశ్వ శర్మ నేతృత్వంలో ఎన్నికలకు వెళ్ళిన భాజపా ఐదింట నాలుగొంతుల మెజారిటీ సాధించింది. పుదుచ్చేరిలో రంగస్వామి నేతృత్వంలోని ఏఎన్ఆర్సీ అధికారం నిలబెట్టుకుంది. ఆయా రాష్ట్రాల్లో పలువురు మంత్రులు మట్టికరిచారు. పశ్చిమ బెంగాల్‌లో భాజపా విజయం నేపథ్యంలో ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో సంబరాలు జరిగాయి. ఇందులో పాల్గొన్న ప్రధాని మోదీ .. ప్రతీకార రాజకీయాలుండవని, పరివర్తన సాధిస్తామని హామీ ఇచ్చారు. బెంగాల్‌లో భాజపా విజయంపట్ల సంతోషం వ్యక్తం చేశారు. కేరళలో ఓటమితో ప్రస్తుతం దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లెఫ్ట్‌కు అధికారం లేకుండా పోయింది. ముగ్గురు ముఖ్యమంత్రులు స్టాలిన్, విజయన్, మమతా బెనర్జీ ఓడిపోయారు. హిమంత బిశ్వ శర్మ, రంగస్వామి తమ పదవులు నిలబెట్టుకున్నారు. తమిళనాడులో కొత్తగా పుట్టిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) అనూహ్యంగా అతి పెద్ద పార్టీగా అవతరించి అధికారం దిశగా అడుగు లేసింది. ఇక కేరళలో అనవాయితిని పునరుద్ధరిస్తూ అధికార మార్పిడి జరిగింది. యూడీఎఫ్ గెలిచింది.

## బెంగాల్‌లో కమల వికాసం

తూర్పు ప్రాంతంలోని పశ్చిమ బెంగాల్‌లో భాజపా చారిత్రాత్మక విజయాన్ని సొంతం చేసుకుంది. బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వ సుదీర్ఘ పాలనకు తెరదించి.. మూడింట రెండొంతులకు పైగా మెజార్టీతో రాష్ట్రంలో తొలిసారి సర్కారును ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. ఉదయం ఎన్నికల కౌంటింగ్ ప్రారంభమైనప్పటి నుంచే భాజపా ఆధిక్యంలో ఉంది. అక్కడ ఇక్కడ అని కాకుండా సరిహద్దుల్లో, గిరిజన ప్రాంతాల్లో, పారిశ్రామిక కారిడార్లలో భాజపా హవా కొనసాగింది. కోల్‌కతాతోపాటు కొన్ని గ్రామీణ ప్రాంతాల్లోనే తృణమూల్ కొన్ని విజయాలను సాధించగలిగింది. బెంగాల్‌లో మెజారిటీ మార్కు 148 కాగా.. భాజపా 206 సీట్లు సాధించింది. తృణమూల్ 81 సీట్లకే పరిమితమైంది. తృణమూల్ అధినాయకురాలు, వరుసగా 15 ఏళ్లు సీఎంగా ఉన్న మమతా బెనర్జీ తనకు కంచుకోటలాంటి భవానీపూర్ నియోజకవర్గంలో ఒకప్పటి తన సన్నిహిత అనుచరుడైన ప్రస్తుత భాజపా కీలక నేత సువేందు అధికారి చేతిలో పరాజయం పాలవడం తాజాఎన్నికల్లో మరో సంచలన పరిణామం. ఆమె 15,015 ఓట్లతేడాతో ఓడిపోయారు. సువేందు నందిగ్రామ్‌లోనూ గెలిచి, ఆ నియోజకవర్గంపై తనకున్న పట్టును మరోసారి నిరూపించుకున్నారు. ఆమెతోపాటు దాదాపు 20 మంది మంత్రులు ఓడిపోయారు. సువేందు అధికారి రెండు చోట్లా విజయం సాధించారు. ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న సమయంలో మమతా బెనర్జీ తీవ్ర అసహనానికి గురయ్యారు. చివరి వరకూ వేచి ఉండాలని, విజయం తమదేనని మధ్యాహ్నం సమయంలో వీడియో సందేశంలో



పేర్కొన్నారు. ఎన్నికల సంఘం, భాజపాపై తీవ్ర విమర్శలు చేశారు. అయితే సాయంత్రానికి తృణమూల్ పరాజయం పరిపూర్ణమైంది. వివాదాస్పద ఏజేయూపీ నేత హుమాయూన్ ఖాన్ తాను పోటీ చేసిన 2 స్థానాల్లోనూ విజయం సాధించారు. కాంగ్రెస్ సీనియర్ నేత అధీర్ రంజన్ చౌదరి బహరంపూర్‌లో ఓడిపోయారు.

## భారీ పోలింగ్‌కి కారణం ఇదే

పోలింగ్ రోజున ఓటర్లు బారులు తీరి ఓట్లేశారు. అత్యధికంగా 93 శాతం ఓట్లు పోలవ్వగా కొన్ని ప్రాంతాల్లో 97 శాతం పోలింగ్ జరిగింది. ఎన్నికల ఫలితాల రోజున భాజపా గెలుపుతో జనాలు రోడ్లపైకి వచ్చి పండుగ జరుపుకున్నారు. బెంగాల్‌లో ఓట్ల లెక్కింపు ప్రారంభం నుంచీ భాజపా ఆధిపత్యం స్పష్టంగా కనిపించింది. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన కనీస మెజార్టీ మార్కు (148)ను పార్టీ సులభంగా అధిగమించింది. ఉత్తర బెంగాల్‌నుంచి జంగల్‌మహల్ వరకు.. సరిహద్దు జిల్లాల నుంచి పారిశ్రామిక బెల్టుల వరకు అంతటా కమలం హవా సాగింది. తృణమూల్‌కు ఇన్నాళ్లూ పెట్టని కోటల్లా ఉన్న ప్రాంతాల్లోనూ భాజపా సత్తాచాటింది. భాజపా జోరుతో చంద్రిమా భట్టాచార్య, ఉదయన్ గుహ, శశి పంజా, మొలోయ్ ఘటక్, బ్రత్య బసు తదితర మంత్రులు పరాజయం పాలయ్యారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో పరాజయం పాలైన భాజపా సీనియర్ నేత దిలీప్ ఘోష్ ఈ ఎన్నికల్లో ఖరగ్‌పూర్ సదర్ స్థానంలో 26 వేలకు పైగా ఓట్ల తేడాతో గెలిచారు. పానీహటీ నియోజకవర్గంలో భాజపా టికెట్‌పై బరిలో దిగిన ఆర్జీ కర్ ఆసుపత్రి అత్యాచార బాధితురాలి తల్లి రత్నాదేబ్‌నాథ్ విజయం సాధించారు. మాధాభంగా స్థానంలో కేంద్ర మంత్రి, భాజపా నేత నిశిత్ ప్రమాణిక్ సునాయాస విజయం సాధించారు. 2021లో బెంగాల్‌లో ఒక్క సీటూ దక్కించుకోలేకపోయిన కాంగ్రెస్.. ఈసారి రెండు స్థానాలు (ఫరక్కా, రాణీనగర్) గెలుచుకుంది. సీపీఎంకు ఒక స్థానం దక్కింది. ఆ పార్టీ అభ్యర్థి ముస్తాఫిజుర్ రహ్మన్ డొమ్కల్ నియోజకవర్గంలో గెలుపొందారు.



## అస్సాంలో మూడోసారి

ఈశాన్యంలో పెద్దన్నలాంటి రాష్ట్రం అస్సాంలో వరుసగా మూడోసారి కమలం వికసించింది. హిమంత బిశ్వశర్మ ఒంటి చేత్తో పార్టీకి తిరుగులేని విజయం సాధించిపెట్టారు. జలాక్ బరీలో వరుసగా ఆరోసారి హిమంత గెలిచారు. ఆయనకు లక్షకు పైగా మెజారిటీ వచ్చింది. రాష్ట్రంలో మెజారిటీ మార్కు 64 కాగా భాజపా కూటమి 102 సీట్లలో విజయం సాధించింది. భాజపా సొంతంగా మెజారిటీ (82) సాధించడం విశేషం.

## రంగసామిదే పుదుచ్చేరి

కేంద్రపాలితప్రాంతం పుదుచ్చేరి మరోసారి రంగసామికే పట్టం కట్టింది. ఎన్డీయే కూటమిలో ఉన్న ఆయన రెండోసారి వరుసగా అధికారం చేపట్టనున్నారు. ఈ కూటమి 18 చోట్ల విజయం సాధించింది. యానాంలో ఎన్డీయే కూటమి అభ్యర్థి మల్లాడి కృష్ణారావు ఘన విజయం సాధించారు.



## 21కి చేరిన ఎన్డీయే పాలిత రాష్ట్రాలు

పశ్చిమ బెంగాల్‌లో విజయం సాధించడంతో దేశంలో ఎన్డీయే పాలనలో ఉన్న రాష్ట్రాల సంఖ్య 21కి పెరగనుంది. బెంగాల్ విజయంతో భాజపా స్వతంత్రంగా పాలించే రాష్ట్రాలు 15 కు చేరనున్నాయి. అదనంగా బీహార్‌లో జేడీయూ, ఆంధ్రప్రదేశ్‌లో తెదేపా, నాగాలాండ్‌లో నాగా పీపుల్స్ ఫ్రంట్, మేఘాలయలో నేషనల్ పీపుల్స్ పార్టీ తదితరాలతో కలిపి భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల సంఖ్య 21కి చేరుతోంది.

★★★

# అసోంలో భాజపా మూడోసారి ఘన విజయం

ఈశాన్య రాష్ట్రమైన అసోంలో మరోసారి భాజపా గుబాళించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేస్తూ భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమి హ్యాట్రిక్ కొట్టింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన స్థానాలకు మించి ఓట్లు, సీట్లు సాధించి విజయ దుందుభి మోగించింది. మొత్తంగా 126 అసెంబ్లీ స్థానల్లో 101 సీట్లలో ఎన్డీయే కూటమి గెలుపొందింది. సీఎం బిశ్వశర్మ జలుక్‌బారి నియోజకవర్గం నుంచి ఆరోసారి ఎన్నికయ్యారు. తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి బిదిషా నియోగ్‌పై ఆయన 89,434 ఓట్ల అధిక్యంతో ఘన విజయం సాధించారు. భాజపా, అసోం గణపరిషత్ (ఏజీపీ), బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్ (బీఆర్ఎఫ్) కూటమి అయిన ఎన్డీయే అప్రతిహత ఆధిక్యాన్ని కనబర్చింది. భాజపా 90 స్థానాల్లో, ఏజీపీ 26 స్థానాల్లో, బోడోలాండ్ 11 స్థానాల్లో పోటీచేశాయి. భాజపా 81 స్థానాల్లో విజయం సాధించగా, ఏజీపీ, బీఆర్ఎఫ్ 10 సీట్ల చొప్పున కైవసం చేసుకున్నాయి. కాంగ్రెస్ నేతృత్వంలోని అసోం సమ్మిళిత్ మోర్చా (ఏఎస్ఎం) 21 సీట్లకే పరిమితమైంది. 99 స్థానాల్లో పోటీ చేసిన కాంగ్రెస్ 19 మాత్రమే గెలుచుకుంది. కాగా అసోంలో 15ఏళ్ల కాంగ్రెస్ పాలనకు తెరదించుతూ 2016లో భాజపా కూటమి విజయం సాధించగా సర్బానంద సోనోవాల్ సీఎం అయ్యారు. 2021లోనూ పార్టీ కూటమి విజయం సాధించింది.

### ప్రభుత్వంపై విశ్వాసం

రాష్ట్రంలోని భాజపా ప్రభుత్వం గత ఐదేళ్లలో 1.6 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడంతో యువత పార్టీవైపే నిలిచారు.
ఒంటరి మహిళలు, విడాకులు తీసుకున్న మహిళలు, దివ్యాంగులైన మహిళలు, 45 ఏళ్లు నిండిన అవివాహిత మహిళలకు నెలకు రూ.1250 చొప్పున సాయం అందించేందుకు ప్రవేశపెట్టిన 'ఆరుణోదయ' పథకాన్ని



హిమంత ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తుండటం బాగా కలిసొచ్చింది. ఈ పథకం ద్వారా 38లక్షల మంది మహిళలు లబ్ధిపొందుతున్నారు. జాతి-మాటి-భేటీ (సంఘం-గుర్తింపు, భూమి, మాతృభూమి-మూలాలు) పేరుతో అస్సాం గుర్తింపును కాపాడతామని హిమంత హామీ ఇచ్చారు. ఇది అక్రమ వలసలకు వ్యతిరేకంగా స్థానిక అస్సామీల అస్థిత్వ పోరాటానికి ప్రతీకగా

# కేరళలో సత్తాచాటిన భాజపా



కేరళలో భాజపా 3 స్థానాల్లో గెలిచింది.నేమోం, చాతన్నూర్, కాళకూటం అసెంబ్లీ నియోజకవర్గాలను కైవసం చేసుకుంది. నేమోం స్థానంలో రాజీవ్ చంద్రశేఖర్ తన సమీప అభ్యర్థిపై 4,978 ఓట్ల తేడాతో గెలుపొందారు. చాతన్నూర్‌లో బీబీ గోపకు మార్ 4,398 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. కాళకూటంలో కేంద్ర మాజీ మంత్రి వి. మురళీధరన్ 428 ఓట్ల తేడాతో గట్టెక్కారు. కేరళ అసెంబ్లీ ఎన్నికలకు సంబం ధించి భాజపా తొలిసారి 2016లో ఓ సీటు సాధించింది. నేమోం నియోజకవర్గం నుంచి సీనియర్ నేత రాజగోపాల్ గెలిచారు. కేంద్ర మంత్రి జార్జ్ కురియన్ తాను పోటీ చేసిన కంజిరప్పల్లిలో మూడో స్థానంలో నిలిచారు. ఈ ఎన్నికల్లో భాజపా 11.42 శాతం ఓట్ల శాతం పొందింది.

### ఆరుచోట్ల రెండో స్థానం

కేరళం అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారిగా మూడు సీట్లు గెలుచుకున్న భాజపా మరో ఆరు నియోజకవర్గాల్లో రెండో స్థానంలో నిలిచింది. తిరువళ్ల నియోజకవర్గం నుంచి బరిలోకి దిగిన భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనూప్ ఆంటోనీ 43078 ఓట్లు సాధించారు. కేరళ కాంగ్రెస్ (కేఈసీ) అభ్యర్థి వర్గీస్ మెమ్మెన్‌కంటే 10,146 ఓట్లు మాత్రమే వెనుకబడ్డారు. ఇక్కడ 2021 ఎన్నికల్లో భాజపా 16.25 శాతం ఓట్లతో మూడో స్థానానికి పరిమితం కాగా ఇప్పుడు 30.61 శాతం ఓట్లు సాధించింది. పాలక్కాడ్‌లో భాజపాకి చెందిన శోభా సురేంద్రన్ 49052 ఓట్లు సాధించారు. యూడీఎఫ్ అభ్యర్థి రమేశ్ పిషారోడి కన్నా 13,147 ఓట్లు మాత్రమే వెనుకబడ్డారు. ఇక్కడ 2024 ఉప ఎన్నికలో భాజపాకి 28.80 శాతం ఓట్లు లభించగా, ఈసారి 33.33 శాతం ఓట్లు దక్కాయి. ఇక అట్టింగల్

# ఈ మహిళలు పోరాట యోధులు


కలితా మాఝీ

నాలుగిళ్లలో పనిచేస్తూ ఎమ్మెల్యే స్థాయికి ఎదిగిన మహిళ ఒకరు. స్త్రీలపై తృణమూల్ నేతల అరాచకాలకు వ్యతిరేకంగా గళమెత్తిన మహిళ మరొకరు.. ఇలా సాధారణ నేపథ్యాల నుంచి వచ్చిన అతివలు పలువురు పశ్చిమ బెంగాల్ శాసనసభ ఎన్నికల్లో విజయం సాధించి అందరి దృష్టిని ఆకర్షించారు.

**పని మనిషి నుంచి ఎమ్మెల్యేకు**

పశ్చిమ బెంగాల్ లోని తూర్పు బర్ధమాన్ జిల్లా గుస్కరారు చెందిన కలితా మాఝీ ఇళ్లలో అంట్లు తోముతూ, దుస్తులు ఉతుకుతూ నెలకు కేవలం 2,500 నుంచి 4,000 వరకు సంపాదించేవారు. భర్త ప్లంబర్‌గా పనిచేస్తారు. భాజపా బూత్ స్థాయి కార్యకర్త గానూ ఆమె పనిచేశారు. పార్టీ ఆమె నిబద్ధతను గుర్తించి 2021లో తొలిసారి టికెట్ ఇచ్చింది. ఆ ఎన్నికల్లో మాఝీ ఓడిపోయారు. అయినా ఆమెపై భాజపా నమ్మకం ఉంచి ఈ ఎన్నికల్లో ఔస్‌గ్రామ్ నియోజకవర్గం నుంచి అభ్యర్థిగా నిలబెట్టింది. ఆమె తన సమీప టీఎంసీ ప్రత్యర్థిపై 12,535 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు.

**తృణమూల్ అరాచకాలపై గొంతెత్తి..!**


రేఖాపాత్ర

రేఖాపాత్ర.. సందేశ్‌ఖాలీకి చెందిన ఓ సాధారణ గృహిణి. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) మాజీ నేత షేక్ షాజహాన్, అతని అనుచరుల అరాచకాలపై గొంతెత్తి దేశవ్యాప్త గుర్తింపు పొందారు. సందేశ్‌ఖాలీలో మహిళలపై జరుగుతున్న వేధింపులు, భూకబ్జాలకు వ్యతిరేకంగా చేసిన నిరసనల్లో పాల్గొన్నారు. దీంతో 2024 లోక్‌సభ ఎన్నికల్లో బషీర్‌హాట్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి ఆమెను ఎంపీ అభ్యర్థిగా భాజపా నిలబెట్టింది. ఆ ఎన్నికల్లో రేఖా పాత్ర ఓడిపోయారు. అయినా ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో హింగల్‌గంజ్ శాసనసభ సీటును ఆమెకు భాజపా కేటాయించింది. ఈసారి రేఖా పాత్ర 5,421 ఓట్లతో తన సమీప ప్రత్యర్థి.. టీఎంసీకి చెందిన ఆనంద్ సర్కార్‌పై విజయం సాధించారు.


రత్న దేబ్‌నాథ్

**న్యాయం కోసం రాజకీయాల్లోకి..**

ఆర్జీ కర్ మెడికల్ వైద్యకళాశాల ఘటన.. పశ్చిమబెంగాల్‌లో సంచలనం సృష్టించింది. ఈ ఘటనలో అత్యాచారం, హత్యకు గురైన బాధితురాలి తల్లి రత్న దేబ్‌నాథ్‌ను ఉత్తర 24 పరగణాల జిల్లాలో టీఎంసీ కంచుకోటైన పానిహటీ అసెంబ్లీ స్థానం నుంచి భాజపా తన అభ్యర్థిగా నిలబెట్టింది. ఆమె తన సమీప ప్రత్యర్థి, తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థి తీర్థంకర్ ఘోష్‌పై 28,836 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. తాను న్యాయం కోసమే రాజకీయాల్లోకి వచ్చానని, బాధిత మహిళల పక్షాన పోరాడతానని తెలిపారు.

★★★

## అసోంలో

నిలిచింది. బెంగాలీ మాట్లాడే బంగ్లాదేశీ ముస్లింల వలసలకు వ్యతిరేక ఉద్యమంగా ఇది రూపుదాల్చింది. ప్రభుత్వ నిధులతో నడుస్తున్న 1281 మదర్సాలను మార్చేసి వాటిని ప్రాథమిక విద్యాశాఖ పరిధిలోకి తీసుకురావడం, బహిరంగ ప్రదేశాల్లో బీఫ్ విక్రయాలను, తినడాన్ని నిషేధించడం వంటి చర్యలు మెజారిటీ వర్గం ఓటర్లపై సానుకూల ప్రభావం చూపాయి. కాగా, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ గౌరవ్ గొగోయ్ ఘోర పరాజయాన్ని చవిచూశారు. జోర్హాట్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి హితేంద్ర నాథ్ గోస్వామి చేతిలో 23,182 ఓట్ల తేడాతో ఓడిపోయారు.

## కేరళలో

లో భాజపా అభ్యర్థి పి.సుధీర్ 45,788 ఓట్లు సాధించగా సీపీఎం అభ్యర్థి ఓఎస్ అంబికకు 59 వేల ఓట్లు వచ్చాయి. సుధీర్ 13,375 ఓట్లు వెనుకబడ్డా రు. 2021లో ఈ స్థానంలో 25.92 శాతం ఓట్లతో భాజపా రెండో స్థానంలో నిలవగా ఈసారి 30.54 శాతం **ఓట్లను దక్కించుకుంది.**

# బెంగాల్‌లో కొత్త అధ్యాయం

## గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు కమల వికాసం



## పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగం

ఇది దశాబ్దాల కల నెరవేరిన చారిత్రక ఘట్టం. ఐదు రాష్ట్రాల (బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి, తమిళనాడు, కేరళ) అసెంబ్లీ , పలు రాష్ట్రాల ఉప ఎన్నికల్లో బీజేపీ, ఎన్డీఏ సాధించిన ఈ అద్భుత విజయానికి కోట్లాది కార్యకర్తలకు, ప్రజలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. పార్టీ అధ్యక్షుడు నితిన్ నబిన్ మార్గదర్శకత్వంలో సాధించిన ఈ గెలుపు భారతీయ ప్రజాస్వామ్య, రాజ్యాంగ విజయాలకు ప్రతీక. బెంగాల్‌లో రికార్డు స్థాయిలో 93% పోలింగ్, మహిళల విశేష భాగస్వామ్యం చారిత్రాత్మకం. అస్సాంలో బీజేపీ వరుసగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించడం అపూర్వం. ఇప్పుడు గంగోత్రి నుండి గంగా సాగర్ వరకు (ఉత్తరాఖండ్, యూపీ, బీహార్, బెంగాల్) అంతటా కమలం వికసించింది. నిష్పాక్షికంగా వ్యవహరించిన ఎన్నికల సంఘానికి, భద్రతా దళాలకు ప్రత్యేక అభినందనలు. గంగా, బ్రహ్మపుత్ర నదులు, కామాఖ్య మాత ఆశీస్సులతో, గొప్ప యోధుల స్ఫూర్తితో దేశాభివృద్ధి మరింత వేగవంతం అవుతుంది.

2013లో ప్రధానమంత్రి అభ్యర్థిగా కాశీలో నామినేషన్ వేసినప్పుడు "నన్ను గంగామాత పిలిచింది" అని నా హృదయాంతరాల్లోంచి ఒక మాట వచ్చింది. నేడు గంగా, బ్రహ్మపుత్ర నదులతో పాటు కామాఖ్య మాత ఆశీస్సులు మనపై మెండుగా ఉన్నాయి. అస్సాం ప్రజలు, ముఖ్యంగా తేయాకు తోటల ప్రాంతాల వారు, వరుసగా మూడోసారి ఎన్డీఏకు పట్టంకట్టి చారిత్రక హ్యాట్రిక్ అందించారు. శ్రీమంత శంకర్ దేవ్, లచిత్ బోర్ఫుకన్ వంటి గొప్పవ్యక్తుల స్ఫూర్తితో అస్సాం అభివృద్ధి మరింత వేగవంతం కానుంది. పుదుచ్చేరిలో 202 1 లో మేమిచ్చిన "బెస్ట్ పుదుచ్చేరి" విజన్‌ను నమ్మి ప్రజలు మళ్లీ మమ్మల్ని ఆశీర్వదించారు. యువత, మత్స్యకారుల సంక్షేమానికి మా ప్రభుత్వం నిరంత రం కృషి చేస్తుంది. "ప్రజా సేవే దేవుని సేవ" (నాగ రిక్ దేవో భవ) అనే మంత్రంతో పనిచేస్తున్నాం. అందుకే దేశంలోని 20కి పైగా రాష్ట్రాల్లో బిజెపి సుపరిపాలన అందిస్తోంది. హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ, బీహార్ రాష్ట్రాలతో పాటు నిరంతరం ఓటింగ్ శాతంలో కొత్త రికార్డులు సృష్టిస్తున్న గుజరాత్ స్థానిక సంస్థల ఎన్నికల విజయాలే ఇందుకు సజీవ నిదర్శనం.

ఒక కార్యకర్త గా ఈరోజు నా మనస్సు ఆనందంతో నిండిపోయింది. 1951లో "దేశమే సర్వోన్నతం" అనే భావనతో జనసంఘ్‌ను స్థాపించి, బెంగాల్‌ను దేశంలో అంతర్భాగంగా ఉంచడానికి అహర్నిశలు పోరాడిన డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి కల నెరవేరిన రోజిది. మే 4, 2026న బెంగాల్ ప్రజలు బిజెపికి చారిత్రాత్మక విజయాన్ని అందించి కొత్త అధ్యాయానికి నాంది పలికారు. నేటితో బెంగాల్ భయ విముక్తమై, అభివృద్ధిపై నమ్మకం పెంచుకుంది. "బెంగాల్‌లో మార్పువచ్చింది" (బాంగ్లాయ్ పరిబోర్తన్ హోయే గెచే) అనడానికి నేను గర్విస్తున్నాను.

ఈ విజయంతో పాటు, వందేమాతరం గేయం 150వ వార్షికోత్సవం సందర్భంగా భారత మాత

కు, రిషి బంకించంద్ర ఛటర్జీ గారికి బెంగాల్ ప్రజలు తమఘనమైన నివాళి అర్పించారు. యోగి రాజ్ శ్రీ అరవిందోగారికి కూడా ఓటర్లు చారిత్రాత్మక నివాళిఅర్పించారు. బెంగాల్‌లో మన ఎంతో మంది కార్యకర్తలు ఈ విజయం కోసం తమ ప్రాణాలను అర్పించారు. బిజెపికి చెందిన ఎంతో మంది మహిళా కార్యకర్తలు అనేక అకృత్యాలను భరించాల్సి వచ్చింది. కేరళ , బెంగాల్‌లలో బిజెపి కార్యకర్తలు ఎంతటి కష్టాలను ఎదుర్కొన్నారో, వారిపై ఎన్ని దాడులు జరిగాయో మీరు ఊహించలేరు. నేను ఈరోజు భారతీయ జనతా పార్టీ విజయం సాధించిన ఈ ఘనతను ఆ కార్యకర్తలందరికీ, వారి కుటుంబాలకు అంకితం చేస్తున్నాను. నేను ఈ విజయాన్ని బెంగాల్ ప్రజలకు అంకితం చేస్తున్నాను.

మే 4న వచ్చిన ఈ సాయంత్రం వేళ, బెంగాల్ పవిత్రభూమిపై ఈరోజు ఒక కొత్త సూర్యోదయం అయింది. ఇది తరతరాలుగా ఎదురుచూస్తున్న ఒక కొత్త ఉదయం. బిజెపి గెలుచుకున్న సీట్లు కేవలం ఎన్నికలసంఖ్యలు మాత్రమేకావు. భయం, బుజ్జగింపు రాజకీయాలు, హింసాత్మక రాజకీయాలను కూకటివేళ్లతో పెకిలించి వేసిన ఒక అచంచలమైన విశ్వాసానికి ఇది ప్రతీక.

ఈరోజు నుంచి బెంగాల్ భవిష్యత్తు కోసం ఒక కొత్త ప్రయాణం ప్రారంభమవుతుంది, ఇక్కడ అభివృద్ధి, అచంచలవిశ్వాసం కొత్తఆశలు అడుగడుగునా ముందుకు సాగుతాయి. నేను బెంగాల్‌లోని ప్రతి పౌరుడికి ఒక భరోసా ఇస్తున్నాను: బెంగాల్ ఉజ్వల భవిష్యత్తు కోసం బిజెపి రాత్రింబవళ్లు శ్రమిస్తుంది. బెంగాల్‌లో ఇకపై మహిళలకు భద్రతఉంటుంది, యువతకు ఉపాధి లభిస్తుంది. వలసలు ఆగిపోతాయి. మొదటి క్యాబినెట్ సమావేశంలోనే ఆయుష్మాన్ భారత్ పథకానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వబడుతుంది. చొరబాటుదారులపై కఠిన చర్యలు తీసుకుంటాము.



ఈ మహా విజయం సందర్భంగా మనం గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ గారిని కూడా స్మరించుకుందాం. మే 9 వ తేదీన వచ్చే 25వ వైశాఖం ఎంతో దూరం లేదు. మన సంకల్పం కూడా ఆయన కన్నకల లాంటిదే అయిఉండాలి: భయం లేని వాతావరణం, తల ఎత్తుకుని జీవించే స్వేచ్ఛ (వేర్ ది మైండ్ ఈజ్ వితౌట్ ఫియర్ అండ్ ది హెడ్ ఈజ్ హెల్డ్ హై). బిజెపి బెంగాల్‌లో అలాంటి భయరహిత వాతావరణాన్ని నిర్మించి తీరుతుంది – ఇది మోదీ గ్యారెంటీ.



బెంగాల్ ఎన్నికలు మరో కారణం చేత కూడా చాలా ప్రత్యేకం. గతబెంగాల్ ఎన్నికల సమయంలో ఎలాంటి వార్తలు వచ్చాయో మీరు గుర్తు చేసుకోండి: హింస, భయం అమాయకుల ప్రాణాలు కోల్పోవడం. కానీ ఈసారి దేశం మొత్తం ఒక కొత్త వార్తవింది: పశ్చిమ బెంగాల్‌లో శాంతియుతంగా ఎన్నికలు జరిగాయని. ఎన్నికల హింసలో ఒక్క పౌరుడి ప్రాణం కూడా పోకపోవడం బహుశా ఇదే మొదటిసారి. ఈ ప్రజాస్వామ్య పండుగలో తుపాకీ చప్పుళ్లు కాదు, ప్రజల గొంతులు ప్రతిధ్వనించాయి. మొదటిసారిగా భయం కాదు, ప్రజాస్వామ్యం గెలిచింది.

బెంగాల్ కొత్త మార్పుల వైపు అడుగులు వేస్తున్న ఈ తరుణంలో, నేను బెంగాల్‌లోని ప్రతి రాజకీయ పార్టీకి ఒక విజ్ఞప్తి చేయాలనుకుంటున్నాను. గత దశాబ్దాల్లో రాజకీయ హింస కారణంగా ఎన్నో జీవితాలు నాశనమయ్యాయి. ఈ ఎన్నికల హింసాత్మక అలవాట్లను మనం మార్చుకోవాలని నేను గట్టిగా నమ్ముతున్నాను. ఈరోజు బిజెపి గెలిచింది అంటే ప్రతికారం కాదు, మార్పు రావా



లని (బదలానహీ, బదలావ్ కి బాత్ హోనీ చాహియే). భయంకాదు, భవిష్యత్తు గురించి మాట్లాడాలి. దయచేసి హింసాత్మక రాజకీయాలకు స్వస్తి పలకాలని నా రాజకీయ మిత్రులందరికీ నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఎవరికి ఓటు వేశారో, ఎవరికి వేయలేదో అని చూడకుండా, బెంగాల్ అభివృద్ధి కోసం కలిసి పని చేద్దాం.

రాష్ట్రాల ఎన్నికలు వాటి ఫలితాలను రాజకీయ నిపుణులు వారి వారి పద్ధతుల్లో విశ్లేషిస్తున్నారు. కానీ ఈ ఫలితాలలో ఒక ముఖ్యమైన అంశం వాటి టైమింగ్. ప్రజలు ఓట్లు వేస్తున్న సమయంలో ప్రపంచంలో ఏం జరుగుతోందో మీరు చూశారు. పలుచోట్ల యుద్ధ సైరన్లు మ్రోగుతున్నాయి. అస్థిరత, అరాచకత్వం నెలకొంది, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు సంక్షోభంలో పడ్డాయి. ఆ సమయంలో భారత పౌరులు సుస్థిరత కోసం ఓటు వేశారు. పశ్చిమ ఆసియాలో జరుగుతున్న సంక్షోభం ప్రపంచం మొత్తాన్ని ప్రభావితం చేస్తోంది. కానీ భారతదేశం పూర్తిసామర్థ్యంతో ఈ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. భారతదేశం ఈ సవాళ్లలో కూడా ఐక్యంగా ఉందని, అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యంతో ముందుకు సాగుతోందని ఈ ఎన్నికల ఫలితాలు నిరూపించాయి.

అభివృద్ధిచెందిన భారతదేశం నిర్మాణంలో తూర్పు భారతదేశం పాత్ర ఎంతో కీలకం. భారతదేశం ఆర్థికంగా, రాజకీయంగా, సాంస్కృతికంగా బలమైన శిఖరాలపై ఉన్నప్పుడు, దానికి మూడు ముఖ్యమైన స్తంభాలు ఉండేవి. అంగ్ (బీహార్), బంగ్ (బెంగాల్), కళింగ్ (ఒడిశా). అప్పటి కళింగ సామ్రాజ్యం సముద్ర మార్గం ద్వారా ఆసియా దేశాలతో వాణిజ్యంచేసేది. అంగ, వంగ ప్రాంతాలు పట్టు, నేత విద్యా కేంద్రాలుగా (నలంద, విక్రమశిల) విలసిల్లాయి. భారతదేశ ఆత్మ ఇక్కడి నుండే వినిపించేది. కానీ బానిసత్వ కాలంలో ఈ ప్రాంతాలు బలహీనపడ్డాయి. ఈ మూడు స్తంభాలను తిరిగి బలోపేతం చేయడం అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి ఎంతో అవసరం. అందుకే అంగ, వంగ, కళింగ ప్రాంతాలు ఎన్డీఏ పట్ల విశ్వాసం ఉంచి మమ్మల్ని ఎన్నుకున్నందుకు నాకు ఎంతో గర్వంగా ఉంది.

అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో "నారీ శక్తి" (మహిళా శక్తి) ఒక ముఖ్యమైన స్తంభం. కానీ కాంగ్రెస్, మిత్రపక్షాలు మహిళా రిజర్వేషన్ బిల్లును (నారీ శక్తి వందన్ చట్టం) అడ్డుకోవడానికి ప్రయత్నించాయి. వారు ఆ చట్టాన్ని అవమానించారు. మహిళలకు రిజర్వేషన్లు వ్యతిరేకించే పార్టీలకు ప్రజలు బుద్ధి చెబుతారని నేను కొన్ని రోజుల క్రితమే చెప్పాను. ఈరోజు కాంగ్రెస్, టిఎంసి, డిఎంకె లకు మహిళలు సరైన తీర్పు ఇచ్చారు.

కేరళలో పదేళ్ల వామపక్షాల దుష్పరిపాలన వల్ల కాంగ్రెస్‌కు లాభంచేకూరి ఉండొచ్చు, కానీ వచ్చే ఎన్నికల్లో కేరళలోని సోదరీమణులు కూడా కాంగ్రెస్‌కు కచ్చితంగా గుణపాఠం చెబుతారని నాకు నమ్మకం ఉంది.

పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్లను అడ్డుకున్న సమాజ్‌వాదీ పార్టీ కూడా ఉత్తరప్రదేశ్ (యూపీ) మహిళల ఆగ్రహాన్ని ఎదుర్కోవలసిందే. మహిళా వ్యతిరేక సమాజ్‌వాదీ పార్టీ ఎన్ని ప్రయత్నాలు చేసినా తమ పాపాలను ఎన్నటికీ కడిగేసుకోలేదు. ఈరోజు మనం భారత రాజకీయాల్లో ఒక పెద్ద మార్పును చూస్తున్నాము. ఈరోజు దేశం మొత్తంలో కమ్యూనిస్ట్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రం ఒక్కటి కూడా లేదు. ఒక్కటంటే ఒక్కటి కూడా లేదు. ఇది కేవలం రాజకీయ మార్పు మాత్రమే కాదు, ఆలోచనా విధానంలో వచ్చిన మార్పు. అభివృద్ధి చెందుతున్న భారతదేశం ఏ దిశగా ముందుకు సాగాలనుకుంటోందో ఇది స్పష్టం చేస్తోంది. నేటి భారతదేశం అవకాశాలను కోరుకుంటోంది, అభివృద్ధిని కోరుకుంటోంది, విశ్వాసాన్ని కోరుకుంటోంది. నేటి భారతదేశం ప్రగతిని మరియు సుస్థిరతను కోరుకుంటోంది. దేశాన్ని ముందుకు తీసుకెళ్లే రాజకీయాలను నేటి భారతదేశం కోరుకుంటోంది.



దురదృష్టవశాత్తూ నేటి కాంగ్రెస్ పూర్తిగా వ్యతిరేక దిశలో పయనిస్తోంది. మొత్తం దేశం కమ్యూనిజంను పక్కన పెట్టిన తరుణంలో, దేశం తిరస్కరించిన అదే సిద్ధాంతాన్ని కాంగ్రెస్ స్వీకరించే పనిలో పడింది. అడవుల్లో అంతరించిపోతున్న మావోయిజం ఇప్పుడు కాంగ్రెస్‌లో తన మూలాలను బలోపేతం చేసుకుంది. అందుకే కాంగ్రెస్ అర్బన్ నక్సల్స్ ముఠాగా మారుతోంది. కాంగ్రెస్ ఒక విషయాన్ని ఎప్పటికీ మర్చిపోకూడదు. ప్రజలు తిరస్కరించిన ఆలోచనను ఎవరు అక్కున చేర్చుకుంటారో, ప్రజలు వారిని కూడా తిరస్కరిస్తారు.

ఈరోజు దేశంలోని ప్రతి రాష్ట్రం ఒకదానితో ఒకటి గొడవ పడకుండా, కలిసికట్టుగా ముందుకు సాగాలని కోరుకుంటోంది. ఈ ఎన్నికలు ఈ సందేశాన్ని చాలా స్పష్టంగా తెలియజేశాయి. బెంగాల్, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో ప్రజలు అధికారానికి దూరం చేసిన మూడు ప్రభుత్వాలకు ఒకే ఒక ఉమ్మడి గుర్తింపు ఉంది, అదే విభజన రాజకీయాలు. అదే వారి అసలు గుర్తింపు. వారి రాజకీయాలు ప్రజలను ఏకం చేసేవి కావు, విడదీసేవి. ఒక్కోసారి భాష పేరుతో వివాదాలు సృష్టించారు, మరొకసారి ఆహారపు అలవాట్లను బట్టి సమాజాన్ని విభజించడానికి ప్రయత్నించారు. సొంత దేశ పౌరులను సైతం బయటి వ్యక్తులు అని పిలిచారు. కానీ భారతదేశ ప్రజలు ఈ రాజకీయాలకు స్పష్టమైన సమాధానం ఇచ్చారు. వివాదం కాదు అభివృద్ధి కావాలని, విభజన కాదు విశ్వాసం కావాలని దేశం తేల్చి చెప్పింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలోని దాదాపు ప్రతి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది. స్వాతంత్ర్యోద్యమ సమయంలో ఉన్న భావోద్వేగాల వల్ల వారికి ఆ లాభం చేకూరింది, ఆ భావోద్వేగాల నుండి వచ్చిన ప్రజా తీర్పు అది. కానీ దేశం స్వాతంత్ర్యోద్యమ భావోద్వేగాల నుండి బయటపడి, క్షేత్రస్థాయిలో పని మీద దృష్టి సారించే కొద్దీ కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోతూ వచ్చింది. గత దశాబ్దాల్లో దేశంలో అనేక యువ తరాలు పెరిగాయి, కానీ కాంగ్రెస్ మాత్రం తగ్గుతూనే వచ్చింది. కాంగ్రెస్ దేశ సంస్కృతిని అర్థం చేసుకోలేకపోయింది. దేశ ప్రజల మనోభావాలను తెలుసుకోలేకపోయింది. ఆకాంక్షల రాజకీయాలు కాంగ్రెస్‌కు తెలియనే తెలియదు.

బిజెపి కి భారతదేశం, భారతీయత అనే భావన కన్నా మించినది ఏదీ లేదు. మాకు భారతదేశమే సర్వస్వం, భారతీయతే సర్వస్వం. బిజెపి కేవలం జాతీయ పార్టీ మాత్రమే కాదు, అది ప్రాంతీయ ఆకాంక్షల ద్వారా జాతీయ లక్ష్యాలను నెరవేర్చే పార్టీ. అందుకే బిజెపి తన భావజాలం, విజన్ అభివృద్ధిపై ఉన్న విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ దేశ ప్రజల మన్ననలు పొందుతోంది, ప్రజల ఆశీర్వాదం అందుకుంటోంది. బిజెపి కుటుంబ రాజకీయాలు చేయదు, క్షేత్రస్థాయి (గ్రౌండ్ లెవల్) రాజకీయాలు చేస్తుంది. అందుకే ఈరోజు ఈశాన్య భారతదేశం  బిజెపితో కలుస్తోంది. అందుకే ఈరోజు మొత్తం గిరిజన ప్రాంతాలు బిజెపికి ఇంతటి భారీ తీర్పును ఇస్తున్నాయి. అందుకే దేశంలోని మత్స్యకారుల అపూర్వ మద్దతు బిజెపితో ఉంది. అందుకే దేశ రైతుల తొలి ఎంపిక బిజెపి అయింది.

ప్రజాస్వామ్యంలో ప్రజల ఆకాంక్షలే అత్యున్నతమైనవి. తమిళనాడు ప్రజలు ఒక కొత్త ప్రయోగాన్ని ఎంచుకున్నారు. నేను యూడీఎఫ్ కి కూడా అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్రాల అభివృద్ధికి భారత ప్రభుత్వం భుజం భుజం కలిపి పనిచేస్తుందని నేను తమిళనాడు, కేరళ ప్రజలకు భరోసా ఇస్తున్నాను.

బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి ప్రజల ప్రతి ఆశను, ప్రతి ఆకాంక్షను మాసేవ ద్వారా నెరవేరుస్తాము. ఇదే నమ్మకంతో, బెంగాల్, అస్సాం,  పుదుచ్చేరిలలో మరోసారి బిజెపి, ఎన్డీఏలను గెలిపించినందుకు, ప్రజాస్వామ్యాన్ని గెలిపించినందుకు, పౌరులందరికీ, ఓటర్లందరికీ, దేశ ప్రజలందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను.

నాతో పాటు పలకండి: భారత మాతకు జై! భారత మాతకు జై! భారత మాతకు జై! వందేమాతరం! వందేమాతరం! వందేమాతరం!

★★★

# భాజపాకు ప్రజల ఆశీర్వాదం

## ఓటర్లకు హోంశాఖ మంత్రి అమిత్ షా అభినందన



పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా సాధించిన ఘన విజయం, గౌరవనీయులైన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు పశ్చిమ బెంగాల్ ప్రజలు వేసిన ఆమోదముద్ర అని కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా అభివర్ణించారు. ఈ చారిత్రాత్మక విజయాన్ని అందించిన పశ్చిమ బెంగాల్ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, భాజపా జాతీయ అధ్యక్షులు శ్రీ నితిన్ నబిన్, భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సమీక్ భట్టాచార్య, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ప్రతిపక్ష నేత శ్రీ సువేందు అధికారి, రాష్ట్రంలోని భాజపా కార్యకర్తలందరికీ ఆయన హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. ఎక్స్ (గతంలో ట్విట్టర్) వేదికగా శ్రీ అమిత్ షా పోస్ట్ చేస్తూ.. బెంగాల్ ప్రజలకు కోటి సార్లు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని పేర్కొన్నారు. ఈ అఖండ తీర్పు, భయానికి, బుజ్జగింపు రాజకీయాలకు, చొరబాటుదారులను రక్షించేవారికి బెంగాల్ ప్రజలు ఇచ్చిన గట్టి సమాధానం అని ఆయన అభివర్ణించారు. టీఎంసీసృష్టించిన"భయం" పై గౌరవనీయులైన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి మీద ఉన్న "నమ్మకం" సాధించిన విజయం ఇదని, తనలాంటి ప్రతి భాజపా కార్యకర్తకూ ఇది గర్వకారణమైన క్షణమని శ్రీ షా కొనియాడారు. బెంగాల్‌లో భాజపా సాధించిన ఈచారిత్రాత్మక విజయం అసంఖ్యాక కార్యకర్తల త్యాగం, పోరాటం, అంకిత భావాల ఫలితమని కేంద్ర హోంమంత్రి మరింత వివరించారు. హింసను ఎదుర్కొనికూడా కాషాయ జెండాను వీడని ఆయా కుటుంబాల దృఢసంకల్పానికి దక్కిన విజయం ఇదని ఆయన అభివర్ణించారు. శూన్యం నుంచి భారీ మెజారిటీ సాధించే వరకు పార్టీచేసిన ఈ కష్టతరమైన ప్రయాణంలో.. తమ ప్రాణాలను త్యాగంచేసి, హింసను ఎదుర్కొని, కష్టాలను భరించి, సైద్ధాంతిక మార్గంలో స్థిరంగా నిలబడిన ఆ కార్యకర్తలు, వారి కుటుంబాలందరికీ శ్రీ షా ఘనంగా నివాళులర్పించారు. ఈ అఖండతీర్పు ద్వారా, బెంగాల్ ప్రజలు అమరవీరులైన భాజపా కార్యకర్తలందరికీ నివాళులు అర్పించారని ఆయన తెలిపారు. ఈ చారిత్రాత్మక విజయం సాధించిన సందర్భంగా భాజపా జాతీయ అధ్యక్షులు శ్రీ నితిన్ నబిన్, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర భాజపా అధ్యక్షులు శ్రీ సమీక్ భట్టాచార్య, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ప్రతిపక్ష నేత శ్రీ సువేందు అధికారికి, బెంగాల్ నలుమూలలా స్థిరంగా నిలబడిన ప్రతి అంకితభావం గల కార్యకర్తకు ఆయన అభినందనలు తెలియజేశారు. బుజ్జగింపు రాజకీయాలుచేసే పార్టీలు ఎప్పటికీ మర్చిపోలేని విధంగా బెంగాల్ ప్రజలు చొరబాటుదారులకు, వారి మద్దతుదారులకు తగిన గుణపాఠం చెప్పారని శ్రీ అమిత్ షా రాశారు. గౌరవనీయులైన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంపై బెంగాల్ ప్రజలు ఏ ఆశలు, ఆకాంక్షలతో అయితే నమ్మకం ఉంచారో, అవి కచ్చితంగా నెరవేరుతాయని ఆయన ధీమా వ్యక్తంచేశారు. చైతన్య మహాప్రభు, స్వామి వివేకానంద, గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీల పవిత్ర భూమి అయిన బెంగాల్ కోల్పోయిన వైభవాన్ని తిరిగి పునరుద్ధరించడానికి, అలాగే 'సోనార్ బంగ్లా' (బంగారు బెంగాల్) కలను సాకారం చేయడానికి భాజపా పగలు, రాత్రి అనే తేడా లేకుండా అలుపెరగకుండా శ్రమిస్తుందని శ్రీ షా స్పష్టం చేశారు.

★★★



# పశ్చిమ బెంగాల్ విజయం - శ్యామా ప్రసాద్ ముఖర్జీకి నివాళి

## భాజపా జాతీయ అధ్యక్షులు నితిన్ నవీన్

ఈ ఎన్నికల్లో బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిల్లో భాజపా, ఎన్డీయేలను గెలిపించిన ప్రజలు, కార్యకర్తలకు నా హృదయపూర్వక అభినందనలు. 2024 తర్వాత ఎన్నికలు జరిగిన ప్రతిరాష్ట్రంలోనూ భారతీయ జనతా పార్టీకి ఘన విజయం కట్టబెట్టారు. ఈ రోజు పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి – ఈ మూడు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వచ్చాయి. ఈ ఫలితాలు దేశ ప్రజల అచంచల విశ్వాసం, మద్దతు మన ప్రధానమంత్రి నరేంద్రమోదీ పట్లే ఉన్నాయని స్పష్టంచేశాయి. ఇందుకు దేశ ప్రజలకు నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. దక్షిణ భారతదేశంలో కూడా మన పార్టీకి బలమైన ఉనికి లభించింది. రాబోయే రోజుల్లో దక్షిణ భారతదేశం కూడా భాజపా కమలంతో వికసిస్తుంది.

ఈ విజయం ఎన్నో పోరాటాల తర్వాత దక్కింది. దశాబ్దాల పాటు పశ్చిమ బెంగాల్‌ను కమ్మేసిన వామపక్షాలు, ఆ తర్వాత హింసాత్మక వాతావరణంలో నియంతృత్వ ధోరణితో తృణమూల్ ప్రభుత్వం అక్కడి ప్రజలను అణచివేసింది. ప్రజల మధ్య ఒక భయంకరమైన వాతావరణం నెలకొని ఉండింది. ఈ పోరాటంలో మన కార్యకర్తలు చేసిన ప్రాణత్యాగాలు, బలిదానాలకు, తమ కుమారులను, భర్తలను కోల్పోయిన మన తల్లులు, సోదరీమణులందరికీ నేను శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. వారి అంకితభావానికి అభివాదం చేస్తున్నాను. గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, ఆ భయానక వాతావరణం నుండి ప్రజలు భరోసాతో కూడిన వాతావరణం లోకి వచ్చారని నేను గట్టిగా నమ్ముతున్నాను.

ప్రభుత్వ అనుకూలత ఎన్నికల సమయంలో 'ప్రభుత్వ వ్యతిరేకత  ఉంటుందని దేశవ్యాప్తంగా అంటుంటారు. కానీ భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాలు, నరేంద్ర మోదీ నాయకత్వం కారణంగా ఈ రోజు 'ప్రభుత్వ అనుకూలత పట్ల చర్చ జరుగుతోంది. అందుకే అస్సాం, పుదుచ్చేరిలలో మన ప్రభుత్వాలు వరుసగా తిరిగి అధికారంలోకి వచ్చాయి. ప్రజలకు ఇచ్చిన అభివృద్ధి హామీలను నెరవేరిస్తే, మోదీ గ్యారెంటీలను వాస్తవరూపంలోకి తీసుకువస్తే, ప్రజలు అండగా నిలుస్తారని ఇది చూపుతోంది. మన నాయకుల మాటలకూ, చేతలకూ మధ్య ఎలాంటి వ్యత్యాసం లేదు. ఈ రోజు దేశవ్యాప్తంగా ఉన్న పరిస్థితులదృష్ట్యా, మనకు లభించిన ఈ మద్దతు ఒక స్పష్టమైన సంకేతాన్ని ఇస్తోంది. 12 ఏళ్ల తర్వాత కూడా నరేంద్ర మోదీ గారి పట్ల అదే నమ్మకం, ప్రేమ, ఆప్యాయత ప్రజలలో చెక్కుచెదరలేదు. గంగోత్రి నుండి గంగా సాగర్ వరకు ఎన్డీయే  ప్రభుత్వం ఏర్పడుతోంది.

పశ్చిమబెంగాల్‌లో సాధించిన విజయం అనేకవిధాలుగా కీలకమైనది. కాశ్మీర్ కోసం మన స్ఫూర్తిదాయక నాయకుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదానం చేశారు. ఆర్టికల్ 370 రద్దు ద్వారా ప్రధానమంత్రి గారు ఆ కాశ్మీర్‌ను భారతదేశంలో పూర్తిగా అనుసంధానించారు. ఈ రోజు అదే శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి జన్మస్థానమైన పశ్చిమ బెంగాల్‌ను కూడా భాజపా మయంగా చేసినందుకు అక్కడి ప్రజలకు అభినందనలు. ఈ ఎన్నికల్లో వైఫల్యం ఇండి  కూటమి నాయకుడు రాహుల్ గాంధీదే. వారు ప్రజలకు అన్యాయం చేశారు కాబట్టే, ఈ ఫలితాల తర్వాత ఇండి కూటమి పేకమేడలా కూలిపోతుందని నేను మీకు హామీ ఇస్తున్నాను. నారీ శక్తి వందన్ చట్టాన్ని (మహిళా రిజర్వేషన్) అవమానించిన వారికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. దేశంలో హిందూ వ్యతిరేక అజెండాను అమలు చేసి, విభజన తీసుకురావాలని చూసిన శక్తులను ప్రజలు ఓడించారు. ఈ రోజు పశ్చిమ బెంగాల్ సురక్షితమైన 'సోనార్‌బంగ్లా' (బంగారు బెంగాల్) గా ముందుకు సాగుతుంది. ప్రియతమ నాయకుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారికి నేను హామీ ఇస్తున్నాను. మీరు నాయకత్వం వహించండి, భారతీయ జనతా పార్టీ కార్యకర్త పూర్తి పోరాట పటిమతో, అంకితభావంతో రాబోయే కాలానికి సిద్ధంగా ఉన్నాడు.



ఈ రోజు పండుగ దినం. రేపటి నుండి మనం మళ్ళీ సేవాభావంతో పని చేస్తాము. మనం ఒక్క రోజు కూడా విశ్రాంతి తీసుకోని కార్యకర్తలం. ఏ సమయంలోనైనా, ఎలాంటి పరిస్థితుల్లోనైనా పోరాటంతో ముందుకు సాగాలన్న సంకల్పాన్ని మన నాయకుడు మనకు ఇస్తారు. కాబట్టి రండి, ఈ విజయ ఉత్సవంతో పాటు, కొత్త సంకల్పంతో మనం రేపటి నుండి మళ్ళీ ముందుకు సాగుదాం. రాబోయే కాలంలో భాజపా పతాకం దేశవ్యాప్తంగా ఇదే విధంగా ఎగురుతూ ఉండేలా కృషి చేద్దాం.

భారతమాతకు జై! వందేమాతరం! జై శ్రీరామ్!

★★★

# బెంగాల్‌లో చారిత్రక విజయం - మాధవ్




పశ్చిమ బెంగాల్‌లో భారతీయ జనతా పార్టీకి అద్భుత విజయం దక్కింది. కేవలం వెస్ట్ బెంగాలే కాదు, అస్సాం, పాండిచ్చేరిలో కూడా తిరిగి అధికారంలోకి రావడం నిజంగానే అద్భుతం. అస్సాంలో పార్టీ హ్యాట్రిక్ సాధించింది. పాండిచ్చేరిలో రంగస్వామి గారి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చింది. అలాగే తమిళనాడులో దుష్ట డీఎంకే ప్రభుత్వాన్ని మట్టికరిపించి ఒక అద్భుత విజయాన్ని విజయ్ సాధించారు. పార్టీ పెట్టిన ఒక సంవత్సరంలోనే ముఖ్యమంత్రిగా ఆయన ప్రమాణ స్వీకారం చేయడం స్వాగతిస్తున్నాం. ప్రజలు ఎక్కడ కూడా అవినీతిని సహించరని, నీతి నిజాయితీగా నిలబడే నాయకులకు గెలిపిస్తారని ఈ తమిళనాడు, వెస్ట్ బెంగాల్ ఎన్నికలే తార్కాణం.

### పశ్చిమ బెంగాల్‌తో చారిత్రక అనుబంధం

భారతీయ జనతా పార్టీకి వెస్ట్ బెంగాల్‌తో ఉండే అనుబంధం, పార్టీ కార్యకర్తలు అనుభవిస్తున్న ఆనందానికి కొలమానం లేదు. 1951 అక్టోబర్ 21న భారతీయ జనసంఘ్ రూపంలో ప్రారంభమైన మా పార్టీ, నేటికి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న ఈ సందర్భంలో వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ గారి



ఆత్మ ఆనందంతో మునిగితేలుతుంది. ఆయన త్యాగం, బలిదానం వల్లే ఇవాళ వెస్ట్ బెంగాల్‌లో నిజమైన దీపావళి ఈ గెలుపు ద్వారా వచ్చింది.

### వందేమాతరం, ఆజాద్ హింద్ ఫౌజ్ బెంగాల్ పాత్ర

ఇది కేవలం బీజేపీకే కాదు, దేశ ప్రజలందరికీ బెంగాల్‌తో ఒక అంతులేని అనుబంధం ఉంది. హిందూ ధర్మంపై ఆత్మవిస్మృతికి లోనైన జాతిలో తిరిగి ఆత్మవిశ్వాసాన్ని నింపి, పునఃప్రతిష్ఠించిన స్వామి వివేకానంద నడయాడిన నేలఅది. ప్రపంచ వేదికలపై భారతీయ ధర్మాన్ని చాటిచెప్పిన ఆయన పాదాక్రాంతమైన పుణ్యభూమి బెంగాల్. దేశానికి స్వాతంత్ర్యం రావడానికి కారణమైన వందేమాతరం ఉద్యమం 1905లో బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా పుట్టి దేశవ్యాప్తంగా దావానలంలా వ్యాపించింది. బంకించంద్ర ఛటర్జీ రాసిన ఆ వందేమాతరానికి నేటికి 150 సంవత్సరాలు. అలాగే ఆ ప్రాంతంలో నడియాడిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆజాద్ హింద్ ఫౌజ్ పోరాటం కారణంగానే మనకు స్వాతంత్ర్యం వచ్చింది.

### బెంగాల్ విభజన, హింస - కమ్యూనిస్టుల అరాచకాలు

1941లో భారతదేశ విభజన మత ఆధారంగా జరగాలి అన్నప్పుడు, బెంగాల్‌ను పాకిస్తాన్‌లో కలపకుండా అడ్డుకుని ఈస్ట్ బెంగాల్ (బంగ్లాదేశ్), వెస్ట్ బెంగాల్‌గా విభజించడానికి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అడ్డుకున్నారు. ఆయన ఏకంగా వీధుల్లోకి వచ్చి పోరాటం చేశారు. నోఖలీలో సుమారు 20 వేల మంది హిందువులు మారణహోమానికి గురైనప్పుడు, దానికి వ్యతిరేకంగా 1946 లో డైరెక్ట్ యాక్షన్‌ను ప్రకటించి హిందూ మహాసభ నేతృత్వంలో అందరినీ ఏకం చేశారు. ఆయన పోరాటం కారణంగానే బెంగాల్ రెండుగా విడిపోయి, పశ్చిమ బెంగాల్ మన దేశంలో ఉండిపోయింది. తూర్పు బెంగాల్ పాకిస్తాన్‌గా, ఆ తర్వాత బంగ్లాదేశ్‌గా మారింది. బంగ్లాదేశ్ ఏర్పడిన తర్వాత అక్కడ హిందువులపై దాడులు జరగడం వల్ల పెద్ద ఎత్తున వలసలు ప్రారంభమయ్యాయి.

సరిహద్దుల్లో చొరబాటుదారులు స్థిరపడటం వల్ల సామాజిక, భౌగోళిక మార్పులు ఏర్పడి మతపరమైన ఘర్షణలకు దారితీశాయి.

ఈ నేపథ్యంలో కమ్యూనిస్టులు సుమారు 30 ఏళ్లు పాలించారు. జ్యోతిబసు, బుద్ధదేవ్ భట్టాచార్యల నాయకత్వంలో రాష్ట్రాన్ని బుజ్జగింపు రాజకీయాలకు, రౌడీయిజానికి అడ్డాగా మార్చారు. నందిగ్రామ్ లాంటి ఘటనలతో రాష్ట్రంలో అశాంతి, హింసపెరిగాయి. ప్రజల తిరుగుబాటుతో కమ్యూనిస్టుల పాలన అంతమై, మమతా బెనర్జీ నాయకత్వంలో తృణమూల్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అయితే, మమతా బెనర్జీ పాలనలో కూడా బుజ్జగింపు రాజకీయాలు పరాకాష్టకు

చేరుకున్నాయి. ముస్లింలను సంతృప్తి పరిచే చర్యలు, చొరబాటుదారులకు ఆధార్, రేషన్ కార్డులు ఇచ్చి ఓటు బ్యాంకుగా మార్చుకునే ప్రయత్నాలు జరిగాయి. మహిళల భద్రత తీవ్రంగా క్షీణించింది. ఆర్.జి. కర్ ఆసుపత్రిలో జరిగిన అత్యాచార ఘటన, అనేక ప్రాంతాల్లో మహిళలపై జరిగిన దాడులు ప్రజల్లో తీవ్ర నిరాశను మిగిల్చాయి. దాడులను ఆపడంలో ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపించింది.

### తృణమూల్ కాంగ్రెస్ అరాచకాలపై విజయం

ఈ అరాచక శక్తులకు వ్యతిరేకంగా నరేంద్ర మోదీ, అమిత్ షా నాయకత్వంలో బీజేపీ తీవ్రంగా పోరాడుతోంది.

2021 ఎన్నికల తర్వాత జరిగిన హింసలో సుమారు 41 మంది బీజేపీ నాయకులు హత్యకు గురయ్యారు. 500 మందికి పైగా కార్యకర్తల ఇళ్లపై దాడులు జరిగి, వారు గ్రామాలను విడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయినప్పటికీ, "వందేమాతరం" ఉద్యమ స్ఫూర్తితో మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఇటీవల జరిగినఎన్నికలలో, ముస్లింలు అధికంగా ఉన్న మాల్దా, ముర్షిదాబాద్ లాంటి 63 నియోజకవర్గాల్లో కూడా భారతీయ జనతా పార్టీ అద్భుత విజయం సాధించడం విశేషం. 92% ఓటింగ్ నమోదు కావడం, బీజేపీకి 208 సీట్లురావడం మాకు ఎంతో ఆనందాన్ని ఇస్తోంది. 370 ఆర్టికల్ రద్దయ్యాక కాశ్మీర్ ఎలాగైతే మనదేశంలో పూర్తిగా విలీనమైందో, ఈ గెలుపుతో బెంగాల్ కూడా జాతీయవాదంతో మమేకమైంది.

### నకిలీ ఓటర్ల తొలగింపు మరియు ఎన్నికల సంస్కరణలు

ఎన్నికల్లో పారదర్శకత తీసుకురావడానికి ఓటర్ల జాబితా సవరణ చేపట్టారు. ఇందులో భాగంగా సుమారు 58 లక్షల దొంగ ఓట్లను (ముఖ్యంగా చొరబాటుదారులవి) ఏరివేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పర్యవేక్షణలో ఈ ప్రక్రియ పూర్తి



పారదర్శకంగా జరిగిందని వారు సర్టిఫికెట్ ఇవ్వడం గమనార్హం. నిష్పాక్షికమైన ఎన్నికల కోసం ఇలాంటి చర్యలు దోహదపడ్డాయి.

### అస్సాం - పాండిచ్చేరి విజయాలు

అస్సాంలో ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ నాయకత్వంలో బీజేపీ హ్యాట్రిక్ విజయం సాధించింది. ఈశాన్య రాష్ట్రాలను భారతదేశంతో కలిపి ఉంచడంలో, అలాగే చొరబాటుదారులను అరికట్టడంలో ఆయన చేసిన పోరాటం ఎనలేనిది.

పాండిచ్చేరిలో రంగస్వామి గారి నేతృత్వంలో సంకీర్ణ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడం ఆనందదాయకం.

తమిళనాడులో స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే నిరంకుశ పాలనకు మరియు సనాతన ధర్మంపై వారు చేసిన దాడులకు వ్యతిరేకంగా ప్రజలు తీర్పునిచ్చారు. నటుడు విజయ్ నాయకత్వంలో కొత్త ప్రభుత్వం వస్తే బాగుంటుందని ఆకాంక్షిస్తూ, ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. తమిళనాడులో జాతీయవాదం పెరగాల్సిన అవసరం ఉందని, మనసంస్కృతిని కాపాడటంలో తమిళులు ఎప్పుడూ ముందుంటారు.

### కేరళలో చారిత్రాత్మక మార్పులు

కేరళలో 1952 నుంచి జరిగిన ఎన్నికల్లో బీజేపీ కేవలం ఒక్క ఎమ్మెల్యే సీటు మాత్రమే గెలుచుకోగలిగింది. కానీ ఈ ఎన్నికల్లో ముగ్గురు ఎమ్మెల్యేలు గెలవడం గొప్పపరిణామం. ఏపీ ఇంఛార్జిగా వ్యవహరించిన వి. మురళీధరన్ గారు, అలాగే రాజీవ్ చంద్రశేఖర్ గారు గెలవడం పార్టీకి మరింత ఉత్సాహాన్నిచ్చింది. కేరళలో చిన్న చిన్న పార్టీలను కలుపుకుని బీజేపీ ఒక గొప్ప రాజకీయ ప్రయత్నం చేసింది. తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ నుండి కూడా పార్టీ కార్యకర్తలు, నాయకులు వెళ్లి రెండు నెలల పాటు కష్టపడి పనిచేశారు. రాష్ట్ర సంఘటనా మంత్రి మధుకర్ జీ ఆరు నెలల పాటు బెంగాల్‌లోనే ఉండి క్షేత్రస్థాయిలో తీవ్రంగా శ్రమించారు. ముస్లింలు అత్యధికంగా ఉన్న 63 నియోజకవర్గాల్లో కనీసం 30 స్థానాలు వస్తాయని ఆశిస్తే, అనూహ్యంగా 42 సీట్లను గెలుచుకున్నారు. ఎన్నో మండలాల్లో తిరిగి ఓటింగ్ శాతం పెరగడానికి కృషి చేశారు.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అనేకమంది పార్టీ కార్యకర్తలు కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు వెళ్లి పార్టీ విజయానికి ఎంతో కష్టపడి పనిచేశారు.

వాందరికీ నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

★★★

## ఈ విజయం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి అంకితం

## కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ



పశ్చిమ బెంగాల్‌లో భాజపా విజయం చారిత్రాత్మకం. అసోం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో బిజెపి అధికారాన్ని నిలబెట్టుకుంది. కేరళలో కమ్యూనిస్టుల పాలనలో బిజెపి నేతలపై దాడులు జరిగాయి. బెంగాల్‌లో 2011లో ఒక్క ఎమ్మెల్యే లేకపోయినా.. 2021లో 70 స్థానాల్లో భాజపా విజయం సాధించింది. ఇప్పుడు దాదాపు రెండు వందల స్థానాల్లో భాజపా విజయం దిశగా దూసుకెళ్తోంది. బెంగాల్‌లో మమతా బెనర్జీ అరాచకాలు, విధ్వంసకర ధోరణికి పాల్పడ్డారు. దేశ హితానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకున్నారు. బంగ్లాదేశ్ చొరబాటుదారుల వల్లే మమత గెలుస్తూ వచ్చారు. కేంద్రం నుంచి వచ్చేపథకాలు దుర్వినియోగం చేశారు. కేవలం సెంటిమెంట్‌ను రెచ్చగొట్టి, రాష్ట్ర ప్రయోజనాల కన్నా తన స్వార్థం చూసుకున్నారు. పోలింగ్ రోజు కూడా అనేక దాడులు చేయించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు. వీటిని అధిగమించి అక్కడి ప్రజలు మమత కుట్రలను తిప్పికొట్టారు. భాజపాపై నమ్మకంతో దాదాపు 200 స్థానాల్లో విజయం కట్టబెట్టారు. పశ్చిమ బెంగాల్‌లో చొరబాట్లను మమతా ప్రోత్సహించడం వల్లే గెలిచారంటూ తాము చెప్పిన మాటలే ఇప్పుడు నిజమని తేలాయి. బిజెపి అక్కడ అధికారంలోకి వచ్చేందుకు ఎన్నో సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తూనే ఉంది. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ సొంత రాష్ట్రం వెస్ట్ బెంగాల్‌లో బిజెపి జెండా రెపరెపలాడటం ఆనందంగా ఉంది. దేశంలో ప్రజలకు ఒకే చట్టం, ఒకే జాతీయ పతాకం ఉండాలని 1951లో ఇదే వెస్ట్ బెంగాల్‌లో ఆయన ఉద్యమం చేశారు. పార్టీ ఆవిర్భావం, శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి సమయంలో వెస్ట్ బెంగాల్‌లో బిజెపి విజయం సాధించడం గొప్పవిషయం. భవిష్యత్తులో పశ్చిమ బెంగాల్ అభివృద్ధిలో దూసుకుపోతుంది. కేరళలో బిజెపి మూడు స్థానాలతో అసెంబ్లీలోకి అడుగు పెట్టబోతోంది. తమిళనాడులో స్టాలిన్ పార్టీ కూడా ఓటమి పాలైంది. మహిళా బిల్లును వ్యతిరేకించిన వారికి ప్రజలు బుద్ధి చెప్పారు. డీలిమిటేషన్ వల్ల అన్యాయం జరుగుతుందని ప్రచారం చేసిన వారిని ప్రజలే ఓడించారు. భాజపాకి విజయాన్ని అందించిన ప్రధాని మోడీ, అమిత్ షా, ఇతర నేతలు, కార్యకర్తలకు ధన్యవాదాలు.

## బెంగాల్‌లో అటవిక పాలనకు చెక్: వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్.



పశ్చిమ బెంగాల్ ప్రజలు అటవిక పాలనకు చరమగీతం పాడుతూ స్పష్టమైన తీర్పునిచ్చారు. అసోంలో అభివృద్ధి, జనరంజక పాలనతో మరోసారి బిజెపి అధికారంలోకి వస్తోంది.

కేరళలో బిజెపి ఓట్ షేర్ గణనీయంగా పెరగడం దేశవ్యాప్తంగా మారుతున్న రాజకీయ సమీకరణాలకు నిదర్శనం. ముఖ్యంగా జాతీయ స్థాయిలో కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు బిజెపిని ఎదుర్కోవడానికి చేతులు కలిపినప్పటికీ, ప్రజలు మాత్రం 'సబ్ కా సాథ్.. సబ్ కా వికా స్' నినాదానికే పట్టం కట్టారు. గత 12 ఏళ్లుగా ప్రధాని మోడీ నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకా లే ఈ విజయాలకు వెన్నెముక. పశ్చిమ బెంగాల్ విషయంలో 'డిటెక్ట్, డిలీట్, డిపోర్ట్' (గుర్తించడం, తొలగించడం, బహిష్కరించడం) దిశగా బిజెపి అడుగులు వేయడం ఆ రాష్ట్ర భవిష్యత్తుకు కీలకం. బెంగాల్లో టీఎంసీ పదిహేనేళ్లుగా రాజకీయ హింసను ప్రేరేపించింది. ఇప్పుడు అక్కడి ప్రజలు ఆ పార్టీకి చెంపపెట్టు లాంటి తీర్పుని చ్చారు. గత 15 ఏళ్లలో తృణమూల్ ప్రభు త్వం బెంగాల్ను అస్తవ్యస్తం చేసింది. దేశంలో విభజన రాజకీయాలు చేసిన డీఎంకేకు సైతం తమిళ ఓటర్లు బుద్ధి చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్నందుకు కాంగ్రెస్కు, ఇండి కూటమికి మహిళలు గుణపాఠం చెప్పారు. ఉత్తరాది, దక్షిణాది అని పదేపదే మాట్లాడుతూ దేశాన్ని విభజించాలని కుట్రలు చేసిన వాళ్లకు ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు తగిన గుణపాఠం చెప్పాయి.

# భాజపా విజయోత్సవం

పశ్చిమబెంగాల్, అసోం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో బిజెపి ఆధిక్యం కనబర్చడంపై విజయవాడలోని బిజెపి కార్యాలయంలో పార్టీ నేతలు సంబరాలు చేసుకున్నారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు, కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, పార్టీ రాష్ట్ర కార్యాలయం ఇన్‌ఛార్జి శ్రీనివాసరాజు, కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమార స్వామి మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ భాషా, తదితరులు పాల్గొని తమ ఆనందాన్ని పంచుకున్నారు. డప్పులు మోగిస్తూ నృత్యాలు చేస్తూ, స్వీట్లు తినిపించి సంబరాల్లో పాల్గొన్నారు. బాణాసంచా కల్చి భాజపా పతాకాలు చేతబూని జయజయధ్వానాలు చేశారు. శ్రీకాళహస్తిలో జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పాల్గొన్నారు.













# తెలంగాణలో రాబోయేది భాజపా ప్రభుత్వమే!

## సికింద్రాబాద్ బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా



తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పు రాబోతోందని, వచ్చేది భారతీయ జనతా పార్టీ (భాజపా) ప్రభుత్వమేనని ప్రధానమంత్రి శ్రీనరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కాంగ్రెస్, భారాస (బీఆర్ఎస్) పార్టీల విఫల వాగ్దానాలు, దశాబ్దాలుగా కొనసాగుతున్న కుటుంబ రాజకీయాలతో తెలంగాణ ప్రజల సహనం నశించిందని, వారు స్పష్టమైన మార్పును కోరుకుంటున్నారని ఆయన ఉద్ఘాటించారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. భాజపాతోనే 'వికసిత్ తెలంగాణ' సాధ్యమవుతుందని, సరికొత్త ఆలోచనలు, స్పష్టమైన విజన్, దృఢసంకల్పంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తామని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల సాధించిన అద్భుత విజయాన్ని ప్రధాని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అక్కడ తొలిసారిగా గొప్పమెజారిటీతో భాజపా అధికారంలోకి వచ్చిందని, అచ్చం అలాంటి పరిస్థితులే ఇప్పుడు తెలంగాణలోనూ కనిపిస్తున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అవినీతిని ప్రోత్సహిస్తూ, కుటుంబ పాలనతో రాజ్యాంగ సంస్థల గొంతు నొక్కే ప్రయత్నం చేసిందని మండిపడ్డారు. టీఎంసీ, వామపక్ష పార్టీలుసైతం అదే తప్పుడు బాటలో నడిచాయని, ఆ రాష్ట్రాల్లో తానాషాహీ (నియంతృత్వ) నమూనాలో తోడేళ్లలాంటి పాలన సాగిందని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అయితే, ప్రజలు ఆ నియంతృత్వ విధానాలను తిప్పికొట్టారని, నేడు దేశంలో ఎక్కడ చూసినా భాజపాకు ప్రజాదరణ రోజురోజుకూ పెరుగుతోందని తెలిపారు.

### భాజపా ఎదుగుదల

ఒకప్పుడు అస్సాంలో నామమాత్రంగా ఉన్న భాజపా నేడు వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిందని, బెంగాల్‌లో కేవలం ముగ్గురు ఎమ్మెల్యేల నుంచి ఆ సంఖ్య 200 దాటిందని గుర్తుచేశారు. తెలంగాణలో సైతం ఒకప్పుడు ఇద్దరు ఎంపీలు ఉంటే, నేడు ఎనిమిది మంది ఉ



న్నారని, త్వరలో ఇక్కడ భారీ మెజార్టీతో భాజపా సర్కారు ఏర్పాటు కావడం ఖాయమన్న నమ్మకం కార్యకర్తల్లో, ప్రజల్లో వ్యక్తమవుతోందని ఆయన అన్నారు.

### చివరి శ్వాస తీసుకుంటున్న మావోవాదం

అంతర్గత భద్రతపై మాట్లాడుతూ, దేశంలో మావోయిస్టుల కారణంగా జరిగిన నష్టాన్ని ప్రధాని ప్రస్తావించారు. దశాబ్దాల పాటు కాంగ్రెస్, వామపక్షాల పరోక్ష మద్దతుతో చెలరేగిన వారి ఆగడాలు, నేడు భాజపా హయాంలో చివరి శ్వాస తీసుకుంటున్నాయని స్పష్టం చేశారు. గత 11, 12 ఏళ్లుగా కాంగ్రెస్ కూటమి మావోయిస్టులపై కఠిన చర్యలు తీసుకోకుండా వెనకేసుకొచ్చిందని ఆరోపించారు. తెలంగాణలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛనిచ్చి ఉంటే ఎప్పుడో ఈ సమస్యకు అడ్డుకట్టపడేదని, ప్రస్తుతం రాష్ట్రం ఈ మావోయిస్టుల పీడ నుంచి విముక్తి పొందుతోందని సంతోషం వ్యక్తం చేశారు.

### ఇంధన భారాన్ని భుజాన మోసిన కేంద్రం

ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఇంధన సంక్షోభం, సప్లై చైన్ సమస్యలను మోదీ విపులంగా వివరించారు. కరోనా మహమ్మారి, ఉక్రెయిన్-రష్యా యుద్ధం, ఇరాన్-అమెరికా వివాదాల కారణంగా అంతర్జాతీయంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఎరువుల ధరలు ఆకాశాన్ని అంటాయని తెలిపారు. దేశంలో సొంతంగా చమురు నిల్వలు లేనందున, ఎప్పటికప్పుడు దిగుమతులపైనే ఆధారపడాల్సి వస్తోందని చెప్పారు. అయితే, అంతర్జాతీయంగా ఎంత భారం పెరిగినా, ఆ భారాన్ని సామాన్య ప్రజలపై మోపకుండా కేంద్ర ప్రభుత్వమే తన భుజాలపై వేసుకుందని ఆయన స్పష్టం చేశారు. అంతర్జాతీయ మార్కెట్లో ఫర్టిలైజర్ బస్తా ధర రూ. 3 వేలు ఉన్నప్పటికీ, దేశంలోని రైతులకు కేవలం రూ. 300లకే ఆ భారాన్ని భరిస్తూ సబ్సిడీపై అందిస్తున్నామని గుర్తుచేశారు. ఇది ఏ ఒక్కరి సమస్యో కాదని, యావత్ దేశం సమన్వయంతో ఎదుర్కోవాల్సిన విపత్తు అని పిలుపునిచ్చారు.



దేశ రక్షణ కోసం ప్రధాని సూచించిన మార్గాలు దేశం కోసం ప్రాణాలు అర్పించడమే కాదని, దేశం కోసం జీవించడం, బాధ్యతాయుతంగా వ్యవహరించడం కూడా నిజమైన దేశభక్తేనని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. దేశ ఆర్థిక వ్యవస్థను, పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రజలు పాటించాల్సిన పలుసూచనలను ఆయన చేశారు. విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేసేందుకు ప్రతి ఒక్కరూ ఇంధనాన్ని పొదుపు చేయాలి. వీలైనంత వరకు మెట్రో రైళ్లను వినియోగించాలి. కార్లలో వెళ్లేవారు 'కార్‌పూలింగ్' చేయాలి, ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించాలి. కోవిడ్ సమయంలో అలవాటైన 'వర్క్ ఫ్రం హోమ్', ఆన్‌లైన్ సమావేశాలు, వీడియో కాన్ఫరెన్స్‌లను తిరిగి ఎక్కువగా వినియోగించాలి.

విదేశాల్లో వివాహాలు, విదేశీ పర్యటనలు మధ్యతరగతి కుటుంబాల్లోనూ పెరిగిపోయాయని, దేశభక్తిని చాటుకుంటూ అలాంటి వేడుకలను భారత్‌లోనే నిర్వహించుకోవాలి.

## బంగారం కొనుగోళ్లు తగ్గించండి

“గతంలో దేశ రక్షణ కోసం ప్రజలు తమ వద్ద ఉన్న బంగారాన్ని దానంగా ఇచ్చేవారు. ఇప్పుడు మీరు దానం చేయనక్కర్లేదు... బంగారం కొనడం తగ్గిస్తే చాలు” అని ప్రధాని పిలుపునిచ్చారు. ఫంక్షన్ల కోసం ఏడాదంతా బంగారం కొనడం వల్ల విదేశీ మారకద్రవ్యం భారీగా ఖర్చవుతోందని పేర్కొన్నారు. ఇంట్లో వంట నూనెల వినియోగాన్ని 10 శాతం మేర తగ్గించినా అది దేశ సేవ కిందకే వస్తుందని, దీనివల్ల ప్రజల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా దేశ ఖజానాకు మేలు జరుగుతుందన్నారు.

రైతులు రసాయన ఎరువుల వాడకాన్ని కనీసం 25-50 శాతం తగ్గించి, సేంద్రియ (ప్రకృతి) వ్యవసాయం వైపు మళ్లాలి. డీజిల్ పంపుసెట్లకు బదులు సోలార్ పంపులను వాడాలి. తద్వారా భవిష్యత్తు తరాలకు భూమిని ఆరోగ్యంగా అందించవచ్చు.

ప్రజలు స్థానికంగా తయారయ్యే (మేడ్ ఇన్ ఇండియా) వస్తువులనే కొనుగోలు చేయాలి. ఇంట్లో రోజూ వాడే వస్తువుల్లో విదేశీ ఉత్పత్తులు ఎన్ని ఉన్నాయో లెక్కించి, క్రమంగా వాటి స్థానంలో స్వదేశీ వస్తువులను వాడటం మొదలుపెట్టాలని మోదీ ఉద్బోధించారు.

# దేశాభివృద్ధిలో తెలంగాణ పాత్ర కీలకం - మోడీ

## తెలంగాణలో రూ.9,400 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన




ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు తెలంగాణలోని తెలంగాణలోని హైదరాబాద్‌లో దాదాపు రూ. 9,400 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనతోపాటు మరికొన్నిటిని దేశానికి అంకితంచేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ ప్రాధాన్యంగల కూడలిగా హైదరాబాద్ నగర పరిణామాత్మక ప్రాశస్త్యాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. తెలంగాణ సహా యావద్దేశాన్నీ శరవేగంగా పురోగమింపజేయడంలో ఈ ప్రాంతం కీలక పోషిస్తున్నదని ప్రస్ఫుటంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో నేడు ప్రారంభించిన వివిధ భారీ ప్రాజెక్టులు ఈ రాష్ట్రాన్ని ఓ ప్రధాన తయారీకూడలిగా నిలుపుతాయని ఆయన పేర్కొన్నారు. నేటి ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలతో వేలాది కొత్త ఉపాధి అవకాశాల సృష్టి సహా ప్రాంతీయ అనుసంధానం బలోపేతం కాగలదన్నారు. ప్రగతికి దోహదం చేసే ఈ ప్రాజెక్టులన్నీ రాష్ట్ర ప్రజలకూ ఎంతో ప్రయోజనం కల్పిస్తాయంటూ వారికి అభినందనలు తెలిపారు.

భారత్ నేడు వివిధ రంగాల్లో ఆధునిక మౌలిక సదుపాయాలను కల్పిస్తూ సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌లో శరవేగంగా దూసుకెళ్తున్నదని ప్రధానమంత్రి అన్నారు. ఈ క్రమంలో పారిశ్రామిక కారిడార్లకు రూపుదిద్దాలన్న కేంద్ర ప్రభుత్వ జాతీయ లక్ష్యానికి జహీరాబాద్ పారిశ్రామిక వాడ ప్రతీకగా నిలుస్తున్నదని పేర్కొన్నారు. ఈ ప్రాంతం ఇప్పుడు వినూత్న రూపాంతరీకరణకు మూలస్తంభంగా మారిందని వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలు, నిరంతర విద్యుత్ సరఫరా, అధునాతన ఐసీటీ నెట్‌వర్క్ సహా నిరంతర పురోగమిస్తున్న ఈ ప్రాంగణం అత్యాధునిక పారిశ్రామిక నగరంగా రూపొందుతోందని కొనియాడారు. అంతర్జాతీయ పెట్టుబడిదారులు కార్యకలాపాలను ప్రారంభించేందుకు అనువైన సౌకర్యాలన్నీ ఇక్కడ లభిస్తాయని తెలిపారు. వీటన్నిటినీ పూర్తి చేయడానికి సంబంధించిన ఆర్థిక నిబద్ధతను వివరిస్తూ– కేంద్ర ప్రభుత్వం రూ.వేల కోట్ల నిధులిస్తుందని ప్రధానమంత్రి



చెప్పారు. తద్వారా హైదరాబాద్‌లోనే కాకుండా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వేలాది యువతకు ఉపాధి అవకాశాలు అందివస్తాయన్నారు. దీనివల్ల బహుగుణ ప్రయోజనాలుంటాయని చెబుతూ– “ఇక్కడ తయారయ్యే వాహనాలు, యంత్రాలు, ఈ పారిశ్రామిక మండలిలో ఏర్పాటయ్యే ఆహార తయారీ పరిశ్రమలు రాష్ట్ర కార్మికులకు, రైతులకు ఆర్థిక సాధికారతనిస్తాయి” అని శ్రీ మోదీ ప్రస్ఫుటం చేశారు.

భారత జౌళి పరిశ్రమలు పరిణామాత్మక పోషించిన సమయంలో ప్రపంచ ఆర్థిక శక్తిగా మన దేశానికిగల చారిత్రక ప్రాముఖ్యాన్ని ఆయన గుర్తుచేశారు. సమకాలీన కార్యక్రమాల ద్వారా ఈ వ్యూహాత్మక రంగం పునరుజ్జీవనానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ప్రధానమంత్రి పునరుద్ఘాటించారు. ఈ క్రమంలో వరంగల్‌లో ఏర్పాటయ్యే జౌళి పరిశ్రమలకు ‘పీఎల్ఐ’ పథకం సహా కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ‘పీఎం మిత్ర పార్క్’ సమగ్ర ప్రయోజనాలను చేరువ చేస్తూ జాతీయ జౌళి విప్లవానికి ఉత్తేజమివ్వగలదని ఆయన వివరించారు. ఈ మేరకు లబ్ధిదారు సంస్థలు ఇప్పటికే ‘పీఎల్ఐ’ పథకం తోడ్పాటును పొందుతున్నాయని చెప్పారు. “ఈ టెక్స్‌టైల్



పార్క్ పెద్ద సంఖ్యలో ప్రజలకు... ముఖ్యంగా మన అక్కచెల్లెళ్లకు, బిడ్డలకు ఉపాధి కల్పిస్తుంది” అని శ్రీ మోదీ ఉద్ఘాటించారు.

కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపట్టిన రోడ్లు, రైల్వేలు, విమానాశ్రయాలవంటి ఆధునిక సంధాన మౌలిక సదుపాయాలలో 12 ఏళ్ల నుంచీ భారీగా పెట్టుబడులు పెడుతున్నదని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఒక్కజాతీయ రహదారుల నిర్మాణం కోసమే దాదాపు 1.75 లక్షల కోట్లు కేటాయించామని గుర్తుచేశారు. ఈ జాతీయ దృక్పథం వల్ల తెలంగాణకూ గణనీయ ప్రయోజనాలు సమకూరాయని, గత 12 ఏళ్లుగా రాష్ట్ర పరిధిలో జాతీయరహదారుల నెట్‌వర్క్ రెట్టింపైందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ–కర్ణాటక జాతీయరహదారి విస్తరణతో ప్రయాణ సమయం ఆదా కాగా, రవాణా వ్యయం తగ్గిందన్నారు. తద్వారా లభించిన తక్షణ ప్రయోజనాలు వ్యవస్థీకృత మౌలిక సదుపాయాలలో పెట్టుబడుల విస్పష్ట ప్రభావాన్ని చాటుతున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు “తెలంగాణ, కర్ణాటకలను కలిపే





జాతీయ రహదారి విస్తరణతో ప్రజలకు, రవాణా రంగానికీ ఎనలేని ప్రయోజనం చేకూరింది" అని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు.

తెలంగాణలో రైల్వేరంగం పరంగా పెట్టుబడుల రూపాంతరీకరణను 2014 పూర్వ ప్రామాణికతతో ఆయన పోల్చారు. ఆనాడు అవిభక్త ఆంధ్రప్రదేశ్ రైల్వే బడ్జెట్ రూ.1000 కోట్లకు మించక పోగా, నేడు ఒక్క తెలంగాణకే ప్రస్తుత వార్షిక రైల్వేరంగ కేటాయింపులు రూ.5.5వేల కోట్లు దాటాయని వివరించారు. మొత్తంమీద రూ.50 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు ఏకకాలంలో అమలవుతున్నాయని చెప్పారు. తెలంగాణకు సేవలందించే 5 వందే భారత్, 6 అమృత్ భారత్ రైళ్లను ప్రవేశపెట్టడం ఆధునిక రైలు రవాణా రంగంలో వినూత్న మార్పును ప్రతిబింబిస్తున్నదని ఆయన తెలిపారు. కాజీపేట-విజయవాడ మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్టులోని ప్రత్యేక విభాగాల ప్రారంభోత్సవంతోపాటు కాజీపేట రైల్వే అండర్ బైపాస్ లైన్ ప్రారంభాన్ని ప్రస్తావిస్తూ- "ఈ సౌకర్యాలతో ప్రయాణ సౌలభ్యం కలగడమే కాకుండా రవాణా వేగం పుంజుకుంటుది" అని శ్రీ మోదీ ఉద్ఘాటించారు.

నేటి 21వ శతాబ్దపు ప్రపంచంలో ఇంధన భద్రత ప్రాధాన్నాన్ని స్పష్టం చేస్తూ- ఇంధన సరఫరాలో అంతరాయం అన్నిరకాల ఆర్థిక కార్యకలాపాలకూ అవరోధం కాగలదని ప్రధానమంత్రి అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు ప్రతి ఒక్కరూ ఇంధన భద్రతకుగల వ్యూహాత్మక ప్రాముఖ్యాన్ని గ్రహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జాతీయ ఇంధన భద్రత బలోపేతం దిశగా కేంద్ర ప్రభుత్వం భారీ పెట్టుబడులు పెడుతోందని చెప్పారు. ఇందులో భాగంగా మల్కాపూర్‌లో ఇండియన్ ఆయిల్ కొత్త టెర్మినల్ ప్రారంభోత్సవాన్ని ఓ కీలక వ్యూహాత్మక మలుపుగా ఆయన అభివర్ణించారు. సుస్థిర ప్రాంతీయ అభివృద్ధిలో ఈ ప్రాజెక్టు ప్రాధాన్యాన్ని వివరిస్తూ- "ఈ టెర్మినల్ తెలంగాణలో పెరిగే ఇంధన అవసరాలను తీర్చడంతోపాటు సరఫరా వ్యవస్థను పటిష్ఠం చేస్తుంది" అని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు.

సౌర విద్యుదుత్పాదన రీత్యా ఇటీవలి కాలంలో భారత్ అద్భుత ప్రగతి సాధిస్తూ అంతర్జాతీయ స్థాయిలో అగ్రస్థానానికి దూసుకెళ్లడాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ క్రమంలో ప్రభుత్వం క్రమబద్ధ ఇంధన వైవిధ్యీకరణ వ్యూహాన్ని అనుసరించిందని తెలిపారు. ముఖ్యంగా పెట్రోల్‌లో ఇథనాల్ మిశ్రమం దిశగా అసాధారణ ప్రగతి సాధించామని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. సార్వత్రిక ఎల్‌పీజీ విస్తరణపై తొలినాళ్ల ప్రాధాన్యం, ఇప్పుడు చౌకగా పైపుల ద్వారా సహజ వాయువు పంపిణీని ప్రోత్సహించే వైపు మళ్లిందన్నారు. దీంతో దేశమంతటా సీఎన్‌జీ ఆధారిత వ్యవస్థల రూపకల్పనవైపు పరిణామాన్ని ఆయన గుర్తుచేశారు. ఇలాంటి సమగ్ర కార్యక్రమాలు ప్రస్తుత ప్రపంచ ఇంధన సంక్షోభ పరిష్కారంలో మనకు తోడ్పడతాయంటూ ఇంధన పొదుపు ఆవశ్యకతనుకూడా ప్రధానమంత్రి స్పష్టంచేశారు. దిగుమతి చేసుకున్న ఇంధన ఉత్పత్తులను వాస్తవిక అవసరాలకు అనుగుణంగా, వివేచనతో వాడుకోవాలని ఆయన ఉద్ఘాటించారు.

సంయమనంతో సిద్ధించే ఆర్థిక, భౌగోళిక, రాజకీయ ప్రయోజనాలను విశదీకరిస్తూ- "విదేశీ మారకద్రవ్యంఆదా సహా యుద్ధ సంక్షోభ ప్రతికూల ప్రభావాల నుంచి ఉపశమనం కోసం అవసరాలకు తగినంతగా మాత్రమే వినియోగంపై మనం దృష్టి సారించాలి" అని శ్రీ మోదీ స్పష్టం చేశారు.

తెలంగాణ యువతను వినూత్న ఆకాంక్షల రూపశిల్పులుగానూ, రాష్ట్ర రైతు లోకాన్ని సరికొత్త ఆశలకు వాహకులుగా ప్రధానమంత్రి అభివర్ణించారు. వికసిత తెలంగాణ సాకారంలో అర్థవంతంగా తోడ్పడాలనే పరిశ్రమలు, ఎంఎస్ఎంఈలు, అంకుర సంస్థల సమష్టి సంకల్పాన్ని ప్రధానమంత్రి అభినందించారు. దేశ పురోగమనంలో తెలంగాణ ప్రగతి అంతర్భాగమని, రాష్ట్ర-జాతీయ సౌభాగ్యాలమధ్య ఇదొక కార్యకారణ సంబంధం ఏర్పరుస్తుందనే ప్రాథమిక సూత్రాన్ని ఆయన స్పష్టంచేశారు. తెలంగాణలోని ప్రతి కుటుంబానికీ విస్పష్ట హామీ ఇస్తూ- రాష్ట్ర పౌరులందరి ఆశలు-ఆకాంక్షలను సాకారం చేయడంలో కేంద్ర ప్రభుత్వం తన అభివృద్ధి-కేంద్రక కృషిని కొనసాగిస్తుందని ప్రధానమంత్రి ప్రకటించారు. ఈ మేరకు "తెలంగాణ అభివృద్ధితోనే జాతీయాభివృద్ధి ముడిపడి ఉంది" అని శ్రీ మోదీ ఉద్ఘాటించారు. కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు, పవన్ నివాసాలకు ప్రధాని మోడీ



హైదరాబాద్ పర్యటనకు వచ్చిన ప్రధాని మోడీ... అధికారిక కార్యక్రమాల అనంతరం జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నివాసానికి వెళ్లారు. ప్రధాన ద్వారం వద్ద చంద్రబాబు దంపతులు, మంత్రి లోకేశ్... మోడీకి సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. చంద్రబాబు కుటుంబ సభ్యులను పలకరించి కుశల ప్రశ్నలు అడిగిన మోడీ... చంద్రబాబుతో కలిసి అల్పాహారాన్ని స్వీకరించారు. అనంతరం ఇరువురు సుమారు గంటకుపైగా పలు అంశాలపై చర్చించుకున్నారు. ఎన్నికల్లో ఎన్‌డిఎ మిత్రపక్షాల సహకారం, పశ్చిమ బెంగాల్‌లో బిజెపి అనుసరించిన రాజకీయ వ్యూహాలను మోడీ చంద్రబాబు వద్ద ప్రస్తావించినట్లు సమాచారం. బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి తిరుగులేని ప్రజాదరణ పొంది ప్రభుత్వాలను ఏర్పాటు చేసిందంటూ మోడీకి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.

అంతకు ముందు జూబ్లీహిల్స్‌లోని ఉప ముఖ్యమంత్రి, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ ఇంటికి మోడీ వెళ్లారు. ఆయనకు పవన్ కల్యాణ్, ఆయన కుటుంబసభ్యులు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్‌తో భేటీ అయిన మోడీ... పవన్ ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. సైనస్ సమస్య కారణంగా మైక్రోసర్జరీ జరిగిందని, వైద్యుల సూచన మేరకు విశ్రాంతి తీసుకుంటున్నానని పవన్ తెలిపారు.



తమపై అభిమానంతో ఇంటికి వచ్చినందుకు మోడీకి పవన్ కల్యాణ్ దంపతులు ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే మళ్లీ కలుద్దామని చెప్పిన మోడీ అక్కడ నుంచి చంద్రబాబు ఇంటికి వెళ్లారు. అనంతరం ప్రధాని అక్కడ నుంచి నేరుగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌కు బయల్దేరి చేరుకున్నారు. మోడీ పర్యటన నేపథ్యంలో జూబ్లీ హిల్స్, బంజారాహిల్స్, హైటెక్ సిటీ ప్రాంతాల్లో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుపై గెజిట్ నోటిఫికేషన్ జారీ




విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే (సౌత్ కోస్ట్ రైల్వే) జోన్‌ను ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. రైల్వే చట్టం 1989లోని సెక్షన్ 3(4) కింద ప్రదత్తమైన అధికారాలను వినియోగించుకుని, కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది జూన్ 1 నుంచి ఈ కొత్త జోన్ అధికారికంగా కార్యకలాపాలు ప్రారంభిస్తుంది. ప్రస్తుతం ఉన్న తూర్పు కోస్తా రైల్వే (ఈస్ట్ కోస్ట్ రైల్వే), దక్షిణ మధ్య రైల్వే (సౌత్ సెంట్రల్ రైల్వే) జోన్‌ల నుంచి కొన్ని డివిజన్లు, విభాగాలను తీసుకొని దక్షిణ కోస్తా రైల్వేను ఏర్పాటు చేస్తున్నారు. అదే సమయంలో, తూర్పు కోస్తా రైల్వే పరిధిలో రాయగడ కేంద్రంగా ఒక కొత్త డివిజన్‌ను ఏర్పాటు చేస్తు



న్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. విశాఖపట్నంలో రైల్వేజోన్ ఏర్పాటుకు దశాబ్దాల పాటు జరిగిన డిమాండ్లు, ఉద్యమాల ఫలితంగా ఈ నిర్ణయం వాస్తవ రూపం దాల్చింది. ఇది ఆంధ్రప్రదేశ్‌కు, ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతానికి అభివృద్ధి పరంగా మైలురాయిలాంటిది. మరో వైపు రాయగడ నుంచి కొన్ని సెక్షన్లను విశాఖ డివిజన్‌లో కలుపుతూ ఉత్తర్వులు విడుదల చేశారు..

### కొత్త జోన్ పరిధిలో ఏముంది?

దక్షిణ కోస్తా రైల్వే పరిధిలో నాలుగు డివిజన్లు ఉంటాయి. వీటిలో దక్షిణ మధ్య రైల్వే నుంచి గుంతకల్, గుంటూరు, విజయవాడ డివిజన్లు, తూర్పు కోస్తా రైల్వే వాల్తేరు డివిజన్ నుంచి మిగిలిన భాగం పేరు మార్చి విశాఖపట్నం డివిజన్‌గా వ్యవహరిస్తారు. తాజా ఉత్తర్వులతో రాయగడ డివిజన్‌లో ఇంతకుముందున్న పలాస-ఇచ్ఛాపురం రైల్వేలైన్, ఇచ్ఛాపురం-దువ్వాడ-విజయనగరం రైల్వేలైను విశాఖ డివిజన్‌లో చేరాయి. అదేవిధంగా నౌపడా – పర్లాకిమిడి- బొబ్బిలి, సాలూరు లైను, సింహాచలం, వడ్లపూడి-విశాఖ జగ్గయ్యపాలెం రైల్వే లైన్లను విశాఖ డివిజన్‌లో విలీనం చేశారు. కోరాపుట్-కిరండల్ లైన్‌ను విశాఖ, రాయగడ డివిజన్లకు సంయుక్తంగా కేటాయించారు. విశాఖపట్నం డివిజన్ పరిధిలో మొత్తం 463 రూట్ కి.మీ. ఉంటుంది. ఇందులో ఇచ్ఛాపురం-విశాఖపట్నం-దువ్వాడ మార్గం (270 కి.మీ.), విజయనగరం-కునేరు మార్గం (102 కి.మీ.), నౌపాడ జంక్షన్- పర్లాఖెముండి మార్గం (39 కి.మీ.), బొబ్బిలి జంక్షన్-



సాలూరు మార్గం (17 కి.మీ.) సింహాచలం నార్త్–దువ్వాడ బైపాస్ వంటి పరిధీయ మార్గాలు (35 కి.మీ.) ఉన్నాయి.

## వాల్తేరు డివిజన్ విభజన

ప్రస్తుత వాల్తేరు డివిజన్‌ను రెండు భాగాలుగా విభజిస్తున్నారు. ఒక భాగం తూర్పు కోస్తా రైల్వే పరిధిలో రాయగడ డివిజన్ గా ఏర్పడుతుంది. మరొక భాగం దక్షిణ కోస్తా రైల్వేలో విశాఖపట్నం డివిజన్ గా కొనసాగుతుంది. రాయగడ డివిజన్ పరిధిలో మొత్తం 696 రూట్ కి.మీ. ఉంటుంది. కొరాపుట్– సింగపూర్ రోడ్ (164 కి.మీ.), కొత్తవలస–కిరండల్ కేకే లైన్ (442 కి.మీ.), కునేరు–థేరువాలి (36 కి.మీ.), గుణుపూర్–పర్లాఖేముండి (54 కి.మీ.) విభాగాలు ఇందులో భాగంగా ఉంటాయి. తూర్పు కోస్తా రైల్వే (భువనేశ్వర్) పరిధిలో సంబల్‌పూర్ డివిజన్, పునర్వ్యవస్థీకృత ఖుర్దా రోడ్ డివిజన్‌తో పాటు కొత్తగా ఏర్పడే రాయగడ డివిజన్ కొనసాగుతాయి.

## దక్షిణ మధ్య రైల్వేలో మార్పులు

దక్షిణ మధ్య రైల్వే (సికింద్రాబాద్) పరిధిలో హైదరాబాద్, నాందేడ్ డివిజన్లు యథావిధిగా కొనసాగుతాయి. అదనంగా, పరిపాలన అవసరాల దృష్ట్యా గుంత కల్ డివిజన్ నుంచి రాయచూర్–వాడి విభాగం (108 కి.మీ.) సికింద్రాబాద్ డివిజన్‌కు, గుం టూరు డివిజన్ నుంచి విష్ణుపురం– పగిడిపల్లి–జాన్‌పహాడ్ విభాగం (142 కి.మీ.) సికింద్రా బాద్‌కు బదిలీ అవుతాయి. సికింద్రాబాద్ నుంచి కొండపల్లి–మోటుమారి విభాగం (46 కి.మీ.) విజయవాడ డివిజన్‌కు బదిలీ అవుతుంది.

## రైల్వే కనెక్టివిటీ మెరుగు – మాధవ్



**ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న కొత్త రైల్వే జోన్ ఏర్పాటుతో విశాఖపట్నం ప్రాంతం దేశంలోనే ఒక కీలకమైన రైల్వే హబ్‌గా ఎదగబోతోంది. అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ, దశాబ్దాల ప్రజల కలను నిజం చేయడం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతకే సాధ్యమైంది. దీనిద్వారా ప్రయాణికులకు అత్యాధునిక మౌలిక సదుపాయాలు, కొత్త రైలు సర్వీసులతో పాటు మెరుగైన ప్రయాణ సేవలు అందుబాటులోకి వస్తాయి. కేవలం ప్రయాణానికే కాకుండా, ఈ జోన్ వల్ల పారిశ్రామిక, వాణిజ్య, పర్యాటక రంగాలకు ఎనలేని ప్రాధాన్యం పెరుగుతుంది. పోర్టు ఆధారిత ఎగుమతులు, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా మరింత వేగవంతంగా, సులువుగా మారుతుంది. జోన్ కార్యకలాపాల కోసం విశాఖలోని విశాలమైన స్థలంలో సర్వాంగ సుందరంగా, ఆధునిక సాంకేతికతతో కూడిన పరిపాలన భవనాన్ని నిర్మిస్తు న్నారు. అన్నింటికీ మించి, ఈ భారీ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 15 వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి, తద్వారా ప్రాంతీయ ఆర్థికవ్యవస్థ బలోపేతం అవుతుంది.**

## చురుగ్గా జోన్ శాశ్వత కార్యాలయ పనులు

దక్షిణ కోస్తా రైల్వే శాశ్వత కార్యాలయ నిర్మాణ పనులు విశాఖలోని ఆరిలోవ ప్రాంతంలో చేపడుతున్నారు. ఇప్పటికే ఏఎంఆర్‌డిఏ డెక్ భవనంలోని దక్షిణ కోస్తా రైల్వే జీఎం తాత్కాలిక కార్యాలయం ఏర్పాటు చేశారు. తాజాగా కేంద్ర రైల్వే మంత్రి అశ్విణీ వైష్ణవ్, సీఎం చంద్రబాబు ఆయా కార్యాలయాల్ని సందర్శించి, రైల్వే పనులకు సంబంధించిన అంశాలపై చర్చించారు. కేంద్రమంత్రి ప్రకటించిన విధంగానే జూన్ 1 నుంచి జోన్ కార్యకలాపాలు ప్రారంభించడానికి అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. 2019 ఫిబ్రవరిలో కేంద్రం విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటుపై ప్రకటన చేసింది. గతేడాది జనవరిలో డీపీఆర్‌కు ఆమోదం తెలిపి, అదే నెలలో జోనల్ కార్యాలయం భవన నిర్మాణానికి ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ప్రిన్సిపల్ చీఫ్ మెకానికల్ ఇంజినీర్, ప్రిన్సిపల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, ప్రిన్సిపల్ చీఫ్ ఇంజినీర్, ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్, ప్రిన్సిపల్ చీఫ్ ఫైనాన్షియల్ అధికారుల నియామకం పూర్తయింది. మరో వైపు ఈ నూతన రైల్వే జోన్‌లో పని చేసేందుకు ఇతర డివిజన్ల నుంచి మూడువేల మంది విశాఖ జీఎం కార్యాలయ పరిధిలో పనిచేయడానికి ఆసక్తి చూపారు.

★★★



# ఆంధ్రప్రదేశ్‌కు గ్రోత్ ఇంజన్‌గా గూగుల్

## విశాఖలో ఏఐ హబ్‌కు శంకుస్థాపన



ఎలక్ట్రానిక్స్ తయారీ పరంగా అంతర్జాతీయ విలువ-సరఫరా వ్యవస్థలలో ప్రపంచ ప్రధాన, విశ్వసనీయ భాగస్వామిగా భారత్ రూపొందుతుందని కేంద్ర ఎలక్ట్రానిక్స్-సమాచార సాంకేతిక, రైల్వే, సమాచార-ప్రసార శాఖల మంత్రి శ్రీ అశ్వనీ వైష్ణవ్ అన్నారు. విధానాల రీత్యా బలమైన మద్దతు సహా దార్శనిక నాయకత్వం ఇందుకు దోహదం చేస్తుందని పేర్కొన్నారు. విశాఖపట్నంలో 'గూగుల్ క్లౌడ్ ఇండియా ఏఐ హబ్' శంకుస్థాపన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు సహా పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, పారిశ్రామికవేత్తలతో కలసి పాల్గొన్న అనంతరం ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. అదానీ కనెక్స్-ఎయిర్‌టెల్ నెక్స్‌ట్రా' సంస్థల భాగస్వామ్యంతో సుమారు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఏర్పాటయ్యే ఈ ప్రాజెక్టులో 'విశాఖపట్నం 1 గిగావాట్ హైపర్ స్కేల్ ఏఐ డేటా సెంటర్' కూడా ఒక భాగంగా ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తర్లవాడ, రాంబిల్లి, అడవివరం ప్రాంతాల్లో సుమారు 600 ఎకరాల భూమిని ఈ ప్రాజెక్టు కోసం కేటాయించింది.

### ఎలక్ట్రానిక్స్-తయారీ రంగాల్లో అగ్రగామి కానున్న భారత్

సమాచార సాంకేతిక సేవల రంగంలో ఇప్పటికే అగ్రస్థానంలో నిలిచిన భారత్, ఇప్పుడు ఎలక్ట్రానిక్స్, తయారీరంగాల్లోనూ వేగంగా పురోగమిస్తోందని శ్రీ అశ్వనీ వైష్ణవ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సెమీకండక్టర్లు, క్వాంటం, అంతరిక్ష, కృత్రిమ మేధ వంటి కీలక సాంకేతిక రంగాల్లో భారత్ ప్రపంచ కూడలిగా ఎదగాల్సిన అవసరాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ఈ దిశగా గౌరవనీయ ప్రధానమంత్రి దార్శనికతను మంత్రి కొనియాడారు. మొబైల్ తయారీ రంగంలో భారత్ గణనీయ ప్రగతి సాధించడంతో దేశం నుంచి ఎగుమతులలో మొబైల్ ఫోన్లు అగ్రశ్రేణి వస్తువుల జాబితాలో చేరాయని ఆయన పేర్కొన్నారు. దేశీయ ఎలక్ట్రానిక్ డిమాండ్‌లో దాదాపు 50 శాతం స్థానిక ఉత్పాదనతోనే తీరుతుండగా, సెమీకండక్టర్ మిషన్ కింద వాణిజ్య పరంగా ఉత్పత్తి ఇప్పటికే ప్రారంభమైందని తెలిపారు.
సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తిలో భారత్ ఒక విశ్వసనీయ అంతర్జాతీయ భాగస్వామిగా మారుతోందని మంత్రిచెప్పారు. ఈ నేపథ్యంలో గూగుల్ సహా ప్రపంచ సాంకేతిక పరిజ్ఞాన సంస్థలన్నీ తమ సర్వర్లు, జీపీయూలు, చిప్‌లను భారత్‌లోనే తయారు చేయించాలని పిలుపునిచ్చారు.

### ఏఐ కూడలిగా ఆవిర్భవిస్తున్న విశాఖపట్నం

ఈ ప్రాజెక్టును పరిణామాత్మకమైనదిగా అభివర్ణిస్తూ- అత్యాధునిక మౌలిక సదుపాయాలు, ప్రపంచ పెట్టుబడుల ద్వారా విశాఖ నగరం ఇక 'ఏఐ పట్నం'గా రూపొందగలదని కేంద్ర మంత్రి అన్నారు. సమాచార సాంకేతిక వ్యవస్థల రూపకల్పనలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు దార్శనికతను ఆయన ప్రశం






సించారు. ప్రస్తుతం శంకుస్థాపన చేసిన కొత్త ఏఐ డేటా సెంటర్ ద్వారా విద్య, ఆరోగ్య సంరక్షణ, ఏరోస్పేస్, లాజిస్టిక్స్, వ్యవసాయం తదితర రంగాలలో విప్లవాత్మక మార్పులు వస్తాయని పేర్కొన్నారు. విశాఖపట్నం నుంచి ఆస్ట్రేలియా, మధ్యప్రాచ్యం, ఐరోపా, ఆఫ్రికా, అమెరికాల ద్వారా ప్రపంచ డిజిటల్ మార్గాలను అనుసంధానిస్తూ మూడు సముద్రగర్భ కేబుళ్లు వేయడంపై గూగుల్ సంస్థకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## రైల్వే నెట్‌వర్క్ విద్యుదీకరణ 100 శాతం సాధించిన ఆంధ్రప్రదేశ్

దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్‌ను జారీచేస్తామని, జూన్ 1, 2026ను అమలు తేదీగా నిర్ణయిస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే వ్యవస్థను బలోపేతం చేయడంలో ఈ నిర్ణయం ఒక కీలకమైన అడుగు అని శ్రీ అశ్వనీ వైష్ణవ్ పేర్కొన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు కేటాయించిన రూ.886 కోట్ల రైల్వే బడ్జెట్ తో పోలిస్తే, ఇప్పుడు ఒక్క ఆంధ్రప్రదేశ్‌కు రికార్డు స్థాయిలో రూ. 10, 134 కోట్ల రైల్వే బడ్జెట్ కేటాయింపులు లభించాయని ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం సుమారు రూ. 1,06,000 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని, ఇవి ఓడరేవులు, పర్యాటక ప్రాంతాలు, ప్రధాన నగరాలకు అనుసంధానంతో సహా రాష్ట్రవ్యాప్తంగా కనెక్టివిటీని మెరుగుపరచడం లక్ష్యంగా అమలవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధిని ప్రస్తావిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో 74 రైల్వే స్టేషన్లను పూర్తిగా పునరాభివృద్ధి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఇది దేశంలోనే ఒక చారిత్రాత్మక విజయమని ఆయన అభివర్ణించారు.

## ఆంధ్రప్రదేశ్ లో రైల్వే అభివృద్ధి పై మంత్రి మరిన్ని వివరాలు అందిస్తూ:

832 ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణం పూర్తయింది. 299 ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మాణంలో ఉన్నాయి. 1,759 కి.మీ. రైల్వే ట్రాక్ నిర్మాణం పూర్తయింది. 3,300 కి.మీ. ట్రాక్ నిర్మాణంలో ఉంది. ఆంధ్రప్రదేశ్ తన రైల్వే నెట్‌వర్క్‌లో 100% విద్యుదీకరణను సాధించి, రైల్వే ఆధునీకరణలో అగ్రగామి ప్రాంతాల సరసన నిలిచిందని మంత్రి ప్రకటించారు. ప్రయాణికుల సేవల విషయానికొస్తే, ప్రస్తుతం రాష్ట్రంలో 16 వందే భారత్ రైళ్లు, 22 అమృత్ భారత్ రైలు సేవలు అందుబాటులో ఉన్నాయని, ఇవి ప్రయాణ సామర్థ్యాన్ని, సౌకర్యాన్ని మెరుగుపరుస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. అంతేకాకుండా, తూర్పుతీర రైల్వే కారిడార్ మొత్తాన్ని నాలుగు లైన్ల నెట్‌వర్క్‌గా అప్‌గ్రేడ్ చేస్తున్నామని, దీనివల్ల సామర్థ్యం రెట్టింపు అవ్వడమే కాకుండా, మరో 500 కొత్త రైళ్లను నడపడానికి వీలు కలుగుతుందని ఆయన చెప్పారు. తూర్పు తీర కారిడార్ వెంబడి ఉన్న ఓడరేవు లు, పర్యాటక కేంద్రాలు, ప్రధాన నగరాలను అనుసంధానించడానికి కార్గో, కంటైనర్ రైలు సేవలను బలోపేతం చేస్తున్నామని, రవాణా, ఆర్థిక వృద్ధికి ఇవి దోహదపడతాయని మంత్రి చెప్పారు. భవిష్యత్తులో హై-స్పీడ్ కనెక్టి విటీ గురించి ప్రస్తావిస్తూ, ప్రధాన దక్షిణ కారిడార్లలో ప్రతిపాదించిన హై-స్పీ డ్ కనెక్టివిటీ, ప్రయాణ సమయాల గురించి ఆయన వివరించారు:

అమరావతి నుంచి హైదరాబాద్ – సుమారు



# ఏపీకి అంతర్జాతీయ గేట్‌వే: సీఎం చంద్రబాబు




ఉత్తరాంధ్ర ముఖచిత్రాన్ని మార్చే విధంగా విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం తర్లువాడలో ఏర్పాటు కానున్న గూగుల్ క్లౌడ్ ఇండియా ఏఐ హబ్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అట్టహాసంగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, గూగుల్ క్లౌడ్ వైస్ ప్రెసిడెంట్ బికాస్ కోలే తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, గూగుల్ రాక ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని కొనియాడారు. "గతంలో ఉత్తరాంధ్ర అంటే వలసలు, నిరుద్యోగం, పేదరికం గుర్తుకు వచ్చేవి. కానీ ఈ ప్రాజెక్టుతో ఇక్కడ 'టాలెంట్ మైగ్రేషన్' జరగబోతోంది. విశాఖ ఇకపై అంతర్జాతీయ డేటా గేట్‌వేగా మారుతుంది" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 30 ఏళ్ల క్రితం తాను సైబరాబాద్‌ను నిర్మిస్తే నేడు రాష్ట్రం దాని ఫలాలు అనుభవిస్తోందని, అదే తరహాలో గూగుల్ డేటా సెంటర్ రాబోయే తరాలకు సంపదను సృష్టిస్తుందని ఆకాంక్షించారు.

సుమారు 600 ఎకరాల విస్తీర్ణంలో, రూ. 1.35 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో ఈ ప్రాజెక్టు పట్టాలెక్కనుంది. అదానీ కనెక్స్, ఎయిర్‌టెల్ నెక్స్‌ట్రా భాగస్వామ్యంతో ఒక గిగావాట్ (1 GW) సామర్థ్యం గల హైపర్ స్కేల్ ఏఐ డేటా సెంటర్‌గా ఇది రూపొందనుంది. ఇది ఆసియాలోనే అతిపెద్ద డేటాసెంటర్ అని సీఎం వెల్లడించారు. ఈ ప్రాజెక్టు కోసం తర్లువాడలో 300 ఎకరాలు, రాంబిల్లి, అడవివరం ప్రాంతాల్లో మరో 301 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది.

గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణం 2028 సెప్టెంబర్ 28 నాటికి పూర్తి కావాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. సాధ్యమైతే రెండు, మూడు నెలల ముందే దీనిని అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. "ప్రపంచం గూగుల్‌ను వెతుకుతుంటే, గూగుల్ విశాఖను వెతుక్కుంటూ రావడం మనందరికీ గర్వకారణం" అని ఆయన పేర్కొన్నారు.

## అనకాపల్లి మరో రంగారెడ్డి జిల్లాగా..

గూగుల్ డేటా సెంటర్, భోగాపురం ఎయిర్‌పోర్టుల కలయికతో విశాఖ ప్రగతిని ఎవరూ ఆపలేరని చంద్రబాబు అన్నారు. అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిట్టల్, సోలార్ పవర్ ప్రాజెక్టుల రాకతో ఆ ప్రాంతం మరో రంగారెడ్డి జిల్లాగా మారుతుందని జోస్యం చెప్పారు. వచ్చే ఏడాది జులైలో భోగాపురం ఎయిర్‌పోర్టును జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు. ఏపీలో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' సరికొత్త ఆవిష్కరణలకు వేదికవుతుందని, దేశంలోకి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే రావడం శుభపరిణామమని ఆయన ముగించారు.

★★★



# చారిత్రక ఘట్టం - మాధవ్

"ఈ రోజు కేవలం ఒక క్షణం కాదు, ప్రతి వైజాగ్‌వాసికి ఇది ఒక చారిత్రాత్మక ఘట్టం. కొంతకాలం క్రితం మేము విశాఖపట్నం నుం డి వచ్చాము అని చెబితే, 'అది ఎక్కడ ఉంది?' అని ప్రజలు అడిగేవారు. అలాంటి స్థితి నుం డి, ఇప్పుడు నేను వైజాగ్ నుండి వచ్చాను అని చెబితే, 'ఓహ్ వైజాగ్!' అని ఆశ్చర్యపోయే స్థాయికి గూగుల్ విశాఖపట్నాన్ని తీసుకువెళ్లింది. విశాఖపట్నాన్ని గూగుల్ హబ్‌గా మార్చడానికి కారణమైన ప్రతి ఒక్కరికీ నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. విశాఖపట్నాన్ని ఈ స్థాయి గమ్యస్థానంగా మార్చినందుకు మన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ జీకి, అలాగే ఇద్దరు ముఖ్యమైన వ్యక్తులు మన ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ జీకి, మన ఐటీ, కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ జీకి నా కృతజ్ఞతలు. విశాఖప ట్నాన్ని 'సిటీ ఆఫ్ డెస్టినీ' (గమ్యస్థానాల నగ రం), తూర్పు తీరపు ఆభరణం అని పిలుస్తా రు. ఈ రోజు ఇది నిజంగా ఒక ఆభరణంగా మారుతోందంటే దానికి కారణం మన దార్శనిక ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, మన ఐటీ మంత్రి శ్రీ నారా లోకేష్ గారు.




వీరిద్దరూ కలిసి పనిచేస్తుండటం వల్ల, భారత దేశం వైపు ఆసక్తి చూపిస్తున్న ఏ కార్పొరేట్ సంస్థ అయినా విశాఖపట్నం రావాలనుకునేలా వారు చేస్తున్నారు. ఇటీవల ఆర్సెనల్ నిస్సాన్ సంస్థలు విశాఖపట్నం రావడం ఒక గొప్ప అడుగు. కాబట్టి ఒక వైజాగ్ వాసిగా, ప్రపంచ స్థాయి నాయకులు, గ్లోబల్ కార్పొరేట్ దిగ్గజాలు వేదికపై ఆశీనులై ఉండటం చూసి నేను చాలా గర్వపడుతున్నాను. ఇది నాకు మాత్రమే కాదు, ఇక్కడ కూర్చున్న, దీన్ని ప్రత్యక్షంగా వీక్షిస్తున్న ప్రతి వైజాగ్ వాసికి ఎంతో గర్వకారణమైన విషయం. వైజాగ్‌ను నిజమైన గ్లోబల్ సిటీగా మార్చినందుకు మీ అందరికీ నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

70 నిమిషాలు

అమరావతి నుంచి చెన్నై – సుమారు 112 నిమిషాలు

హైదరాబాద్ నుంచి పూణె – సుమారు 1 గంట 55 నిమిషాలు

పూణే నుంచి ముంబయి – సుమారు 48 నిమిషాలు

చెన్నై నుంచి బెంగళూరు – సుమారు 73 నిమిషాలు

హైదరాబాద్ నుంచి బెంగళూరు – సుమారు 2 గంటల 8 నిమిషాలు

ఈ నెట్‌వర్క్‌ను ఆయన "హై-స్పీడ్ డైమండ్" గా అభివర్ణించారు. ఇది దక్షిణ భారతదేశం అంతటా రవాణా సౌకర్యాలను, ఆర్థిక సమగ్రతను, ప్రాంతీయ వృద్ధిని గణనీయం గా మెరుగుపరుస్తుందని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్‌ను ఒక ప్రధాన రైల్వే, రవాణా కేంద్రంగా మార్చడం పట్ల కేంద్ర ప్రభుత్వ నిబద్ధతను ప్రతిబింబిస్తాయని, ఆర్థిక వృద్ధిని, ప్రాంతీయ సమగ్రతను పెంపొందిస్తాయని మంత్రి పేర్కొన్నారు. సమతుల్య అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. మౌలిక సదుపా-యాల వృద్ధి, ప్రజా సంక్షేమం పరంగా దక్షిణ రాష్ట్రాలకు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి న్యాయం చేస్తుందని ఆయ న పేర్కొన్నారు. అభివృద్ధి అంశాలను ప్రతిపక్షాలు రాజకీయం చేస్తున్నాయని ఆయన విమర్శించారు.

## విశాఖలో ఎఐ హబ్‌కు శంకుస్థాపన

ఈ కార్యక్రమంలో 'గూగుల్ క్లౌడ్ గ్లోబల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్' వైస్-ప్రెసిడెంట్ బికాష్ కోలే మాట్లాడుతూ– వికసిత భారత్–2047' సంకల్ప సాకారంలో విశాఖ ఏఐ హబ్ మూలస్తంభంగా నిలుస్తుందన్నారు. అంతేకాకుండా భారత డిజిట ల్ రూపాంతరీకరణ సహా ప్రపంచ ఏఐ ఆర్థిక వ్యవస్థలోనూ కీలకపాత్ర పోషిస్తుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రు లు, సీనియర్ రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, ప్రముఖ పారిశ్రా మికవేత్తలు సహా గూగుల్, అదానీ గ్రూప్, ఎయిర్‌టెల్ నెక్స్‌ట్రా తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు కాంగ్రెస్, ఇండీ కూటమి ద్రోహం



**అడ్డుకట్ట:**

చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం 131వ రాజ్యాంగ సవరణ బిల్లును తీసుకువచ్చింది. 2029 ఎన్నికల నాటికే ఈ రిజర్వేషన్లను అమల్లోకి తేవాలని ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ప్రయత్నించింది. అయితే ఏప్రిల్ 17వ తేదీ రాత్రి 7.19 గంటలకు సభలో ఓటింగ్‌కు పెట్టిన ఈ బిల్లు, విపక్షాల సహాయ నిరాకరణ వల్ల 2/3వంతు మెజార్టీ సాధించలేక పోయింది. సభకు హాజరై ఓటింగ్‌లో పాల్గొన్న 528 మంది సభ్యులలో, బిల్లుకు అనుకూలంగా 298 మంది ఓటేయగా, కాంగ్రెస్, దాని మిత్రపక్షా

## చట్టసభల్లో రిజర్వేషన్ బిల్లును కుట్రపూర్వకంగా అడ్డుకున్న విపక్షాలు

మహిళల రాజకీయ సాధికారత దిశగా, చట్టసభల్లో వారికి సముచిత ప్రాతినిధ్యం కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వేసిన చారిత్రాత్మక -అడుగుకు కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఉద్దేశ పూర్వకంగానే గండికొట్టాయి. దేశంలోని సగం జనాభాకు రాజ్యాంగబద్ధమైన హక్కులను కల్పించే లక్ష్యంతో మోదీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా లోక్‌సభలో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్ బిల్లులు ప్రతిపక్షాల కుట్రపూరిత రాజకీయాల కారణంగా వీగిపోయాయి. మహిళలకు తీరని అన్యాయం చేస్తూ, వారికి దక్కాల్సిన హక్కులను కాలరాసిన విపక్షాలు... సిగ్గుచేటుగా తామేదో ఘనకార్యం సాధించినట్లు సభలో కరతాళ ధ్వనులు చేస్తూ, స్వీట్లు పంచుకుని ఆనందపడటం వారి ద్వంద్వ వైఖరికి, మహిళా వ్యతిరేక ఆలోచనా విధానానికి నిలువుటద్దంగా నిలుస్తోంది. దేశ భవిష్యత్తును మార్చే ఈ అద్భుతమైన అవకాశాన్ని కాంగ్రెస్ కూటమి కేవలం తమ రాజకీయ పంతం కోసం దారుణంగా బలితీసుకుంది.

**మహిళా రిజర్వేషన్ల ప్రక్రియకు**

లకు చెందిన 230 మంది ఉద్దేశపూర్వకంగా వ్యతిరేకంగా ఓటేశారు. రాజ్యాంగ సవరణ బిల్లు పాస్ కావడానికి 352 మంది సభ్యుల మద్దతు అవసరం కాగా, కేవలం 54 ఓట్లు తక్కువ రావడంతో బిల్లు వీగిపోయినట్లు స్పీకర్ ఓంబిర్లా అధికారికంగా ప్రకటించారు. విపక్షాల ఈ అమానుష తీరుతో 2023 లో పార్లమెంటు ఆమోదించిన 106వ రాజ్యాంగ సవరణ చట్టానికి (మహిళా రిజర్వేషన్ల బిల్లు) డోకాలేకపోయినా, దాని తక్షణ అమలుకు మాత్రం అడ్డంకులు ఏర్పడ్డాయి. లోక్‌సభ సీట్లను 850కి



పెంచి అందులో మూడోవంతు సీట్లను 2029 ఎన్నికల్లో మహిళలకు కేటాయించాలన్న పవిత్ర లక్ష్యం నెరవేరకుండా పోవడానికి నూటికి నూరు శాతం కాంగ్రెస్ పక్షాలదే బాధ్యత.

## విషం చిమ్మిన కాంగ్రెస్ కూటమి:

మహిళా రిజర్వేషన్లను త్వరితగతిన అమల్లోకి తేవడానికి ఇప్పుడున్న 543 స్థానాలను 50 శాతం మేర పెంచి 850కి తీసుకెళ్లడానికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 81ని సవరించాలని ప్రభుత్వం భావించింది. దీనితో పాటు... 2027 జనగణన వరకు ఆగకుండా 2011 జనాభా లెక్కల ఆధారంగానే నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) క్రతువును పూర్తిచేసేందుకు వీలుకల్పించే ఆర్టికల్ 334ఎకి సవరణలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లులను ప్రతిపాదించింది. కానీ, ఈ బిల్లును ప్రవేశపెట్టిన నాటినుంచే కాంగ్రెస్ సహా ఇండీ కూటమి పక్షాలు ఏకపక్షంగా వ్యతిరేకించడం ప్రారంభించాయి. ఏప్రిల్ 16న బిల్లు ప్రవేశపెట్టేటప్పుడే ఓటింగ్‌ను కోరి అడ్డుకునేందుకు విశ్వప్రయత్నం చేశాయి. ఆ తొలి గండంలో 251-185 ఓట్ల తేడాతో ప్రభుత్వం నెగ్గి బిల్లును ముందుకు తీసుకువెళ్లింది.

## కాంగ్రెస్ పార్టీ కపట నాటకం

ఈ బిల్లుపై చర్చ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కపట నాటకం బట్టబయలైంది. సాయంత్రం హోంమంత్రి అమిత్‌షా ఈ అంశంపై విపక్షాల అనుమానాలకు సమాధానం ఇస్తున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కేసీ వేణుగోపాల్ లేచి ఒక షరతు పెట్టారు. "50 శాతం సీట్లు పెంచుతామన్న హామీ ఆధారంగా ఏ రాష్ట్రానికి ఎన్ని లోక్‌సభ సీట్లు కేటాయిస్తున్నారో చెబుతూ రాజ్యాంగంలో చేర్చి రక్షణ కల్పించాలి. అలాగే మహిళా రిజర్వేషన్లతో డీలిమిటేషన్‌ను డీలింక్ చేయడానికి మీరు సిద్ధమైతే మిగతా అంశాలకు మద్దతివ్వడానికి మేం సిద్ధంగా ఉన్నాం" అని ఆయన డిమాండ్ చేశారు.మహిళల ప్రయోజనాల దృష్ట్యా, విపక్షాల అభ్యంతరాలను నివృత్తి చేసేందుకు హోంమంత్రి అమిత్‌షా తక్షణమే సానుకూలంగా స్పందించారు. 50 శాతం పెంపు ఆధారంగా ఏ రాష్ట్రానికి ఎన్ని సీట్లు కేటాయించేదీ చెబుతూ ఆ నిబంధనలను బిల్లులోనే లిఖితపూర్వకంగా పొందుపరచడానికి తాము పూర్తి సిద్ధంగా ఉన్నామని ఆయన కుండబద్దలు కొట్టారు. సభ కేవలం గంట సమయంఇస్తే ఆ మేరకు బిల్లును సవరించి సభ ముందుంచుతామని కేంద్రం తరపున స్పష్టమైన ప్రకటన చేశారు. తాము 50 శాతం సీట్లు పెంచుతామని పారదర్శకంగా ప్రకటించామని, అందులో దాచడానికి కానీ, దొంగిలించడానికి కానీ ఏమీ లేదని ఆయన స్పష్టంచేశారు.

## బయటపడ్డ విపక్షాల అసలు రంగు:

ప్రభుత్వం కాంగ్రెస్ అడిగిన సవరణలు అన్నీ చేయడానికి అంగీకరించడంతో విపక్షాలకు పాలుపోలేదు. వారి అసలు ఉద్దేశం బిల్లును మెరుగుపరచడం కాదు, మోదీ ప్రభుత్వంలో మహిళలకు మేలు జరగకుండా దాన్ని అడ్డుకోవటమే అని అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యలతో తేటతెల్లమైంది. అమిత్ షా మాట్లాడుతుండగానే, ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా గందరగోళం సృష్టించాయి. ఆ గొడవలో అమిత్ షా తన మాటల్ని ముగించేలోపే సమాజ్ వాదీ పార్టీ నేత అఖిలేష్ యాదవ్ లేచి, "భాజపా 50 శాతం సీట్లు పెంచుతామనే కాదు... ఏకంగా మహిళను ప్రధానమంత్రిని చేస్తామని లిఖితపూర్వకంగా చెప్పినా కూడా తాము నమ్మబోము" అని అత్యంత బాధ్యతారాహిత్యంగా ప్రకటించారు. ప్రభుత్వం వారు అడిగినవన్నీ ఇస్తామన్నా అంగీకరించకపోవడాన్ని బట్టి, ఈ బిల్లును ఏ రకంగానైనా వ్యతిరేకించాలన్న విపక్షాల ముందస్తు కుట్ర గట్టిగా రుజువైంది.

## ఓటింగ్ సరళి.. ప్రభుత్వ సంకల్పం:

అనంతరం స్పీకర్ రాత్రి 7.19 గంటలకు ఓటింగ్‌కు పెట్టగా, తొలుత నిర్వహించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్‌లో బిల్లుకు అనుకూలంగా 278, వ్యతిరేకంగా 211 మంది ఓట్లు కనిపించాయి. దాన్ని మరింత పక్కాగా రూఢీ చేసుకోవడానికి సభ్యులకు చీటీలు ఇచ్చి మాన్యువల్ ఓటింగ్ నిర్వహించారు. అందులో బిల్లుకు అనుకూలంగా 298, ప్రతిపక్షాల వ్యతిరేక ఓట్లు 230 పోలైనట్లు స్పీకర్ రాత్రి 7.41 గంటలకు ప్రకటించారు. అన్ని రాష్ట్రాల్లో లోక్‌సభ స్థానాలను 50 శాతం పెంచి ఏ రాష్ట్రానికీ నష్టం కలగకుండా చూస్తామని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ, హోంమంత్రి సభాముఖంగా పదేపదే హామీ ఇచ్చినప్పటికీ, ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగానే మహిళల ఆశలపై నీళ్లు చల్లాయి.

మహిళా రిజర్వేషన్లను ప్రతిపక్షాలు అడ్డుకుని, అన్యాయంచేసి, ఆపై స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్న ఈ వికృత ఆనందాన్ని, వారి నిజస్వరూపాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. మహిళల హక్కుల సాధనలో ఈ చీకటి అధ్యాయానికి, బిల్లు వీగిపోవడానికి పూర్తి బాధ్యత ముమ్మాటికీ కాంగ్రెస్, దాని మిత్రపక్షాలదే! మహిళలకు దక్కాల్సిన హక్కులను వారికి అందించడానికి ఇకముందు కూడా రాజీలేని పోరాటం చేస్తూనే ఉంటామని అధికార పక్షం స్పష్టం చేసింది.

★★★



# మహిళలను అణచివేస్తున్న కాంగ్రెస్ ఇండీకూటమి



పార్లమెంటులో సంబరం చేసుకున్నది వీరేనని గుర్తుపట్టి చీదరించుకుంటారు. నిన్న పార్లమెంటులో నారీశక్తి వందన్ సవరణను వ్యతిరేకించిన పార్టీలకు నేనిదే చెబుతున్నా... నారీశక్తిని మీరు తేలిగ్గా తీసుకుంటున్నారు... నేటి 21వ శతాబ్దపు మహిళలు దేశంలో జరిగే ప్రతి సంఘటననూ నిశితంగా గమనిస్తున్నారని, వాటి వెనుక ఉన్న వారి ఉద్దేశాలను గ్రహిస్తున్నారని, వాస్తవాలను పూర్తిగా అర్థం చేసుకున్నారని మీరు మరచిపోతున్నారు. అయితే, మహిళా రిజర్వేషన్‌ను వ్యతిరేకించి, పాపానికి ఒడిగట్టినందుకు నారీశక్తి చేతిలో మీకు శిక్ష తప్పదని ప్రతిపక్షాలకు స్పష్టం

## దేశ ప్రజలనుద్దేశించి ఏప్రిల్ 18న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రసంగం

నారీశక్తి ప్రస్థానాన్ని కొందరు ఎలా అడ్డుకున్నారో ఈ రోజున భారత పౌరులందరూ ప్రత్యక్షంగా చూశారు. మేమెంతగా ప్రయత్నించినా వారి కలలను నిర్దాక్షిణ్యంగా అణచివేసే వారిని నిలువరించడంలో విజయం సాధించలేకపోయాం. నారీశక్తి వందన్ చట్టానికి సవరణపై ఆమోదం పొందలేకపోయాం! ఇందుకుగాను తల్లులు, అక్కచెల్లెళ్లు నన్ను క్షమించాలని కోరుతున్నాను.

దేశ ప్రయోజనాలే మనకు సర్వోన్నతం... కానీ, కొందరికి తమస్వార్థమే సర్వస్వమైనపుడు.. జాతి ప్రయోజనాలకన్నా పార్టీ ప్రయోజనాలే గొప్పవైనప్పుడు..నారీశక్తి, జాతీయ ప్రయోజనాలు ఇలాంటి దుష్పరిణామాలను సహించాల్సి వస్తుంది. ఇప్పుడు కూడా జరిగింది ఇదే. కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ, సమాజ్‌వాదీ వంటి పార్టీల స్వార్థ రాజకీయాలు దేశంలోని నారీశక్తికి ఎంతో నష్టం చేశాయి.

### మహిళలు గమనిస్తున్నారు

దేశంలోని కోట్లాది మహిళలకళ్లు నిన్న పార్లమెంటులో సాగుతున్న చర్చలపైనే కేంద్రీకృతమయ్యాయి. మహిళా లోకానికి మేలు చేసే ఈ ప్రతిపాదన వీగిపోవడాన్ని నారీశక్తి స్వయంగా గమనించింది. కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ, ఎస్పీ వంటి అనువంశిక పార్టీలు ఆనందంతో కరతాళ ధ్వనులు చేయడం నాకెంతో వేదన కలిగించింది. మహిళల హక్కులను అణచివేసే వారు బల్లలు చరుస్తూ హర్షామోదాలు ప్రకటించారు. వారు బాదింది బల్లలను కాదు... మహిళల గౌరవాన్ని, ఆత్మగౌరవాన్ని ఘోరంగా దెబ్బతీశారు. మహిళలు ఏదైనా మరిచిపోవచ్చుగానీ, తమకు జరిగిన అవమానాన్ని మాత్రం ఎన్నటికీ మరువరు. పార్లమెంటులో కాంగ్రెస్, దాని మిత్రపక్షాల ప్రవర్తన కలిగించిన బాధ మహిళల హృదయాలను ఎప్పటికీ మెలిపెడుతూంటుంది. తమతమ ప్రాంతాలలో ఈ పార్టీల నాయకులను చూసినప్పుడల్లా మహిళా రిజర్వేషన్లకు మోకాలు అడ్డుపెట్టి,

**జనాభాలో సగ భాగానికి హక్కులు దఖలు పరచే విస్పష్ట ఉద్దేశంతో, నిజాయితీగా చేసిన పవిత్ర కృషి ఇది. దేశ ప్రగతి ప్రస్థానంలో మహిళలను భాగస్వాములను చేయడానికి, ప్రతి ఒక్కరినీ మమేకం చేసుకోవడానికి చేసిన ప్రయత్నమిది. నారీశక్తి వందన్ సవరణ నేటి తక్షణావసరం.**

చేస్తున్నాను. ఈ పార్టీలు చివరకు రాజ్యాంగ రూపకర్తల అభీష్టాన్ని కూడా కాలదన్ని, వారిని అవమానించాయి. ఏదిఏమైనా ప్రజలు వేసే శిక్ష నుంచి వారెన్నటికీ తప్పించుకోలేరు.

నారీశక్తి వందన్ సవరణ ఎవరి నుంచీ.. ఏదీ లాక్కోవడానికి ఉద్దేశించినది కాదు. ఇది ప్రతి ఒక్కరికీ ఏదో ఒకటి ఇవ్వడం కోసం సంకల్పించినది. ఈ సవరణ.. 2029 లోక్‌సభ ఎన్నికల నుంచి 40 ఏళ్లుగా మహిళలకు దక్కాల్సిన హక్కును వారికి దఖలు పరిచేందుకే ఉద్దేశించినది.

### 21వ శతాబ్దపు మహిళల ఆకాంక్ష

దేశంలోని 21వ శతాబ్దపు మహిళల ఆకాంక్షలకు కొత్త రెక్కలు తొడిగి, వారి పురోగమన మార్గంలోని అవరోధాలను తొలగిస్తూ మరిన్ని అవకాశాలు కల్పించేందుకు చేసిన గొప్ప ప్రయత్నమే నారీశక్తి వందన్ సవరణ. జనాభాలో సగ భాగానికి హక్కులు దఖలుపరచే విస్పష్ట ఉద్దేశంతో, నిజాయితీగా చేసిన పవిత్ర కృషి ఇది. దేశ ప్రగతి ప్రస్థానంలో మహిళలను భాగస్వాములను చేయడానికి, ప్రతి ఒక్కరినీ మమేకం చేసుకోవడానికి చేసిన ప్రయత్నమిది. నారీశక్తి వందన్

సవరణ నేటి తక్షణావసరం. ఉత్తర, దక్షిణ, తూర్పు, పశ్చిమ అనే తేడాలేవీ లేకుండా ప్రతి రాష్ట్రం బలాన్ని సమానంగా పెంచే ప్రయత్నమే నారీశక్తి వందన్ సవరణ. పార్లమెంటులో ప్రతి రాష్ట్ర గళానికి మరింత బలం చేకూర్చే క్రమంలో ప్రతిపాదించిన సవరణ ఇది. రాష్ట్రం చిన్నదా.. పెద్దదా... జనాభా తక్కువా.. ఎక్కువా.. అనే అంశాలతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరి బలాన్నీ సమ నిష్పత్తిలో పెంచాలనే ప్రయత్నంలో ఇదొక భాగం. ప్రభుత్వం నిజాయితీగా చేపట్టిన ఈకృషిని నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా పార్లమెంటులో కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు భ్రూణహత్య వంటి పాపిష్టి చర్యకు పాల్పడ్డాయి. 'కాంగ్రెస్, టీఎంసీ, సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే' ఈ పాతకానికి ఒడిగట్టాయి. వారంతా దేశ రాజ్యాంగాన్ని వ్యతిరేకించే నేరస్థులు.. దేశంలోని నారీశక్తి ఎదుగుదల ఇచ్ఛగించని నేరస్థులు మాత్రమే! మహిళా రిజర్వేషన్లంటేనే కాంగ్రెస్ ద్వేషం..

### రిజర్వేషన్లంటేనే కాంగ్రెస్‌కు ద్వేషం...

అందుకే వాటిని అడ్డుకోవడానికి నిత్యం కుట్ర పన్నుతూనే వచ్చింది. ఈ సంకల్ప సాకారానికి ఎన్ని సార్లు... ఎంతగా కృషి చేసినా, ప్రతి సారి కాంగ్రెస్ మోకాలడ్డింది. అదే తరహాలో ఇప్పుడు కూడా మహిళా రిజర్వేషన్లను నిరోధించడంలో కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఒకదాని తర్వాత ఒకటిగా ఎన్నో అవాస్తవాలను ఉటంకించాయి. కొన్నిసార్లు గణాంకాలను ఏకరవు పెడతాయి... మరికొన్ని సందర్భాల్లో ఇతరత్రా మార్గాల్లో కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు దేశాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశాయి. తద్వారా భారత నారీశక్తి సమక్షంలో ఈ పార్టీలు ముసుగు తొలగించి, తమ వికృత స్వరూపాన్ని తామే బట్టబయలు చేసుకున్నాయి.

కాంగ్రెస్ పార్టీ దశాబ్దాల నాటి తన తప్పిదాన్ని సరిదిద్దుకుంటుందని వ్యక్తిగతంగా నేను ఆశించాను. తన పాపాలకు ప్రాయశ్చిత్తంగా ఈసారి పశ్చాత్తాపం వ్యక్తం చేసుందని భావించాను. అయితే, నారీశక్తికి అండగా నిలిచే చరిత్రాత్మక అవకాశాన్ని కాంగ్రెస్ నిస్సందేహంగా కోల్పోయింది.



## ప్రధాని ప్రసంగం

దేశంలోని చాలా ప్రాంతాల్లో ఇప్పటికే కాంగ్రెస్ తన ఉనికిని కోల్పోయింది. ప్రాంతీయ పార్టీల అండతో పరాన్నజీవిలా నెట్టుకొస్తోంది. వాస్తవానికి తనను బలపరచే ప్రాంతీయ పార్టీలు బలోపేతం కావడం కాంగ్రెస్‌కు ఇష్టం ఉండదు. అందుకే, ఈ సవరణను వ్యతిరేకించేలా చేసి ఆయా పార్టీల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే రాజకీయ కుట్రలో భాగంగానే నేడింతటి ఘాతుకానికి ఒడిగట్టింది.

### మహిళల హక్కులను హరించాయి

కాంగ్రెస్, సమాజ్‌వాదీ, డీఎంకే, టీఎంసీ తదితర పార్టీలన్నీ ఏళ్ల తరబడి ప్రతి సారి అవే సాకులు, తప్పుదోవ పట్టించే వాదనలతో సదా ఏదో ఒక సాంకేతిక అడ్డంకిని సృష్టిస్తూ మహిళల హక్కులను హరించాయి. దేశం ఈ వికృత రాజకీయ క్రీడను, దానిలోని అంతరార్థాన్ని ఇప్పుడు లోతుగా అర్థం చేసుకుంది.

**నారీశక్తి వందన్ చట్ట సవరణపై నేటి వ్యతిరేకత కు అసలు కారణం ఈ కుటుంబ ఆధారిత పార్టీ ల్లో నెలకొన్న భయాందోళనలే. మహిళలకు సాధి కారత సిద్ధిస్తే, ఈ అనువంశిక పార్టీల నాయకత్వం కూలిపోయే ముప్పు ఉంటుందన్నదే వారి భయం. తమ కుటుంబాల్లోని వారు మినహా ఇతర మహిళలు ముందడుగు వేయడం వీరికి ఎన్నడూ ఇష్టముండదు.**

నారీశక్తి వందన్ చట్ట సవరణపై నేటి వ్యతిరేకతకు అసలు కారణం ఈ కుటుంబ ఆధారిత పార్టీల్లో నెలకొన్న భయాందోళనలే. మహిళలకు సాధికారత సిద్ధిస్తే, ఈ అనువంశిక పార్టీల నాయకత్వం కూలిపోయే ముప్పు ఉంటుందన్నదే వారి భయం. తమ కుటుంబాల్లోని వారు మినహా ఇతర మహిళలు ముందడుగు వేయడం వీరికి ఎన్నడూ ఇష్టముండదు. ఈ రోజున పంచాయతీలు, స్థానిక స్వపరిపాలన సంస్థలలో వేలాది, లక్షలాది మహిళలు తమ సామర్థ్యం నిరూపించుకుంటున్నారు. ఇప్పుడు వారు లోక్‌సభ, శాసనసభల స్థాయికి ఎదిగి దేశానికి సేవ చేయాలనే సంకల్పం ప్రకటిస్తే ఈ కుటుంబ పార్టీలు అభద్రత భావనకు లోనవుతున్నాయి. నియోజకవర్గాల పునర్విభజన తర్వాత మహిళలకు మరిన్ని సీట్లు లభిస్తాయి. వారి స్థాయి, హోదా పెరుగుతాయి... కాబట్టే, వీరు నారీశక్తి వందన్ సవరణను వ్యతిరేకించారు. ఇంతటి ఘోరానికి పాల్పడిన కాంగ్రెస్‌ను, దాని మిత్రపక్షాలను దేశంలోని మహిళా శక్తి ఎన్నటికీ క్షమించదు.

నియోజకవర్గాల పునర్విభజనపై కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు పదేపదే, అనునిత్యం అబద్ధాలు



## ప్రధాని ప్రసంగం

వల్లిస్తున్నాయి. ఏవేవో సాకులతో వారు విభజన విద్వేషాగ్నిని రగిలించాలని యత్నిస్తున్నారు. ఎందుకంటే, "విభజించి పాలించు" అనే రాజనీతి బ్రిటిష్ పాలన నుంచి కాంగ్రెస్ పార్టీకి వారసత్వంగా సంక్రమించింది. ఇప్పటికి ఏడు దశాబ్దాలు దాటినా కాంగ్రెస్ పోకడలు నేటికీ అదేవిధంగా కొనసాగుతున్నాయి. దేశంలో చీలిక తెచ్చే భావజాలాన్ని కాంగ్రెస్ సదా రెచ్చగొడుతూ వచ్చింది. ఆ క్రమంలోనే నియోజకవర్గాల పునర్విభజన కొన్ని రాష్ట్రాలకు హాని చేస్తుందనే అవాస్తవాన్ని విస్తృతంగా వ్యాపింపజేసింది! అయితే, ఏ రాష్ట్రంలోనూ భాగస్వామ్య నిష్పత్తి మారదని, ఎవరి ప్రాతినిధ్యమూ తగ్గదని కేంద్ర ప్రభుత్వం తొలి రోజు నుంచే స్పష్టం చేస్తూవస్తోంది. అన్ని రాష్ట్రాల సీట్లు సమ నిష్పత్తిలో పెరుగుతాయన్నది వాస్తవం. అయినప్పటికీ కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ, సమాజ్‌వాదీ పార్టీలు ఈ నిజాన్ని అంగీకరించేందుకు ఇచ్ఛగించడం లేదు.

### సొంత రాష్ట్ర ప్రజలకే నమ్మకద్రోహం

ఈ సవరణ బిల్లు అన్ని పార్టీలు, అన్ని రాష్ట్రాలకు ఒక గొప్ప అవకాశం. ఒకవేళ ఈ బిల్లు ఆమోదం పొంది ఉంటే తమిళనాడు, బెంగాల్, ఉత్తరప్రదేశ్, కేరళ వంటి ప్రతి రాష్ట్రంలోనూ సీట్లు పెరిగేవి. కానీ తమ స్వార్థ రాజకీయాల వల్ల ఈ పార్టీలు తమసొంత రాష్ట్ర ప్రజలకే నమ్మకద్రోహం చేశాయి. ఉదాహరణకు 'డీఎంకే'కి ఎక్కువ మంది తమిళులను ఎంపీలు, ఎమ్మెల్యేలుగా చేసి తమిళనాడు గొంతుకను బలోపేతం చేసే అవకాశం ఉండేది! కానీ అది ఆఅవకాశాన్ని కోల్పోయింది. అలాగే టీఎంసీకి కూడా బెంగాల్ ప్రజలను అభివృద్ధి పథంలో నడిపించే అవకాశం ఉండేది. కానీ టీఎంసీ కూడా ఆ అవకాశాన్ని వదులుకుంది. సమాజ్‌వాదీ పార్టీకి తనపై ఉన్న మహిళా వ్యతిరేక ముద్రను తొలగించుకునే అవకాశం ఉండేది. కానీ ఎస్పీ దానిని కూడా వదులుకుంది. ఎస్పీ ఇప్పటికే లోహియా గారిని మర్చిపోయింది. 'నారీ శక్తి వందన్' సవరణను వ్యతిరేకించడం ద్వారా ఎస్పీ లోహియా గారి ఆశయాలన్నింటినీ అడుగుల్లో తొక్కివేసింది. ఎస్పీ మహిళా రిజర్వేషన్లకు వ్యతిరేకం.. ఈ విషయాన్ని ఉత్తరప్రదేశ్, దేశంలోని మహిళలు ఎప్పటికీ మర్చిపోరు.

**కాంగ్రెస్ ఒక సంస్కరణల వ్యతిరేక పార్టీ. జన్ ధన్--ఆధార్--మొబైల్ త్రయాన్ని, డిజిటల్ చెల్లింపులను , జీఎస్టీని, జనరల్ క్యాటగిరిలో ని పేదలకు రిజర్వేషన్‌ను, ట్రిపుల్ తలాక్‌కు వ్యతి రేకంగా ఉన్న చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించింది. యూనిఫాం సివిల్‌కోడ్‌ను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోంది. దేశాన్ని బలోపేతం చేసే ఏ పని నైనా అందులో అడ్డంకులు సృష్టించడానికి కాంగ్రెస్ తన శక్తినంతటినీ ఉపయోగిస్తుంది.**

మహిళా రిజర్వేషన్లను వ్యతిరేకించడం ద్వారా కాంగ్రెస్ మరోసారి ఒక విషయాన్ని నిరూపించింది. కాంగ్రెస్ ఒక సంస్కరణల వ్యతిరేక పార్టీ. 21వ శతాబ్దపు అభివృద్ధి చెందిన భారత్ కోసం ఏ నిర్ణయాలు, ఏ సంస్కరణలు అవసరమో దేశం తీసుకునే ఆ నిర్ణయాలను కాంగ్రెస్ వ్యతిరేకిస్తుంది.. తిరస్కరిస్తుంది.. అడ్డుకుంటుంది. ఇదే కాంగ్రెస్ చరిత్ర.. ఇదే కాంగ్రెస్ అనుసరించే ప్రతికూల రాజకీయాలు.

### కాంగ్రెస్ సంస్కరణలకు వ్యతిరేకం

కాంగ్రెస్ ఒక సంస్కరణల వ్యతిరేక పార్టీ. జన్ ధన్--ఆధార్--మొబైల్ త్రయాన్ని వ్యతిరేకించిన కాంగ్రెస్ ఇది. కాంగ్రెస్ డిజిటల్ చెల్లింపులను వ్యతిరేకించింది. కాంగ్రెస్ జీఎస్టీని వ్యతిరేకించింది. జనరల్ క్యాటగిరిలోని పేదలకు రిజర్వేషన్‌ను కాంగ్రెస్ వ్యతిరేకించింది. ట్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా ఉన్న చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించింది. యూనిఫాం సివిల్‌కోడ్ అవసరమని మన రాజ్యాంగం, మన కోర్టులు చెప్పాయి. కానీ కాంగ్రెస్ దానిని కూడా వ్యతిరేకిస్తోంది. సంస్కరణ అనే మాట ఎత్తగానే కాంగ్రెస్ నిరసన ప్లకార్డులతో పరుగులు తీస్తుంది. దేశాన్ని బలోపేతం చేసే ఏ పనినైనా అందులో అడ్డంకులు సృష్టించడానికి కాంగ్రెస్ తన శక్తినంతటినీ ఉపయోగిస్తుంది. 'వన్ నేషన్ వన్ ఎలక్షన్'ను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోంది. దేశం నుంచి చొరబాటుదారులను పంపించే ప్రయత్నాలను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోంది. ఓటర్ల జాబితా శుద్ధీకరణ అయిన సర్‌ను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోంది. వక్ఫ్ బోర్డులో సంస్కరణలను కూడా కాంగ్రెస్ వ్యతిరేకిస్తోంది. శరణార్థులకు భద్రత కల్పించే సీఏఏ చట్టాన్ని కూడా కాంగ్రెస్ వ్యతిరేకించింది. అబద్ధాలు చెప్పి వదంతులు వ్యాప్తి చేయడం ద్వారా దేశంలో అలజడిని సృష్టించింది. మావోయిస్టు-నక్సలైట్ హింసను అంతం చేయడానికి దేశం చేస్తున్న ప్రయత్నాలకు కాంగ్రెస్ అడ్డుపడుతోంది. ఎప్పుడు సంస్కరణలు వచ్చినా అబద్ధాలు చెప్పడం గందరగోళాన్ని సృష్టించడం అనేది కాంగ్రెస్‌కు ఒకే ఒక పద్ధతి ఉంది. చరిత్రనే సాక్షి.. కాంగ్రెస్

ఎప్పుడూ ఈ ప్రతికూల మార్గాన్నే ఎంచుకుంది.

## కాంగ్రెస్ ప్రతికూల వైఖరి

దేశానికి ఏ నిర్ణయం అవసరమైనా కాంగ్రెస్ దానిని మూలన పడేస్తుంది. కాంగ్రెస్‌కు ఉన్న ఈ వైఖరి కారణంగానే భారత్ చేరుకోవాల్సిన అభివృద్ధి శిఖరాలను అందుకోలేకపోయింది. స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో మనతో పాటే అనేక దేశాలకు కూడా స్వాతంత్ర్యం లభించింది. ఆ దేశాల్లో చాలా వరకు మనకంటే ఎంతో ముందు కెళ్లాయి.. దానికి కారణం కాంగ్రెస్ ప్రతి సంస్కరణను అడ్డుకుంటూనే రావడం. జాప్యం, తప్పుదోవ పట్టించడం, అడ్డంకులు సృష్టించడం.. ఇదే కాంగ్రెస్ సూత్రం- ఇదే కాంగ్రెస్ పని సంస్కృతి. పొరుగు దేశాలతో సరిహద్దు వివాదాలను కాంగ్రెస్ వాయిదా వేసింది. పాకిస్థాన్‌తో నీటి పంపిణీ వివాదాలను కాంగ్రెస్ ఆలస్యం చేసింది. ఓబీసీ రిజర్వేషన్ల నిర్ణయాన్ని కాంగ్రెస్ 40 ఏళ్ల పాటు వాయిదా వేసింది. సైనికుల కోసం 'వన్ ర్యాంక్ వన్ పెన్షన్'ను కాంగ్రెస్ 40 ఏళ్ల పాటు ఆలస్యం చేసింది.

## కాంగ్రెస్ కారణంగా దేశంలో సమస్యలు


కాంగ్రెస్‌కు ఉన్న ఈ వైఖరి దేశానికి ఎప్పుడూ గొప్ప నష్టాన్ని కలిగించింది. కాంగ్రెస్ చేసిన ప్రతి వ్యతిరేక ప్రతి అనిశ్చిత నిర్ణయం ప్రతి మోసం వల్ల దేశం నష్టపోయింది. దేశంలోని తరతరాలు బాధపడ్డాయి. నేడు దేశం ముందున్న ప్రధాన సవాళ్లన్నీ కాంగ్రెస్‌కున్న ఈ వైఖరి నుండే ఉద్భవించాయి. అందుకే ఈ పోరాటం కేవలం ఒక చట్టానికి సంబంధించినది మాత్రమే కాదు. ఈ పోరాటం పూర్తిగా ప్రతికూలతతో నిండిన కాంగ్రెస్ సంస్కరణ-వ్యతిరేక మనస్తత్వానికి వ్యతిరేకమైంది. కాంగ్రెస్‌కు ఉన్న ఈ మనస్తత్వానికి దేశంలోని మహిళలు, కుమార్తెలు గట్టి సమాధానం ఇస్తారన్న విషయంలో నాకు ఎటువంటి సందేహం లేదు. దేశంలోని మహిళల కలలు భగ్నం కావడాన్ని కొందరు ప్రభుత్వ వైఫల్యంగా చిత్రీకరిస్తున్నారు. కానీ ఈ విషయం ఎప్పుడూ విజయం లేదా వైఫల్యానికి సంబంధించింది కాదు.. క్రెడిట్ గురించి అసలే కాదు. 'దేశంలోని సగం జనాభాకు వారి హక్కులు దక్కనివ్వండి- వారి ఫోటోల న్నింటినీ ప్రకటనల్లో ముద్రించి క్రెడిట్ అంతా ప్రతిపక్షాలకే ఇస్తాను అని' నేను పార్లమెంటులో కూడా చెప్పాను.. కానీ మహిళలను పాతకాలపు ఆలోచనలతో చూసేవారు ఇప్పటికీ తమ అబద్ధాలకే కట్టుబడి మొండిగా వ్యవహరిస్తున్నారు! మహిళలకు అధికారంలో భాగస్వామ్యం కల్పించే పోరాటం దశాబ్దాలుగా జరుగుతోంది. ఎన్నో ఏళ్లుగా ఆకృషిలో నేను కూడా ఒకడిగా భాగస్వామినయ్యాను. ఎంతో మంది మహిళలు ఈ విషయాన్ని నా దృష్టికి తీసుకువచ్చారు. ఎంతోమంది సోదరీమణులు నాకు లేఖలు రాసి తమ ఆవేదనను వివరించారు. నా దేశపు తల్లులు, సోదరీమణులు, కుమార్తెలు.. మీరందరూ ఈ రోజు బాధ పడుతున్నారని నాకు తెలుసు. మీ దుఃఖంలో నేను కూడా భాగస్వామినే. ఈ రోజు బిల్లు ఆమోదం పొందడానికి అవసరమైన 66 శాతం ఓట్లు రాలేదనేది నిజమే కావచ్చు.. కానీ దేశంలోని నూటికి నూరు శాతం మహిళా శక్తి మాకు ఆశీస్సులను అందించిందని నేను నమ్ముతున్నాను. దేశంలోని ప్రతి మహిళకు నేను హామీ ఇస్తున్నాను.. మహిళా రిజర్వేషన్ల మార్గంలో ఎదురయ్యే ప్రతి అడ్డంకిని మేము తొలగిస్తాం. మా ధైర్యం గొప్పది.. మా సంకల్పం దృఢమైనది.. మా నిశ్చయం అచంచలమైనది. మహిళా రిజర్వేషన్లను వ్యతిరేకిస్తున్న పార్టీలు పార్లమెంటు- శాసనసభలలో మహిళల భాగస్వామ్యం పెరగకుండా ఎప్పటికీ అడ్డుకోలేవు. ఇది కేవలం సమయం మాత్రమే. మహిళా శక్తి సాధికారత పట్ల బీజేపీ-ఎన్డీయే సంకల్పం చెక్కుచెదరలేదు. నిన్న మనకు సంఖ్యాబలం లేకపోవచ్చు కానీ అంతమాత్రాన మనం ఓడిపోయినట్లు కాదు. మన అంతర్గత శక్తి అజేయమైనది. మన ప్రయత్నం ఆగదు.. మన ప్రయత్నం విరామం తీసుకోదు. భవిష్యత్తులో మనకు మరిన్ని అవకాశాలు వస్తాయి. దేశ జనాభాలో సగభాగమైన మహిళల కలల కోసం, దేశ భవిష్యత్తు కోసం ఈ సంకల్పాన్ని మనం నెరవేర్చి తీరాలి. ★★★



## ప్రధాని ప్రసంగం

**దేశంలోని ప్రతి మహిళకు నేను హామీ ఇస్తున్నాను.. మహిళా రిజర్వేషన్ల మార్గంలో ఎదురయ్యే ప్రతి అడ్డంకిని మేము తొలగిస్తాం. మా ధైర్యం గొప్పది.. మా సంకల్పం దృఢమైనది.. మా నిశ్చయం అచంచలమైనది. మహిళా రిజర్వేషన్లను వ్యతిరేకిస్తున్న పార్టీలు పార్లమెంటు- శాసనసభలలో మహిళల భాగస్వామ్యం పెరగకుండా ఎప్పటికీ అడ్డుకోలేవు**

# మహిళల ఆగ్రహాన్ని కాంగ్రెస్ ఎదుర్కోక తప్పదు



ఇది దాని అమలు విధానంపైన కాకుండా కేవలం మహిళ లకు రిజర్వేషన్‌కు మాత్రమే సంబంధించినదని చెప్పారు. అయినప్పటికీ, మన ప్రజాస్వామ్య పునాదిగా రాజ్యాంగ పరిషత్ నిర్దేశించిన "ఒక వ్యక్తి-ఒక ఓటు-ఒక విలువ" సూత్రాన్ని ఆచరిం చడమే తమ లక్ష్యమన్నారు. నియోజకవర్గ హద్దుల పునర్విభజనకు (డీలిమిటే షన్) రాజ్యాంగం ఎప్పటికప్పుడు వీలు కల్పిస్తుం దని మంత్రి గుర్తు చేశారు. ఈ ప్రక్రియతోనే షెడ్యూల్డ్ కులాలు, తెగల వారికి సీట్ల సంఖ్య పెరుగుతుందని పేర్కొన్నారు. దీన్ని వ్యతిరేకిం చడమంటే ఎస్సీ, ఎస్టీలకు సీట్ల పెంపును అడ్డు కుంటున్నట్లేనని వ్యాఖ్యానించారు. సమతుల,

## లోక్‌సభలో డీలిమిటేషన్ బిల్లు-2026పై అమిత్‌షా ప్రసంగం

**కేంద్ర ప్రభుత్వం లోక్ సభలో ప్రవేశపెట్టిన డీలిమిటేషన్ బిల్లు-2026, రాజ్యాంగ (131వ) సవరణ బిల్లు-2026, కేంద్ర పాలిత ప్రాంత చట్టాల (సవరణ) బిల్లు-2026లపై సాగిన చర్చకు కేంద్ర హోం-సహ కార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా సమాధానం.**

ఈ చర్చలో సభలోని 56 మంది మహిళా ఎంపీలు సహా మొత్తం 130 మంది సభ్యులు పాల్గొన్నారు. అయితే, ప్రతిపక్ష కూటమి మహిళా రిజర్వేషన్ బిల్లును స్పష్టంగా వ్యతిరేకించిందని, సమ్మిళిత, ఆచరణాత్మకమైన ప్రజాస్వామ్య వ్యవస్థ రూపకల్పనపై రాజ్యాంగం నిర్దేశించిన బాధ్యతను శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఇప్పుడు నిర్వర్తిస్తున్నదని తెలిపారు. సమాఖ్య సమతౌల్య పరిరక్షణ, జనాభా నిష్పత్తితో లోక్‌సభలో ప్రాతినిధ్యంకల్పన, రాష్ట్రాల అధికారాల్లో సమతౌ

### అధికారం కోసం నాడు నిలిపివేశారు

వాస్తవానికి 1972లో నాటి ప్రధానమంత్రి తొలుత డీలిమిటేషన్ బిల్లు ద్వారా లోక్‌సభలో సీట్ల సంఖ్యను 525 నుంచి 545కు పెంచి, ఆ తర్వాత స్తంభింపజేశారు. అటుపైన 1976లో ఎమర్జెన్సీ విధించినపుడు అధికారాన్ని కాపాడుకోవడం కోసం డీలిమిటేషన్‌ను నిలిపివేస్తూ 42వ రాజ్యాంగ సవరణ తెచ్చారు. ఆనాడు దేశ ప్రజలకు నియోజకవర్గ పునర్విభజన ప్రయోజనం దక్క కుండా చేసిన నేటి ప్రతిపక్ష పార్టీ ఇప్పుడు కూడా అదే వ్యతిరేకతను ప్రదర్శిస్తున్నది. అనంతరం 2001లో 84వ రాజ్యాంగ సవరణ ద్వారా 2026 దాకా సీట్ల సంఖ్యను స్తంభింపజేయడం జరిగింది. ఈ విధంగా 1976 నుంచి 2026 దాకా – 50 ఏళ్లపాటు దేశ ప్రజలకు జనాభా నిష్పత్తిలో ప్రాతినిధ్యం దక్కకుండా పోయింది. అయితే, ఇప్పుడు పునర్విభజన చేపట్టినా, ప్రతి నియోజక వర్గంలో డీలిమిటేషన్ కమిషన్ నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణ ప్రక్రియ 2029కి ముందు పూర్తికాదు. దేశ జనాభా 1976లో 54.79 కోట్లు కాగా, నేడు 140 కోట్లకు చేరింది. సభలో సభ్యుల సంఖ్య పెరిగే కొద్దీ, పనిదినాల సంఖ్యను కూడా పెంచడం ప్రభుత్వ బాధ్యత. జనాభా నిష్పత్తిలో సీట్ల నిర్ణయం వాటి సంఖ్యకు భంగం వాటిల్లకుండా ప్రతి రాష్ట్రంలోనూ సీట్ల సంఖ్యను 50 శాతం వంతున ప్రభుత్వం పెంచుతుంది. జనగణనను సకాలంలో నిర్వహించకపోవడంపై కొందరు సభ్యులు ప్రశ్నించారు. వాస్తవానికి 2021లో జనగణన చేపట్టాల్సి ఉండగా, ఈ శతాబ్దపు అతిపెద్ద మహమ్మారి కోవి డ్-19 వల్ల అది సాధ్యం కాలేదు. మహమ్మారి తగ్గుముఖం పట్టినా దాని దుష్ప్రభావం నుంచి దేశం కోలుకోవడానికి చాలా సమయం పట్టింది. అటుపైన 2024లో జనగణన ప్రక్రియ చేపట్టినపుడు కొన్ని పార్టీలు కులగణనను కూడా చేర్చాలని న్యాయమైన డిమాండ్‌ను లేవనెత్తాయి. దీంతో సంబంధిత వర్గాలన్నింటితో చర్చించి, కులగణనను చేరుస్తూ నిర్ణయం తీసుకున్నాం. ప్రస్తుత జనగణనలో కులాలవారీ గణన కూడా అంతర్భాగంగా ఉంటుంది. ప్రధాన ప్రతిపక్ష పార్టీ అధికారంలో ఉండగా నిర్వహించిన గత జనగణనలో కులాలవారీ లేదా మతం ప్రస్తావన ఎన్నడూ లేదు. అయితే, 2026 జనగణనలో కులగణనతో చేర్చాలని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నిర్ణయించారు.

ల్య సాధన కూడా డీలిమిటేషన్ ప్రక్రియతో ముడి పడి ఉంటాయని శ్రీ అమిత్ షా అన్నారు. తాజా భౌగోళిక స్థితిగతులు, పాలనపరమైన మార్పులు, పట్టణీకరణ, రహదారులు-రైల్వేలతో మెరుగైన అనుసంధానం, కొత్త జిల్లాల ఏర్పాటు వంటి పలు అంశాలు పునర్విభజన ప్రక్రియలో అంతర్భాగంగా ఉంటాయన్నారు. రాజ్యాంగ నిబంధనలు 81, 82, 170 ద్వారా వీటన్నిటినీ అమలు చేయాల్సి ఉంటుందని చెప్పారు. ఈ దిశగానే శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం రాజ్యాంగ సవరణను ప్రతిపాదించిందని తీసుకు వచ్చిందని పేర్కొన్నారు. తదనుగుణంగా మహిళా సాధికారతకు ప్రోత్సాహం, సమాన ప్రాతినిధ్య కల్పన, సమతుల సమాఖ్యకు రూపకల్పన వంటి బాధ్యతలను నెరవేర్చడమే ఈ బిల్లుల ప్రధానోద్దేశమని వివరించారు.

జనగణన -2026 అనంతరం చేపట్టే డీలిమిటేషన్ ప్రక్రియలో మహిళా రిజర్వేషన్ కల్పనను 'నారీ శక్తి వందన్ చట్టం' నిర్దేశిస్తున్నదని కేంద్ర హోం మంత్రి గుర్తు చేశారు. నేటి ప్రతిపక్షం 1971లో అధికారంలో ఉన్నపుడు ఈ ప్రక్రియను పాతికేళ్లపాటు నిలిపివేసిందని, అందుకే ఈ అంశాన్ని ప్రస్తావించాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఆనాటినుంచీ సీట్ల సంఖ్య స్తంభించిపోవడంతో ప్రస్తుతం 127 నియోజవర్గాల్లో 20 లక్షల మందికిపైగా ఓటర్లున్నారని తెలిపారు. దీనివల్ల "ఒక వ్యక్తి-ఒక ఓటు-ఒక విలువ" సూత్రం ఉల్లంఘనకు గురవుతోందని చెప్పారు. ఆయన ఇంకా ఇలా అన్నారు......

## దేశాన్ని చీల్చే ప్రయత్నం

ఈ బిల్లును ప్రవేశపెట్టినప్పటి నుంచీ ప్రతిపక్షాలు ప్రజల్లో వదంతులు ప్రచారం చేయడం ప్రారంభించాయి. కులగణనను ఆలస్యం చేయడానికి ప్రభుత్వం ఈ రాజ్యాంగ సవరణ తెచ్చిందన్నది ఈ వదంతులలో మొదటిది. దక్షిణాది రాష్ట్రా లకు అన్యాయం అన్నది మరో అపోహ. ఉత్తరాది రాష్ట్రాలకు ఈ సభపై ఎంత హక్కు ఉందో, దక్షిణాదికీ అంతే హక్కు ఉంది. ఉత్తరప్రదేశ్, గుజరాత్, బీహార్‌లకు ఈసభపై ఎంత హక్కు ఉందో, లక్షద్వీప్‌కూ అంతే హక్కు ఉంటుంది. కానీ, ప్రతిపక్షాలు ఉత్తర-దక్షిణ భారత ప్రాంతా



లనే వాదన తెచ్చి దేశాన్ని నిలువునా చీల్చే ప్రయత్నం చేస్తున్నాయి. అటువంటి విభజనలకు విపక్షాలు అతీతంగా వ్యవహరించాలి.

రాజ్యాంగంపై ప్రమాణం చేసిన వారే ఇప్పుడు ఉత్తర-దక్షిణ విభజన సృష్టికి యత్నిస్తున్నారు. దాన్ని ఎంతమాత్రం అనుమతించం. పార్లమెంటులో ప్రమాణం చేసే ప్రతి సభ్యుడు దేశ ఐక్యత, సమగ్రతను కాపాడతామని, యావద్దేశ సంక్షేమం కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేస్తారు. తమ నియోజకవర్గం, రాష్ట్రం, మతం లేదా కులం పేరుతో ఏ ఒక్క సభ్యుడూ ప్రమాణం చేయరు. లేనిపోని వదంతులతో దేశంలో విభజన తెచ్చేవారు ఎవరైనా వారికి అధికారం దక్కడం అసాధ్యం.

డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు, రాజ్యాంగ సంస్కరణలతో దక్షిణాది రాష్ట్రాలు ప్రాతినిధ్యం పరంగా నష్టపోతాయన్న ప్రచారం అవాస్తవం. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో ఇప్పుడు మొత్తం 129 లోక్‌సభ సీట్లు ఉండగా, మొత్తం 543లో ఇవి 23.76 శాతం గా ఉన్నాయి. ఈ సీట్లను 50 శాతం పెంచి, ఐదు రాష్ట్రాలకు కేటాయిస్తే, అవి 129 నుంచి 195కు పెరుగుతాయిఇ. డీలిమిటేషన్ తర్వాత మొత్తం లోక్‌సభ సీట్ల సంఖ్య 816కు పెరిగినా, దక్షిణాది రాష్ట్రాల సీట్ల వాటా స్వల్పంగా పెరిగి 23.87 శాతానికి చేరుతుంది.

మరోవైపు ముస్లిం మహిళలకూ ప్రత్యేక రిజర్వేషన్ ఇవ్వాలనే మరో వదంతిని కొందరు సభ్యులు వ్యాప్తి చేశారు. కానీ, భారత రాజ్యాంగంతోపాటు ప్రభుత్వం, తమ పార్టీ విధానం సుస్పష్టంగా ఉన్నాయి. మతం ప్రాతిపదికన రిజర్వేషన్‌ను రాజ్యాంగం అనుమతించబోదు. రిజర్వేషన్ జన్మతః లభిస్తుంది తప్ప మరే ఇతర మార్గంలోనూ దాన్ని పొందలేం. మతం పేరిట రిజర్వేషన్ ఇచ్చేందుకు రాజ్యాంగంలోని ఏ నిబంధనా నిర్దేశించదు. ప్రతిపక్ష కూటమి నాయకులు తమ బుజ్జగింపు రాజకీయాలకోసమే ఒకవైపు రాజ్యాంగం గురించి మాట్లాడుతూ, మరోవైపు ముస్లిం రిజర్వేషన్ల కోసం డిమాండ్లు లేవనెత్తుతున్నారు. మతం ప్రాతిపదికన రిజర్వేషన్ ఎప్పటికీ అసాధ్యమే.

మన దేశంలో ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ)కు అతిపెద్ద వ్యతిరేక పార్టీ ఏదైనా ఉందంటే అది ప్రధాన ప్రతిపక్షమే. అందుకే, 1957లో ఓబీసీలకు రిజర్వేషన్లపై కాకా కాలేల్కర్ కమిషన్ సిఫారసు చేసినా, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నివేదికను తొక్కిపెట్టింది. అదేవిధంగా మండల్ కమిషన్ నివేదిక ఇచ్చినపుడు కూడా దాన్ని పక్కన పెట్టింది. అటుపైన 1990లో వి.పి.సింగ్ ప్రభుత్వం మండల్ కమిషన్ సిఫారసులను అమలు చేస్తే, అప్పటి ప్రతిపక్ష పార్టీలో అత్యంత సీనియర్ నాయకుడు ఆ కమిషన్‌ను వ్యతిరేకిస్తూ తన జీవితంలోనే అత్యంత సుదీర్ఘ ప్రసంగం చేశారు. ఇక నేటి ప్రతిపక్షం 1951,



1971లలో కుల ప్రాతిపదికన జనాభా లెక్కలను వ్యతిరేకించింది.

## మహిళల హక్కులను హరిస్తున్నాయి

ఎన్నికలలో గెలుపు మాత్రమే ప్రతిపక్షానికి అత్యంత ప్రధానం కాగా, తమ ప్రభుత్వానికి మాత్రం ప్రజలే ప్రథమం. దేశ ప్రజలకు ప్రాతినిధ్యం, భాగస్వామ్యం కల్పించడం అత్యంత ప్రాధాన్యం గల అంశం. రాజ్యాంగం అమలు చేయాలంటే జవాబుదారీతనం, పారదర్శకత, సమాన అవకాశాలు, న్యాయ పరిరక్షణ అత్యావశ్యకాలు.

ప్రతిపక్షం నాలుక చివరినుంచి ఆందోళన ప్రకటించడంలోని వాస్తవం ప్రజలకు బాగా తెలుసు. దేశంలోని మహిళల హక్కులను ఇవాళ ప్రతిపక్ష పార్టీ నిలువునా హరించిందనే వాస్తవాన్ని ప్రజానీకం కూడా తెలుసుకుంటారు.

పూర్వ ప్రధానమంత్రి శ్రీ పి.వి.నరసింహారావు నేతృత్వంలోని ప్రభుత్వం 72వ, 73వ రాజ్యాంగ సవరణల ద్వారా 1992లోనే పంచాయతీలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం ప్రశంసనీయం. అటుపైన 1996లో శ్రీ హెచ్.డి.దేవెగౌడ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించాక 1996 సెప్టెంబరులో 81వ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెడితే కొన్నిపార్టీలు వ్యతిరేకించాయి. దీంతో ఆ బిల్లుపై పరిశీలన కోసం గీతా ముఖర్జీ కమిటీని ఏర్పాటు చేయగా, అది నివేదికను సమర్పించేలోగా 11వ లోక్‌సభ రద్దవడంతో బిల్లుకు కాలం చెల్లింది. మరోసారి 1998లో 84వ రాజ్యాంగ సవరణ బిల్లు తీసుకొస్తే అవే పార్టీలు దాన్ని కూడా వ్యతిరేకించాయి. సభలో బిల్లును ప్రవేశపెట్టే పరిస్థితులు లేకపోగా, 12వ లోక్‌సభ కూడా రద్దవడంతో దానికీ కాలం చెల్లింది. అనంతరం 1999-2003 మధ్య 85వ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టినా అదే పార్టీల నుంచి మళ్లీ వ్యతిరేకత రావడంతో అది వీగిపోయింది.

తదనంతరం 2008 నుంచి 2014 మధ్య ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని ప్రభుత్వం 108వ రాజ్యాంగ సవరణ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టగా అది ఆమోదం పొందినప్పటికీ, లోక్‌సభకు మాత్రం చేరలేదు. అయితే, ఆనాడు తమ పార్టీ దాన్ని వ్యతిరేకించలేదు. ప్రభుత్వానికి మద్దతిచ్చే పార్టీలు కూడా వ్యతిరేకించాయి. ప్రభుత్వ ఆదేశాలమేరకు అధికార కూటమిలోని ఇతర పార్టీలు ఆ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టకుండా అడ్డుకున్నాయన్నది దీన్నిబట్టి స్పష్టమవుతోంది.

## 2023లో వ్యతిరేకించాయి

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2024లో ఎన్నికలు వస్తాయని తెలిసి కూడా 2023లో ఎలాంటి జంకూ లేకుండా మహిళా రిజర్వేషన్ బిల్లును తెచ్చారు. అప్పట్లో ఎలాంటి రాజకీయ ఎత్తుగడలు వేసినా దాన్ని నిరోధించే అవకాశం ప్రతిపక్షాలకు లేకుండాపోయింది. ఈ మేరకు కొత్త పార్లమెంట్ సౌధం ప్రారంభోత్సవం చేసిన నాడే, నారీ శక్తి వందన చట్టం ఏకగ్రీవంగా ఆమోదం పొందిన తొలి బిల్లుగా చరిత్రకెక్కింది. అనంతరం దీనికి రాజ్యసభలోనూ ఆమోదం లభించింది. అయితే, దీని అమలును ఇప్పుడు ప్రతిపక్షాలు మరోసారి వ్యతిరేకించాయి. దేశంలోని మహిళలు ఎన్నటికీ దీన్ని క్షమించరు. ఆ మేరకు ఏ ఎన్నికల్లోనైనా ప్రతిపక్ష పార్టీలు మహిళల ఆగ్రహాన్ని ఎదుర్కొనక తప్పదు.

అసలు ఇప్పుడు మార్పు చేయాల్సిన అవసరమేమిటని కొందరు అడుగుతున్నారు. తొలి లోక్‌సభలో 22 మంది, 6వ లోక్‌సభలో 19 మంది, 8వ లోక్‌సభలో 44 మంది, 14వ లోక్‌సభలో 51 మంది, 17వ లోక్‌సభలో రికార్డు స్థాయిలో 78 మంది, 18వ లోక్‌సభకు 75 మంది మహిళలు ఎన్నికయ్యారు. దేశ రాజకీయాల్లో భాగస్వామ్యంపై మహిళల్లో పెరుగుతున్న ఉత్సాహాన్ని ఈ గణాంకాలు ప్రతిబింబిస్తున్నాయి.

మహిళా రిజర్వేషన్లను సాకారం చేయడంలో "మహిళల సారథ్యంలో ప్రగతి" సూత్రం స్ఫూర్తిని ప్రభుత్వం అక్షరాలా పాటించింది. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ తొలి మంత్రిమండలిలో 10 మంది మహిళలు ఉండేవారు. వీరిలో సుష్మా స్వరాజ్ ఢిల్లీకి, శ్రీమతి ఉమా భారతి మధ్యప్రదేశ్‌కు, శ్రీమతి వసుంధర రాజే రాజస్థాన్‌కు (తొలిసారి) ముఖ్యమంత్రులయ్యారు. ఇక ఆనందీబెన్ పటేల్ గుజరాత్ తొలి మహిళా ముఖ్యమంత్రిగా పనిచేశారు. గత 70 ఏళ్లలో ప్రధాన ప్రతిపక్షం ఈ రాష్ట్రాలకు ఎన్నడూ మహిళా ముఖ్యమంత్రిని ఇవ్వలేదు. బీజేపీ ప్రభుత్వం శ్రీమతి ద్రౌపది ముర్మును దేశానికి తొలి గిరిజన మహిళా రాష్ట్రపతిని చేసింది. ఈ నేపథ్యంలో మూడు దశాబ్దాలుగా తిరస్కరణకు గురైన బిల్లును ప్రభుత్వం ఇప్పుడు ముందుకు తెస్తే, గతంలో అడ్డుకున్న పార్టీయే ఈసారి కూడా నిరోధించడం దురదృష్టకరం. దేశవ్యాప్తంగా పంచాయతీలలో ఇప్పటిదాకా సుమారు 14 లక్షల మంది మహిళలు ప్రతినిధులుగా పనిచేశారు. ఈ పరిణామాల మధ్య ఎంతటి వ్యతిరేకత ఎదురైనా మహిళా సాధికారత కోసం, చట్టసభలలో వారి భాగస్వామ్యానికి భరోసా ఇచ్చేందుకు తాము కృషి చేస్తూనే ఉంటాం.



ఇప్పుడు మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించిన ఇదే ప్రతిపక్షం ఆర్టికల్ 370 రద్దు సమయంలోనూ దాన్ని వ్యతిరేకించారు. అలాగే, రామ మందిర నిర్మాణాన్ని, పౌరసత్వ సవరణ చట్టాన్ని, ముమ్మారు తలాక్ రద్దును కూడా వారు వ్యతిరేకించారు. అంతేకాకుండా వస్తుసేవల పన్ను (జీఎస్టీ) ప్రవేశపెట్టడాన్ని కూడా వ్యతిరేకించారు. ఆయుష్మాన్ భారత్ పథకం వద్దన్నారు. కొత్త పార్లమెంట్ భవన నిర్మాణాన్నీ వ్యతిరేకించారు. కేంద్రంలో తొలిసారి మత్స్య, సహకార మంత్రిత్వ శాఖల ఏర్పాటును, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) పదవి ఏర్పాటును వ్యతిరేకించారు. నక్సలిజం నిర్మూలన ప్రయత్నాలు సహా ఉగ్రవాదంపై కఠిన చర్యలను, ఉగ్ర శిబిరాలపై ఆకస్మిక, వైమానిక దాడులను వ్యతిరేకించారు. తాజాగా ఇటీవల ఆపరేషన్ సిందూర్ వ్యతిరేకించిన వీరు, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఏది చేసినా వ్యతిరేకించడమే పనిగా పెట్టుకున్నారు. వాస్తవానికి దేశంలోని మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పన వ్యతిరేకించదగిన అంశం కాకపోయినా, చివరకు ఈ ప్రతిపక్షం దాన్నీ వ్యతిరేకిస్తోంది.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దీన్ని తెస్తున్నారు కాబట్టే, ప్రతిపక్షం దీన్ని అడ్డుకుంటున్నది. మహిళా రిజర్వేషన్ అమలుతో ప్రధానమంత్రిపై వారిలో అభిమానం ఇనుమడిస్తుందనే భయంతోనే ఇలా చేస్తున్నది. ఇప్పటికే మహిళా ఓటర్లు ఆయనకు ఎక్కువగా మద్దతు పలుకుతున్నారని ప్రతిపక్షం భావిస్తున్నది కాబట్టే, ఈ రిజర్వేషన్ బిల్లుకు మోకాలు అడ్డు పెడుతున్నది.

వాస్తవానికి మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్‌పై 2023 ఎన్నికలలో అన్ని పార్టీలూ హామీ ఇచ్చినా, ప్రతిపక్షం నేడు వెనకడుగు వేస్తోంది. ఇలా చేయడం ఇది తొలిసారి కాదు, షా బానో కేసు.. ట్రిపుల్ తలాక్ వంటి అంశాలపై ప్రతిపక్షం వెనక్కి తగ్గింది. అదే తరహాలో మహిళా రిజర్వేషన్ ప్రతిపాదించిన ప్రతిసారీ ప్రతిపక్షం వెనకడుగు వేస్తున్నది.

సభలో ఈబిల్లుపై ఓటింగ్ సందర్భంగా సభ్యులందరూ అంతరాత్మ ప్రబోధానికి అనుగుణంగా ఓటు వేయాలని మా నాయకుడు కోరారు కానీ, ఇక్కడ "ఆత్మ" అన్నదే కనిపించనపుడు "అంతరాత్మ" ఎక్కడి నుంచి వస్తుంది. ఇదంతా విచక్షణ రహిత రాజకీయాలను ప్రతిబింబిస్తున్నది. ఎన్నికల వేళ ప్రతిపక్ష నాయకులు దేశంలో ఎక్కడికెళ్లినా మహిళల ఆగ్రహాన్ని చవిచూడక తప్పదు.

## నితిన్ నబీన్ తో మాధవ్ భేటీ

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ నిర్వహించిన బస్సు యాత్రకు సంబంధించిన బుక్ ఆల్బన్‌ను ఆవిష్కరించారు. ఢిల్లీలో జరిగిన ప్రత్యేక సమావేశంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, భాజపా సంఘటనా ప్రధాన కార్యదర్శి సంతోష్‌జీ, పార్టీ సంఘటనా జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి శివప్రకాష్‌జీ, రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్‌జీ, ప్రధాన కార్యదర్శులు రమేష్ నాయుడు, దయాకర్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగలి గోపి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన బస్సు యాత్ర గురించి తెలిసిందే. రాష్ట్రంలో చేపట్టిన కార్యక్రమాలపై అభినందనలు తెలియజేయగా అందుకు మాధవ్ కూడా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ భేటీలో రాష్ట్రం లోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ సంస్థాగత బలోపేతం, కార్యకర్తలతో సమన్వయం, రాబోయే కార్య క్రమాల అమలు వంటి అంశాలు ప్రధానంగా చర్చించారు.



# చట్టసభల్లో మహిళలకు ద్రోహం చేసిన కాంగ్రెస్, మిత్రపక్షాలు




సముచిత గౌరవం దక్కడంతో పాటు దేశంలో మరింత అభివృద్ధి జరుగుతుందన్న ఉద్దేశంతో ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్నామని ఆయన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ ఎంతో చిత్తశుద్ధితో 2029 నాటికి మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలనే బృహత్తర లక్ష్యంతో సవరణ బిల్లును తీసుకువస్తే, దానికి బేషరతుగా మద్దతు ఇవ్వాల్సిన ప్రతిపక్షాలు కుట్రపూరితంగా వ్యవహరించి ఆ బిల్లును ఓడించాయని ఆయన దుయ్యబట్టారు. రాజ్యాంగ సవరణకు కావాల్సిన మూడింట రెండొంతుల (2/3) మెజారిటీ నిబంధనను ఆసరాగా చేసుకుని బిల్లును వీగిపోయేలా చేయడం క్షమించరాని నేరమని స్పష్టం చేశారు.

## అమరావతి, నిడదవోలు, తమిళనాడులో సీఎం చంద్రబాబు

### అమరావతి, నిడదవోలులో :

చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే అత్యంత కీలకమైన మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులను పార్లమెంట్‌లో అడ్డుకున్న కాంగ్రెస్, దాని మిత్రపక్షాల తీరుపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ బిల్లులు చట్టసభల్లో వీగిపోవడం భారతదేశ చరిత్రలో ఒక 'చీకటి రోజు' (బ్లాక్ డే) అని ఆయన అభివర్ణించారు. ఇది ముమ్మాటికీ జాతి విద్రోహమేనని, మహిళలపట్ల ప్రతిపక్షాలకు ఉన్న అహంకారానికి, నిర్లక్ష్యానికి ఇది నిలువుటద్దమని ఆయన మండిపడ్డారు. అమరావతిలో మీడియాతో, నిడదవోలులో నిరసన ప్రదర్శనలో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చెన్నైలో పర్యటించిన సందర్భాల్లో ఆయన మాట్లాడారు. దేశాభివృద్ధికి, మహిళా సాధికారతకు అడ్డుపడుతున్న దుష్ట శక్తులకు రాబోయే ఎన్నికల్లో డిపాజిట్లు గల్లంతుచేసి తగిన బుద్ధిచెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

### మహిళల ఆత్మగౌరవంపై దాడి..

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ఎల్లప్పుడూ మహిళలను పూజించేవని, ఎక్కడైతే మహిళలు గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారన్నది మన విశ్వాసమని చంద్రబాబు గుర్తుచేశారు. కానీ, దానికి పూర్తి భిన్నంగా కాంగ్రెస్, డీఎంకే వంటి పార్టీలు చట్టసభల్లో మహిళలకు సముచిత స్థానం దక్కకుండా దారుణమైన ద్రోహం చేశాయని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఈరోజు దేశవ్యాప్తంగా పంచాయతీల్లో 50 శాతం, విద్యా, ఉద్యోగ రంగాల్లో 33 శాతం రిజర్వేషన్లతో మహిళలు తమ సత్తా చాటుతున్నారని, ఎక్కడ ఉన్నా వారు సమర్థవంతంగా పనిచేస్తున్నారని కొనియాడారు. అలాంటి మహిళలు చట్టసభల్లోకివస్తే వారికి

**ఆడబిడ్డలు పైకి రావడం చూడలేక, వారిని కేవలం ఇంటి పనికి, ఇంటికే పరిమితం చేయాలన్న విపక్షాల పురుషాధిక్య, అహంకారపూరిత ఆలోచనా విధానాన్ని మహిళా లోకం తిప్పికొట్టాలి. ఇది కేవలం ఆరంభం మాత్రమే ఈ పోరాటాన్ని దేశవ్యాప్తంగా ప్రతి ఇంటికీ తీసుకువెళ్తాం. అప్పుడే మహిళలకు నిజమైన న్యాయం జరుగుతుంది.**

### దక్షిణాదికి నష్టం అనేది పచ్చి అబద్ధం.

డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులవల్ల దక్షిణాది రాష్ట్రాలకు, చిన్న రాష్ట్రాలకు తీవ్ర నష్టం జరుగుతుందని ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారాన్ని చంద్రబాబు నాయుడు తీవ్రంగా ఖండించారు. ఇదంతా కేవలం బిల్లును అడ్డుకోవడానికి వారు ఆడుతున్న నాటకమని, వారు చెబుతున్నవన్నీ కుంటి సాకులేనని కొట్టిపారేశారు. బిల్లుపై పార్లమెంట్‌లో జరిగిన చర్చ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా స్వయంగా సభాముఖంగా స్పష్టమైన హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగకుండా, ఈశాన్య రాష్ట్రాలకుసైతం నష్టం వాటిల్లనంత పకడ్బందీగా, ప్రస్తుతంఉన్న సీట్లను అన్ని రాష్ట్రాల్లోనూ ఒకే నిష్పత్తిలో (యూనిఫామ్‌గా) 50 శాతం మేర పెంచుతామని కేంద్రం ప్రకటించిందన్నారు. "ఉత్తరప్రదేశ్‌లో 50 శాతం పెంచితే, ఆంధ్రప్రదేశ్‌లో కూడా 50 శాతం సీట్లు పెంచుతాము" అని స్పష్టమైన ప్రకటన ఇచ్చి, దానిని చట్టంలోనూ పొందుపరుస్తామని కేంద్రం హామీ ఇచ్చినా విపక్షాలు కేవలం సంకుచిత రాజకీయ అజెండాతో నే

బిల్లును అడ్డుకున్నాయని ఆయన ఆరోపించారు.

### తమిళనాడులో

తమిళనాడు భవిష్యత్తు కోసం తాను ప్రత్యేకంగా చెన్నై వచ్చానని చెబుతూ, డీలిమిటేషన్ వల్ల తమిళనాడుకు ఎంత భారీ లాభం చేకూరుతుందో చంద్రబాబు గణాంకాలతో సహా వివరించారు. ప్రస్తుతమున్న ఫార్ములా ప్రకారం జనాభా ప్రాతిపదికన మాత్రమే చూస్తే దక్షిణాది రాష్ట్రాలు వెనుకబడే ప్రమాదం ఉందని, ఆర్థిక సంస్కరణల వల్లే దక్షిణాది రాష్ట్రాలు తలసరి ఆదాయంలో ముందంజలో ఉన్నాయని విశ్లేషించారు. అయితే నూతన డీలిమిటేషన్ బిల్లులో దక్షిణాది రాష్ట్రాలు ఏమాత్రం నష్టపోకుండా సమతుల్యమైన విధానాన్ని కేంద్రం తీసుకువస్తోందన్నారు. దీని ద్వారా తమిళనాడులోని పార్లమెంట్ సీట్లు 39 నుంచి 59కి పెరిగే అవకాశం ఉందని, అలాగే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోనూ పార్లమెంట్ సీట్లు పెరుగుతాయే తప్ప తగ్గే ప్రసక్తే లేదని ఆయన కుండబద్దలు కొట్టారు. తాను కూడా ద్రవిడ వ్యక్తినేనని, దక్షిణాది అభివృద్ధి పట్ల తనకు ప్రత్యేక శ్రద్ధ, ముందుచూపు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.

### మూడు దశాబ్దాల పోరాటం.. మహిళలను ఇంటికే పరిమితం చేసే కుట్ర

మహిళా రిజర్వేషన్ల సాధన కోసం తెలుగుదేశం పార్టీ గత మూడు దశాబ్దాలుగా అలుపెరగని పోరాటం చేస్తోందని చంద్రబాబు నాయుడు తెలిపారు. 2017లో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ప్రత్యేకంగా చట్టంచేసి, తీర్మానాన్ని ఆమోదించి కేంద్రానికి పంపామని ఆయన గుర్తుచేశారు. ఒకప్పుడు దశాబ్దాల పాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కనీసం ఈ బిల్లును అసెంబ్లీలో కూడా ప్రవేశపెట్టే సాహసం చేయలేకపోయిందని ఎద్దేవాచేశారు. కానీ నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం ఈ బిల్లును పార్లమెంట్ ముందుకు తీసుకువచ్చి మహిళా సాధికారతపట్ల తమ అంకితభావాన్ని నిరూపించుకుందని ప్రశంసించారు. ఆడబిడ్డలు పైకి రావడం చూడలేక, వారిని కేవలం ఇంటి పనికి, ఇంటికే పరిమితం చేయాలన్న విపక్షాల పురుషాధిక్య, అహంకారపూరిత ఆలోచనా విధానాన్ని



మహిళాలోకం అంతా ఏకమై తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని, ఎన్డీయే కూటమి పక్షాలైన జనసేన, బీజేపీలతో కలిసి ఈ పోరాటాన్ని దేశవ్యాప్తంగా ప్రతి ఇంటికీ తీసుకువెళ్తామని, అప్పుడే మహిళలకు నిజమైన న్యాయం జరుగుతుందని ఆయన ఉద్ఘాటించారు.

### డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే మేలు

ఇదే క్రమంలో చెన్నై నగర దుస్థితిపై చంద్రబాబు తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. ఎంతో మంది మేధావులు, ఏపీజే అబ్దుల్ కలాం, ఎంఎస్ స్వామినాథన్, అన్నాదురై వంటి మహానుభావులు పుట్టిన నేల, గొప్ప చరిత్ర కలిగిన చెన్నై నగరంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని, తన వివాహం కూడా ఇక్కడే జరిగిందని ఆయన ఆత్మీయంగా గుర్తుచేసుకున్నారు. ఒకప్పుడు ఐటీ, సినీ పరిశ్రమ, ఉద్యోగ అవకాశాల్లో దేశంలోనే అగ్రగామిగా ఉన్న చెన్నై, నేడు అభివృద్ధిలో బాగా వెనుకబడిపోయిందని, బెంగళూరు, హైదరాబాద్ నగరాలు వేగంగా ముందుకు దూసుకువెళ్తున్నాయని ఆయన ఆవేదన చెందారు. లా అండ్ ఆర్డర్ పరిస్థితి పూర్తిగా క్షీణించిందని, మహిళలపై నేరాలు ఏకంగా 59 శాతం పెరిగాయని మండిపడ్డారు. కస్టోడియల్ డెత్‌లు, నకిలీ మద్యం మరణాలు ప్రజల ప్రాణాలకు నిత్య ముప్పుగా మారాయని ధ్వజమెత్తారు.

కేంద్రం నుంచి సమృద్ధిగా నిధులు వస్తున్నప్పటికీ చెన్నైలో మౌలిక సదుపాయాలు మెరుగుపడలేదని, 1995 నాటి రోడ్లే నేటికీ ఉన్నాయని, చిన్నపాటి వర్షానికే నగర డ్రైనేజీ వ్యవస్థ కుప్పకూలి రోడ్లు మునిగిపోతున్నాయని ఆయన విమర్శించారు. కేవలం సంకుచిత రాజకీయ కారణాలతో ముందుచూపున్న ప్రధాని మోదీకి వ్యతిరేకంగా వెళ్లడం వల్ల రాష్ట్రానికే తీవ్ర నష్టమని ఆయన హితవు పలికారు. ఆంధ్రప్రదేశ్‌లో విజయవంతంగా కొనసాగుతున్నట్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సరైన సమన్వయంతో పనిచేసే 'డబుల్ ఇంజిన్ సర్కార్' ఉంటేనే రాష్ట్రాభివృద్ధి వేగంగా జరుగుతుందని స్పష్టం చేశారు. చెన్నై సెంట్రల్ రైల్వే స్టేషన్‌కు ఎంజీఆర్ పేరు పెట్టింది, దేశ దశను మార్చే హైస్పీడ్ రైలు ప్రాజెక్టులు మంజూరు చేసింది ఎన్డీయే ప్రభుత్వమేనని ఆయన గుర్తుచేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమిళ ప్రజలు, ముఖ్యంగా మహిళలు అత్యంత జాగ్రత్తగా ఆలోచించి ప్రకాశవంతమైన భవిష్యత్ కోసం ఎన్డీయే కూటమికి ఓటు వేయాలని, మహిళా ద్రోహులకు తగిన బుద్ధి చెప్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, కింజరాపు రామ్మోహన్ నాయుడు, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, బీజేపీ సీనియర్ నేత జీవీఎల్ నరసింహారావు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

★★★

# మహిళా సాధికారతపై కాంగ్రెస్, ఇండీ కూటమిల కుట్ర



## భాజపా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ విమర్శ

చారిత్రాత్మక నేపథ్యంలో, ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత అమలుకు నోచుకోబోతున్న ఈ మహిళా బిల్లును అడ్డుకోవడమే కాకుండా, కాంగ్రెస్, ఇండీ కూటమి నాయకులు సభలో ఈ బిల్లు విఫలమైందని సంబరాలు చేసుకోవడం అత్యంత దారుణమైన, సిగ్గుచేటు చర్య. మహిళా సాధికారతను అడ్డుకుని తామేదో గొప్ప కార్యం చేశామని, ఘనకార్యం సాధించామని వారు భావిస్తుండవచ్చు. కానీ, ఈరోజు మహిళల పట్ల వారు ఏ విధంగా వ్యవహరించారు, వారి హక్కులను ఏ విధంగా కాలరాశారు అనే విషయాన్ని యావత్ మహిళా సమాజం అసహ్యించుకుంటోంది. ఈ నయవంచనకు, ఈ ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యకు కాంగ్రెస్ పార్టీ రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.

### 131వ రాజ్యాంగ సవరణ ఆవశ్యకత - నరేంద్ర మోదీ గారి చిత్తశుద్ధి

చట్టసభల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలనేది పాతికేళ్ల నాటికల. 25 శాతం పైగా కనీస ప్రాతినిధ్యం కూడా లేని కారణంగా, చట్టసభల్లో వారికి 33 శాతం రిజర్వేషన్ తీసుకురావాలని ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ 25 సంవత్సరాల కలను నెరవేర్చే దిశగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు 2023లో 'నారీ శక్తి వందన్ అధినియం' (మహిళా రిజర్వేషన్ బిల్లు)ను అత్యంత ప్రతిష్టాత్మకంగా పార్లమెంటులో ప్రవేశపెట్టారు. పూర్తి స్థాయిలో దాన్ని రాజ్యసభలో, లోక్ సభలో 99 శాతం పైగా సభ్యుల మద్దతుతో ఆమోదించి ముందుకు తీసుకెళ్లడం దేశ చరిత్రలో ఒక సువర్ణాధ్యాయం.

అయితే, 2023లో ఆమోదించబడిన ఆ చట్టంలో ఒక నిబంధన ఉంది. తదుపరి జనగణన (సెన్సస్), నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) పూర్తయిన తర్వాతే ఈ రిజర్వేషన్లు అమలు అవుతాయి అనేది ఆ నిబంధన సారాంశం. కానీ, దీనివల్ల మహిళలకు రిజర్వేషన్ల ఫలాలు అందడం మరింత ఆలస్యం అవుతుందనే ఆందోళనతో, వీలైనంత త్వరగా అనగా రాబోయే ఎన్నికల నాటికే దీనిని అమలు చేయాలనే సదుద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం 131వ రాజ్యాంగ సవరణను ప్రవేశపెట్టాలని నిర్ణయించి ముందుకు వెళ్ళింది. ఈ సవరణ ద్వారా డీలిమిటేషన్ ప్రక్రియను వేగవంతం చేసి, చట్టసభల్లో సీట్ల సంఖ్యను పెంచి, తద్వారా మహిళలకు ఆ 33 శాతం రిజర్వేషన్లను తక్షణమే కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యం.

### ప్రతిపక్షాల అబద్ధపు ప్రచారం

మహిళలకు సభలో 33 (1/3వ) శాతం సీట్లు కేటాయించాలంటే, ప్రస్తుతం ఉన్న సీట్ల సంఖ్య సరిపోదు. ఇతర వర్గాలకు (ఎస్సీ, ఎస్టీ లేదా జనరల్) అన్యాయం జరగకుండా ఉండాలంటే తప్పనిసరిగా సభలో మొత్తం సీట్లను పెంచాల్సిన అవసరం ఉంటుంది. మరి మహిళలకి సీట్లు ఎక్కడినుంచి వస్తాయి? కనుక ఆ మేరకు సీట్లు పెంచే అవకాశం డీలిమిటేషన్ ద్వారానే సాధ్యమ

**సమాజంలో జనాభాలో సరిసమానంగా, సగభాగంగా ఉన్న మహిళలు నేడు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా, ఇంకా చెప్పాలంటే ఒక అడుగు ముందుకేసి దూసుకుపోతున్నారు. విద్యా, వైద్య, క్రీడా, వ్యాపార, అంతరిక్ష రంగాల్లో సైతం తమదైన ముద్ర వేస్తున్న మహిళలకు, దేశ భవిష్యత్తును నిర్దేశించే చట్టసభల్లో మాత్రం సరైన ప్రాతినిధ్యం లభించడం లేదు. ఈ చారిత్రక తప్పును సరిదిద్ది, మహిళలకు నిర్ణయాత్మక అధికారాల్లో భాగస్వామ్యం కల్పించాలనే సదుద్దేశ్యంతో తీసుకువచ్చిన ప్రతిష్టాత్మకమైన మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్, ఇండీ కూటమి కుట్రపూరితంగా అడ్డుకోవడం భారత ప్రజాస్వామ్య చరిత్రలోనే ఒక చీకటి రోజుగా మిగిలిపోతుంది. ఇది కేవలం ఒక రాజకీయ ఎత్తుగడ మాత్రమే కాదు, దేశంలోని కోట్లాది మంది మహిళల పట్ల వారు చేసిన దగా, మోసం, నయవంచన అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.**

వుతుంది. కాబట్టి దేశవ్యాప్తంగా ఒకే రకమైన సీట్లు పెంపకాన్ని అమలు చేయాలని కేంద్రం నిర్ణయించింది.

కానీ, కాంగ్రెస్, ఇండీ కూటమి దీనిపై ఒక అత్యంత విషపూరితమైన, అబద్ధపు ప్రచారానికి తెరలేపాయి. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని, ఉత్తర, దక్షిణ భారతదేశాల మధ్య ఒక కృత్రిమ అంతరాన్ని సృష్టించేందుకు తమిళనాడు సీఎం స్టాలిన్, కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ప్రయత్నించారు. దీనికి ప్రభుత్వం సభాముఖంగా పూర్తిస్థాయిలో స్పష్టమైన సమాధానం చెప్పింది. డీలిమిటేషన్ లో రాష్ట్రాల ప్రాతినిధ్యం దెబ్బతినకుండా ఉండేందుకు "ప్రోరేటా బేసిస్" విధానాన్ని పాటిస్తామని, అంటే ప్రస్తుతం సభలో రాష్ట్రాలకి ఎంతశాతం వాటా ఉందో, సీట్లు పెరిగిన తర్వాత కూడా అదే శాతాన్ని కొనసాగించే విధంగా, అవసరమైతే కొంచెం పెంచే దిశగానే ఈ డీలిమిటేషన్ బిల్ తీసుకురావడం జరిగింది. దీన్ని బట్టి మనం అడగాల్సిన ప్రశ్న ఒకటే – మహిళలకి రిజర్వేషన్ తీసుకురావాలంటే ఆ మేరకు సీట్లు పెంచాల్సిన అవసరం ఉందా లేదా? ఆ విధంగా పెంచే ప్రయత్నం చేస్తుంటే, ఈ డీలిమిటేషన్ బిల్లును ఒక కుంటి సాకుగా చూపి, సాంకేతిక అంశాలను అడ్డం పెట్టుకుని మహిళలని దగా చేయడం నయవంచన కాక మరేమిటి?

## మహిళా రిజర్వేషన్లకు బద్ధ శత్రువు

చరిత్ర పుటలను ఒకసారి తిరగేసి చూస్తే, మహిళా బిల్లును అడ్డుకోవడం కాంగ్రెస్ పార్టీకి ఇది తొలిసారేమీ కాదు.

1996 లో హెచ్.డి. దేవెగౌడ గారి నేతృత్వంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం ఈ బిల్లును అమలు చేయడానికి ప్రయత్నించినప్పుడు, ఆ ప్రభుత్వాన్ని కిందకి దింపేంత వరకు కాంగ్రెస్ ఊరుకోలేదు. ఆ తర్వాత ఐ.కె. గుజ్రాల్ ప్రభుత్వం వచ్చినప్పటికీ, కాంగ్రెస్ మద్దతు లేకపోవడంతో వారు కూడా ఈ బిల్లును అమలు చేయలేకపోయారు. తదనంతరం, శ్రీ అటల్ బిహారీ వాజపేయి గారి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం 1998, 1999, 2001, 2002 సంవత్సరాల్లో ఏకంగా నాలుగు సార్లు పూర్తి చిత్తశుద్ధితో ఈ బిల్లును సభ ముందుకు తీసుకొస్తే, ప్రతిసారీ కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు సభలో ఆటంకాలు సృష్టించి ఈ బిల్లు వీగిపోయేటట్టు చేశాయి. మహిళల ప్రాతినిధ్యానికి ఆనాడే తూట్లు పొడిచాయి.

**చరిత్ర పుటలను ఒకసారి తిరగేసి చూస్తే, మహిళా బిల్లును అడ్డుకోవడం కాంగ్రెస్ పార్టీకి ఇది తొలి సారేమీ కాదు.**

ఇక 2010లో యూపీఏ హయాంలో, మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో తీవ్ర ఒత్తిళ్ల నడుమ మరొకసారి ఈ మహిళా బిల్లు తెరపైకి వచ్చింది. ఆరోజు రాజ్యసభలో దాన్ని ఆమోదింపజేసుకున్నప్పటికీ, వ్యూహాత్మకంగా లోక్‌సభలో అది ఎప్పటికీ చర్చకు రాకుండా, ఆమోదం పొందకుండా కాంగ్రెస్ పార్టీ తనదైన శైలిలో చీకటి కుట్ర పన్నింది.

ఈపరిణామాలన్నీ గమనిస్తే, కాంగ్రెస్ పార్టీ మొదటినుంచీ మహిళా రిజర్వేషన్లకు వ్యతిరేకమనే వాస్తవం తేటతెల్లమవుతోంది. కనుకనే 2023లో ప్రధాని మోదీ గారు ఈ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు బహిరంగంగా వ్యతిరేకించలేక అయిష్టంగానే అంగీకరించి, ఇప్పుడు మళ్ళీ దీన్ని ఏవిధంగా తూట్లుపొడవాలి, దీన్ని అమలు కాకుండా ఎలా చూడాలి, ఇది ఎప్పటికీ వెలుగు చూడకుండా ఎలా అడ్డుకోవాలి అని పెద్దఎత్తున కుట్ర చేసి సవరణ బిల్లును ఓడించారు.

## భవిష్యత్ కార్యాచరణ, ప్రజా ఉద్యమం

2023లో బిల్లును సమర్థిస్తున్నట్లు నటించి, ఇప్పుడు దాన్ని వీగిపోయే విధంగా చేసి, ఈ మహిళా రిజర్వేషన్లు 2034 లేదా 2037 వరకు అసలు అమలు కాకుండా చూడాలనే ఒకనీచమైన కుట్రతో కాంగ్రెస్ చేసిన ఈ దాష్టీకాన్ని ఎన్డీఏ పక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో, దేశవ్యాప్తంగా ఉండే కోట్లాది మంది మహిళలని నయవంచన చేయాలన్న లక్ష్యంతో వారు ఈ బిల్లుని వీగిపోయే ప్రయత్నం చేశారు. కానీ, వారి దుర్మార్గపు ఆలోచనలు ఇక సాగవు. ఈరోజు యావత్ దేశం మహిళల పక్షాన నిలబడుతోంది.

ఇవాళ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వం ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. సోనియా గాంధీ సమాధానం చెప్పాలి, ప్రియాంక గాంధీ సమాధానం చెప్పాలి, అలాగే మహిళా ముఖ్యమంత్రిగా ఉన్న మమతా బెనర్జీ కూడా ఈ నయవంచనపై సమాధానం చెప్పాలి. మహిళాలోకం ఈ అన్యాయాన్ని చూస్తూ మౌనంగా ఊరుకోదు అని గట్టిగా హెచ్చరిస్తున్నాం. ఇవాళ నారీ శక్తి పైన మీరు చేసిన ఈ దాష్టీకానికి వ్యతిరేకంగా, ఈ దేశ ప్రగతి చక్రాలను వెనక్కి లాగే మీలాంటి అరాచక శక్తుల పైన తప్పనిసరిగా ఎన్డీఏ కూటమి పార్టీలన్నీ కలిసికట్టుగా, పెద్దఎత్తున దేశవ్యాప్త ఉద్యమం నిర్మిస్తామని హెచ్చరిస్తున్నాం.

మీ నిజస్వరూపం, మీ మహిళా వ్యతిరేక వైఖరి ఇవాళ దేశ ప్రజల ముందు బహిర్గతమైంది. ఈ వాస్తవాన్ని ప్రతి గడపకూ తీసుకువెళ్లేలా పార్టీ ఆధ్వర్యంలో, ఎన్డీఏ ప్రభుత్వం ఆధ్వర్యంలో అనేక చోట్ల భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టబోతున్నాం. మహిళల ఆగ్రహజ్వాలల్లో కూలిపోయే పరిస్థితి తప్పక ఏర్పడుతుందని కాంగ్రెస్, ఇండీ అలయన్స్, కమ్యూనిస్ట్ పార్టీలన్నిటికీ స్పష్టమైన హెచ్చరికలు జారీ చేస్తున్నాం. మహిళా బిల్లును రాకుండా అడ్డుకున్నందుకు ఈ ప్రతిపక్ష పార్టీల న్నీ తక్షణమే దేశ ప్రజలకు, ముఖ్యంగా మహిళా లోకానికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలి. రాజకీయ స్వార్థం కోసం మహిళల భవిష్యత్తును బలితీసుకున్న ఈ చర్యను మేము తీవ్రంగా నిరసిస్తున్నాం. ఈ మహిళా వ్యతిరేక కుట్రలకు దీటుగా అతిత్వరలోనే దేశవ్యాప్తంగా కార్యాచరణను ప్రకటించి, మహిళలకు వారి రాజ్యాంగ బద్ధమైన 33 శాతం రిజర్వేషన్ హక్కును చట్ట సభల్లో సాధించి తీరేంత వరకు మా నిరంతర ధర్మ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని ఈ సందర్భంగా విస్పష్టంగా తెలియజేస్తున్నాను.

★★★

# మహిళల కలల్ని అణచివేసిన ప్రతిపక్షాలు






**వై. సత్యకుమార్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి**


'ఈ దేశంలో మహిళల కలలను ప్రతిపక్షాలు నిర్దాక్షిణ్యంగా అణచివేశాయి' అని జాతిని ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ చెప్పిన మాటల్లో ఎంతో ఆవేదన కనిపిస్తోంది. ఎంతో ఆలోచించిన తర్వాతనే కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లోనే మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ కల్పించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించింది.

ఇప్పుడున్న సీట్లలో రిజర్వేషన్ కల్పించడం వల్ల చాలామంది పురుష అభ్యర్థులు సీట్లు కోల్పోతారు కనుక సీట్లసంఖ్య పెంచాలని నిర్ణయించారు. అదికూడా జనాభా ప్రాతిపదికన చేస్తే... జనాభాను అదుపులో ఉంచిన రాష్ట్రాలు నష్టపోతాయి కాబట్టి అన్ని రాష్ట్రాలకూ ఒకేశాతం సీట్లు పెంచాలని భావించారు. నియోజకవర్గాల పునర్విభజనకు డీలిమిటేషన్ కమిషన్‌వేస్తే అది కూడా వెంటనే తన పని ప్రారంభించేందుకు ఆస్కారం కలుగుతుందని అనుకున్నారు.

సాధారణంగా డీలిమిటేషన్ కమిషన్ దేశమంతటా నియోజకవర్గాల పునర్విభజన చేయాలంటే కనీసం అయిదారేళ్లు పడుతుంది. అన్ని రాష్ట్రాల్లో, కేంద్రపాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాల సరిహద్దుల్ని మార్చడం అంత సులభం కాదు. వివరంగా మ్యాపింగ్, వివిధ రాష్ట్రాల్లో పర్యటించి ప్రజాసభలను నిర్వహించడం, రాజకీయ పార్టీల, అభ్యర్థుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకో వడం, భద్రతాపరమైన, న్యాయపరమైన, ప్రాంతీయ ఆందోళనలను పట్టించుకో వడం అనేది సుదీర్ఘమైన ప్రక్రియ. దీనిని వేగవంతంచేసి రెండున్నర, మూడేళ్లలో పూర్తి చేస్తే కానీ 2029లో మహిళలకు రిజర్వుడు-స్థానాలు కేటాయించడం సాధ్యం కాదు. అందుకే, మోదీ ఆగమేఘాలపై ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశారు. ఇది దేశవ్యాప్తంగా మహిళల్లో ఆశలు రేకెత్తించింది. కానీ ప్రతిపక్షాలు సంకుచితంగా ఆలోచించి ఈ ఆశల్ని అడియాశలు చేశాయి. విషయం కేవలం మహిళల ప్రాతినిధ్యానికి సంబంధించింది మాత్రమే కాదు, లింగపరమైన న్యాయం, సమాఖ్య స్ఫూర్తిని పాటించడం, వాస్తవాలకు అనుగుణంగా ప్రజాస్వామ్య సంస్థల నిర్మాణాన్ని పటిష్ఠం చేయడం ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ పరిస్థితుల్లో మహిళా రిజర్వేషన్ అమలుమరెంత ఆలస్యం అవుతుందో తెలియదు. 2023లో నారీశక్తి వందన్ అధినియమ్ పేరిట ఆమోదించిన 106వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారమే వెళితే జాతీయ జనగణన, నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే మహిళా రిజర్వేషన్ చేయాల్సి ఉంటుంది. అంటే 2029లో మహిళలకు రిజర్వేషన్ లభించడం సాధ్యపడదు. ప్రభుత్వం ముందడుగు వేయాలంటే ప్రతిపక్షాలు ఏదో ఒక కారణంతో మోకాలు అడ్డుపెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయి. దీనివల్ల మహిళలకు 33శాతం రిజర్వేషన్‌కు రాజ్యాంగం హామీ ఇచ్చినప్పటికీ అది కాగితాలకే పరిమితం కావాల్సిన దయనీయస్థితి ఏర్పడింది.

నిజానికి 131వ సవరణకు సంబంధించిన సంస్కరణల్లో భాగంగా లోక్‌సభ స్థానాలను సుమారు 850కి పెంచాలనే ప్రతిపాదన ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నది. అమెరికాలో 33 కోట్ల జనాభాకు 435 మంది, బ్రిటన్‌లో 6.8 కోట్ల మందికి 650 మంది, జర్మనీలో 8.4 కోట్ల మందికి 630 మంది, ఫ్రాన్స్‌లో 6.8 కోట్ల మందికి 577 మంది ప్రతినిధులు ఉన్నారు. పాకిస్థాన్‌లో కూడా 24 కోట్ల మంది జనాభాకు నేషనల్ అసెంబ్లీలో 336 మంది ప్రతినిధులు ఉన్నారు. అలాంటప్పుడు 140 కోట్ల మందికి పైగా జనాభా ఉన్న భారతదేశంలో ఎంతమంది ప్రజాప్రతినిధులుండాలి? ప్రతి దేశంలోనూ ఒక ప్రజాప్రతినిధి ప్రాతినిధ్యం వహించే జనాభా లక్ష నుంచి 8 లక్షల లోపే ఉంటుంది. కానీ మన దేశంలో మాత్రం ఒక ప్రజాప్రతినిధి దాదాపు 25 లక్షల మందికి ప్రాతినిధ్యం వహించాల్సి ఉంటుంది. ఈ ప్రతినిధి వారికి న్యాయం చేయగలరా? 1952లో జరిగిన మొదటి లోక్‌సభ ఎన్నికల సమయంలో, దేశంలో ప్రతి ఎంపీ సుమారు 7 లక్షల మంది పౌరులకు ప్రాతినిధ్యం వహించేవారు. ఇప్పుడు దాదాపు మూడున్నర రెట్ల మందికి ప్రాతినిధ్యం వహించవలసి ఉంటుంది.

ఈ సంస్కరణ నిలిచిపోవడం వల్ల సమాఖ్య వ్యవస్థపైకూడా ప్రభావం పడుతుంది. ప్రస్తుత రాష్ట్రాల మధ్య సీట్ల కేటాయింపు 1971 జనాభా లెక్క

ల ఆధారంగా జరుగుతోంది. జనాభా నియంత్రణను ప్రోత్సహించడానికి ఈ పద్ధతిని అప్పట్లో తెచ్చారు. అయితే, ఇది ఉత్తర--దక్షిణ రాష్ట్రాల మధ్య ఉద్రిక్తతలకు దారితీసింది. తాజా జనాభా లెక్కల ప్రకారం.. పునర్విభజన జరిగితే, జనాభా పెరుగుదల తక్కువగా ఉన్న దక్షిణాది రాష్ట్రాలు తమ ప్రాతినిధ్యాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. ప్రతిపాదిత సవరణ ప్రకారం.. మొత్తం సీట్లను పెంచి, అన్ని రాష్ట్రాలకు దామాషా పద్ధతిలో సీట్లు పెంచడం ద్వారా ఈ సమస్యను పరిష్కరించాలని భావించారు. దీనిప్రకారం ఏపీలో అసెంబ్లీ సీట్లు 175 నుంచి 265కు, లోక్‌సభ సీట్లు 25 నుంచి 38కి పెరుగుతాయి. అదే తెలంగాణలో అసెంబ్లీ సీట్లు 119 నుంచి 178కి పెరుగుతాయి. నిజానికి 2014లో కాంగ్రెస్ అడ్డగోలుగా చేసిన ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం, ఏపీ అసెంబ్లీ సీట్లు 225, తెలంగాణ అసెంబ్లీ సీట్లు 153 స్థానాలకు పెరుగుతాయి. ఈ చట్టంలో లోక్‌సభ సీట్ల ఊసే లేదు. మరి ఇప్పుడు రాజ్యాంగ సవరణకు మోకాలడ్డడం ద్వారా ఏపీ, తెలంగాణలకు ఎంతనష్టం జరిగిందో అర్థమవుతోందా?

ఈ మొత్తం ఘట్టంలో నియోజకవర్గాల పునర్విభజన కమిషన్ పాత్ర ఎంతో కీలకం. ఎన్నికల సరిహద్దులను మార్చడం రాజకీయ పోటీని నేరుగా ప్రభావితం చేసే సున్నితమైన అంశం. గతంలో రాజకీయ ప్రయోజనాలకోసం సరిహద్దులను మార్చారనే ఆరోపణలు ఉన్నాయి. 131వ సవరణ ద్వారా ఈ కమిషన్‌కు రాజ్యాంగపరమైన రక్షణలు కల్పించి, మరింత పారదర్శకత తీసుకురావాలని ప్రభుత్వం భావించింది.



రాజకీయంగా చూస్తే, ఈ బిల్లును ఆమోదించలేక పోవడం నరేంద్రమోదీ ప్రభుత్వ వైఫల్యం కానే కాదు. ప్రతిపక్షాలన్నీ కలిసికట్టుగా మహిళా సాధికారతకు కల్పించిన ఆటంకం. 2023లో రిజర్వేషన్లకు మద్దతు ఇచ్చిన ప్రతిపక్షమే, ఇప్పుడు ప్రభుత్వం వాటిని ఆచరణ రూపంలోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నించేసరికి కుంటిసాకులు చెబుతూ అడ్డుకోవడం దారుణం. కాంగ్రెస్ నేతలతో పాటు ఇండియా కూటమిలో ఉన్న పలు పార్టీల నేతలు గతంలో మహిళలకు రిజర్వేషన్ కల్పించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన సందర్భాలున్నాయి. యూపీఏ హయాంలో సమాజ్‌వాది పార్టీ, రాష్ట్రీయ జనతాదళ్ సభలో బిల్లును తీవ్రంగా వ్యతిరేకించగా, సమాజ్‌వాది పార్టీ ఎంపీ ఒకరు రాజ్యసభలో న్యాయశాఖ మంత్రి చేతిలో నుంచి బిల్లు లాక్కుని చించేశారు. పైకి కాంగ్రెస్ పార్టీ మహిళలపై కపట సానుభూతి ప్రకటిస్తూనే ప్రతిసారీ ఆ బిల్లు గట్టెక్కకుండా శల్యసారథ్యం చేసింది. ఈసారి కూడా కాంగ్రెస్ అదే పనిచేసింది.




కానీ, మోదీ ఏపనిచేసినా నిజాయితీగా, నిర్భయం గా చేస్తారు. మహిళల ఓట్ల కోసం బూటకపు సానుభూతిని ప్రకటించాల్సిన అవసరం మోదీ సర్కార్‌కు లేదు. మహిళలకు రాజకీయ సాధికారిత కల్పించాలన్నదే మోదీ ప్రభుత్వ ఆశయం. 2014లో మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ దేశంలో మహిళల్లో పెద్ద సంఖ్యలో బీజేపీకి ఓటు వేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ మహిళలే కాంగ్రెస్, ప్రతిపక్షాలకు ప్రతి ఎన్నికల్లోనూ గట్టి బుద్ధి చెప్పడం ఖాయం. .

★★★

# ప్రజాస్వామ్య చరిత్రలో ఇది ఒక చీకటి రోజు

## మీడియా సమావేశంలో కాంగ్రెస్, ఇండీ కూటమిపై కేంద్ర మంత్రి శ్రీ రామ్మోహన్ నాయుడు తీవ్ర ఆగ్రహం




కేంద్ర ప్రభుత్వం, గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో, దేశంలోని మహిళా సాధికారతకోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా 'నారీ శక్తి వందన్ అధినియం' (మహిళా రిజర్వేషన్ బిల్లు) తీసుకువచ్చిన విషయం మీకందరికీ తెలిసిందే. ఈ చట్టంలో ఒక కీలకమైన సవరణ చేస్తూ, రాబోయే 2029 సార్వత్రిక ఎన్నికల నాటికే మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు పూర్తి స్థాయిలో అమలు చేయాలనే ఒక బృహత్తరమైన కార్యక్రమానికి ప్రధానమంత్రిగారు శ్రీకారం చుట్టారు. పార్లమెంటు ప్రత్యేక సమావేశాలను ఏర్పాటుచేసి, 140 కోట్ల మనదేశ జనాభాలో సగభాగంగా ఉన్న మహిళల చిరకాల ఆకాంక్షలను నెరవేర్చేందుకు మేము అడుగులువేశాం. మూడు దశాబ్దాలకు పైగా నలిగిపోతున్న, ఎన్నో ఆటంకాలను ఎదుర్కొంటున్న ఈ మహిళా రిజర్వేషన్ల అంశానికి ఒక తార్కిక ముగింపునిచ్చి, ఒక సరైన అర్థం కల్పించే దిశగా మోదీ గారు ఆ సవరణ బిల్లును పార్లమెంటు ముందుకు తీసుకువచ్చారు.

కానీ, అత్యంత విచారకరం ఏమిటంటే, ఈ సవరణ బిల్లును కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ, వారితో చేతులు కలిపిన ప్రతిపక్ష కూటమిలోని ఇతర మిత్రపక్షాలు అన్నీ కలిసికట్టుగా ఓడించాయి. వీరందరూ కలిసి ఈ దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అస్సలు క్షమించరాని ఒక ఘోరమైన నేరం చేశారు. ఈ బిల్లును అడ్డుకోవడం ద్వారా వీరు భారతదేశ చరిత్రలోనే ఒక చీకటి రోజును సృష్టించారని నేను ఈరోజు అత్యంత ఆవేదనతో తెలియజేస్తున్నాను.

### మహిళల మూడు దశాబ్దాల నిరీక్షణ - మోదీ గారి చిత్తశుద్ధి

మహిళలు కేవలం ఈ మూడు దశాబ్దాలుగానే కాదు, ఎంతో కాలం నుంచి స్వతంత్ర భారతదేశంలో చట్టసభలలో తమకు తగిన ప్రాతినిధ్యం లభించాలని కోరుకుంటున్నారు. క్షేత్రస్థాయిలోని గ్రామ పంచాయతీల నుంచి మొదలుపెడితే, దేశ అత్యున్నత చట్టసభ అయిన పార్లమెంటు వరకు తమ గొంతుక వినిపించాలని వారు తహతహలాడుతున్నారు. కేవలం మహిళా సమస్యల పైనే కాకుండా, మొత్తం సమాజం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపట్ల తాము కూడా నాయకత్వం వహించాలని, పరిష్కారాలు చూపాలని వారు ఎంతో కాలంగా పోరాడుతున్నారు. ఆఖరిగా తెరుచుకోవాల్సిన ఆ చట్టసభల తలుపులనుతీసే బాధ్యతను ప్రధానమంత్రి నరేంద్ర మోదీగారు తమ భుజాలపై వేసుకున్నారు.

2047 నాటికి 'వికసిత్ భారత్' (అభివృద్ధి చెందిన భారతదేశం) గా మన దేశాన్ని తీర్చిదిద్దాలని మనం లక్ష్యంగా పెట్టుకున్నాం. స్వతంత్రం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యే నాటికి, ఆ నవ భారత నిర్మాణంలో పురుషులతో సమానంగా మహిళలు కూడా ముందంజలో ఉండాలని, వారే నాయకత్వం వహించాలని మోదీగారు బలంగా విశ్వసించారు. ఆ ఉద్దేశ్యంతోనే 2023 లోనే ఈ బిల్లును తీసుకువచ్చారు. ఆరోజు ప్రతిపక్ష పార్టీలన్నీ పైకి "మహిళా రిజర్వేషన్లు మాకూ కావాలి, మేము మద్దతు ఇస్తున్నాం" అని గొప్పలు చెప్పారు. కానీ ఆచరణలో వారి ద్వంద్వ వైఖరి ఇప్పుడు బట్టబయలైంది.

2029 నాటికి ఈ రిజర్వేషన్లను అమలు చేయాలంటే, సాంకేతికంగా కొన్ని సవరణలు చేయాల్సి ఉంది. ఆ సవరణలను తీసుకువస్తూ ఈరోజు మళ్లీ పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టాం. ప్రతిపక్షాలు అడిగే ప్రతి సాంకేతిక ప్రశ్నకు స్పష్టమైన సమాధానాలు ఇస్తూ, రెండు రోజుల పాటు సుదీర్ఘ చర్చకు అవకాశం కల్పించాం. ఒకపక్క న్యాయశాఖ మంత్రి గారు, మరోపక్క హోం మంత్రి అమిత్ షా గారు, సాక్షాత్తూ ప్రధానమంత్రి గారు సభలో అన్ని

అనుమానాలకు సమాధానం చెప్పారు. అయినా ప్రతిపక్షాలు తమ మొండి వైఖరి వీడలేదు. అందుకే నేను సూటిగా చెబుతున్నాను ఇది 'ఇండీ అలయన్స్' కాదు, ఇది ఒక 'యాంటీ విమెన్ అలయన్స్' (మహిళా వ్యతిరేక కూటమి).

### దక్షిణ భారతదేశం పేరుతో అపోహలు - గణాంకాలతో వాస్తవాలు

లోక్‌సభ చర్చలో ప్రతిపక్షాలు ప్రధానంగా లేవనెత్తిన సాకు – 'దక్షిణ భారతదేశం'. సభలో ఎంపీ సీట్ల సంఖ్యను పెంచితే దక్షిణ రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గిపోతుందని వారు ఒక తప్పుడు వాదనను తెరపైకి తెచ్చారు. దీనికి ప్రభుత్వం స్పష్టమైన లెక్కలతో సభాముఖంగా సమాధానం ఇచ్చింది. డీలిమిటేషన్‌లో ప్రతి రాష్ట్రానికీ సమానంగా 50 శాతం సీట్లు పెంచబోతున్నాం.

ఉదాహరణకు, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీసుకుంటే, ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ స్థానాల్లో మనకు 25 సీట్లు ఉన్నాయి. అంటే మన ప్రాతినిధ్యం 4.5 శాతం. సీట్లసంఖ్య 50 శాతం పెరిగిన తర్వాత, ఆంధ్రప్రదేశ్ సీట్ల సంఖ్య 38 కి చేరుకుంటుంది. పెరిగిన ఆ మొత్తం సభలో మన రాష్ట్ర ప్రాతినిధ్యం తగ్గకపోగా, 4.65 శాతానికి పెరుగుతుంది.

అలాగే మొత్తం దక్షిణ భారతదేశాన్ని (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు) పరిగణనలోకి తీసుకుంటే, ప్రస్తుతం పార్లమెంటులో మన ప్రాతినిధ్యం 24 శాతం ఉంది. రేపు సీట్ల సంఖ్య ఎంత పెరిగినా సరే, ఈ 24 శాతం ప్రాతినిధ్యం అలానే పదిలంగా ఉంటుంది.

ఈ విధంగా అమిత్ షాగారు లెక్కలతో సహా క్లారిటీ ఇచ్చిన తర్వాత కూడా, ప్రతిపక్షాలు మళ్లీ కొత్త మెలిక పెట్టాయి. "మీరు 50 శాతం పెంచుతున్నామని చెబుతున్నారు, కానీ దాన్ని బిల్లులో ఎక్కడ రాశారు? మేము ఎలా నమ్మాలి?" అని అడిగారు.

దీనికి అమిత్ షా గారు ఒక సంచలన ప్రతిపాదన చేశారు. "ఆ 50 శాతం పెంపు అనేది మీకు అడ్డంకిగా ఉంటే, నేను వెంటనే ఒక సవరణ

## ప్రజాస్వామ్య చరిత్రలో

తీసుకువస్తాను. ఒకగంట సమయంఇస్తే, బిల్లు లో స్పష్టంగా ఆ 50 శాతం సంఖ్య కనిపించేలా చేస్తాను. అప్పుడైనా మీరు మద్దతు ఇస్తారా?" అని సవాలు విసిరారు. దానికి ప్రతిపక్ష నాయకుల నోట మాట రాలేదు. సపోర్ట్ చేస్తామని ఒక్కరూ చెప్పలేదు, కానీ గుడ్డిగా బిల్లును వ్యతిరేకించారు.

### డీలిమిటేషన్ పై కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలు

డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) పై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయి. 1971 జనాభా లెక్కల ప్రకారం, అప్పట్లో దేశ జనాభా 54 కోట్లు ఉంటే, 543 మంది లోక్‌సభ సభ్యులు సరిపోతారని నిర్ణయించారు. నేడు దేశ జనాభా 140 కోట్లు దాటిపోయింది. నేడు ఒక్కో పార్లమెంటు సభ్యుడికి 30 లక్షల నుంచి 50 లక్షల మంది ఓటర్లు ఉంటున్నారు. ఒకే ఎంపీ 50 లక్షల మందికి న్యాయం చేయడం ఆచరణలో సాధ్యమేనా? ఈ వాస్తవాన్ని గ్రహించే సీట్ల పెంపును ప్రతిపాదించాం. ఈ పెరిగిన సీట్లలోనే 33 శాతం స్థానాలను మహిళలకు కేటాయించబోతున్నాం. ఎస్సీ, ఎస్టీలకు ఉన్న రిజర్వేషన్ల శాతం కూడా ఏమాత్రం తగ్గకుండా కొనసాగిస్తాం.

కాంగ్రెస్ పార్టీని నేను సూటిగా అడుగుతున్నాను. 2013-14 లో మీరు ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం తీసుకువచ్చినప్పుడు, అందులో డీలిమిటేషన్ ప్రస్తావన ఎందుకు పెట్టారు? ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ స్థానాలను 175 నుంచి 225 కి, తెలంగాణలో 119 నుంచి 153 కి పెంచాలని చట్టంలో ఎందుకు రాశారు? నాడు మీరు రాష్ట్ర విభజన చట్టంలో పెట్టిన డీలిమిటేషన్ రైటు... నేడు కేంద్ర ప్రభుత్వం మహిళల కోసం పెడుతున్న డీలిమిటేషన్ రాంగ్ ఎలాఅవుతుంది? టెక్నికల్ అంశాలను అడ్డం పెట్టుకుని మహిళలకు రిజర్వేషన్లు దక్కకుండా చేయాలన్నదే కాంగ్రెస్ అసలు ఉద్దేశ్యం.

### కాంగ్రెస్ నాటకాలు

1996 నుంచి కాంగ్రెస్ పార్టీ ఇదే నాటకం ఆడుతోంది. మహిళలకు ఆశలుచూపించి, దొంగ దెబ్బ తీయడం కాంగ్రెస్‌కు అలవాటే. కానీ, ఈరోజు అధికారంలో ఉన్నది మోదీ గారి ప్రభుత్వం. 70 ఏళ్లుగా ఎవరి తరం కాని ఆర్టికల్ 370 రద్దును మోదీ గారు సునాయాసంగాచేసి చూపించారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న అయోధ్య రామాలయ నిర్మాణాన్ని పూర్తిచేశారు. ఇలా ఎన్నో అసంభవాలను సుసంభవం చేసిన ఘనత మోదీ గారిది. ఈ మహిళా రిజర్వేషన్ల బిల్లును కూడా పూర్తి చిత్తశుద్ధితో అమలుచేసి తీరుతారు.

### ఓటమిపై కాంగ్రెస్ సంబరాలు - మహిళలకు క్షమించరాని ద్రోహం

నిన్న సభలో జరిగిన మరొక ఘోరమైన విషయం నా మనసును తీవ్రంగా కలచివేసింది. చారిత్రాత్మకమైన బిల్లును చేజేతులా ఓడించిన తర్వాత... సభలో కాంగ్రెస్, డీఎంకే, సమాజ్ వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకోవడం అత్యంత అసహ్యకరం. కోట్ల మంది మహిళల భవిష్యత్తును మంటలో కలిపి సంబరాలు చేసుకున్న ఈ ప్రతిపక్షాలను మహిళలు క్షమిస్తారనుకుంటున్నారా? కాంగ్రెస్ పార్టీ తప్పు మాత్రమే కాదు..మహిళలకు ఘోరమైన పాపం చేసింది, నమ్మకద్రోహం చేసింది. గంగానదిలో ఎన్నిసార్లు మునిగినా వారి పాపం పోదు. "మహిళలకు చట్టాలు, టెక్నికల్ విషయాలు ఏం తెలుస్తాయిలే" అని వారు చులకనగా భావిస్తున్నారు. కానీ నేటి మహిళలు ఎంతో చైతన్యవంతులు. ఎవరి కుట్రలు ఏమిటో వారు పసిగట్టగలరు. రేపు ఎన్నికల్లో ఈ 'మహిళా వ్యతిరేక కూటమి'కి తగిన గుణపాఠం చెప్పడం ఖాయం.

చివరగా, ఎన్డీఏ పక్షాన నేను ఒకటే స్పష్టం చేస్తున్నాను. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా, మహిళలకు రిజర్వేషన్లు అందించాలన్నది మా ప్రభుత్వ ప్రయారిటీ ఎజెండా. మోదీ గారు చెప్పినట్లుగానే, ఈ రిజర్వేషన్లు మహిళలకు దక్కేంత వరకు మా కృషి, మా పోరాటం నిరంతరం కొనసాగుతూనే ఉంటుంది. మేము ఎప్పటికీ మహిళల ఆత్మగౌరవం పక్షానే నిలబడతాం.

★★★

# మహిళల రాజకీయ హక్కులను కాలరాసిన ఇండీ కూటమి




**మీడియా సమావేశంలో ప్రతిపక్షాల చారిత్రక తప్పును ఎండగట్టిన శ్రీనివాస వర్మ**

### ఎన్డీఏ ప్రభుత్వ చిత్తశుద్ధి

మళ్లీ 2034 ఎన్నికల వరకు వాయిదా పడకుండా, 2029 సార్వత్రిక ఎన్నికల్లోనే మహిళలకు చట్టసభల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలనేదే ఈ సవరణల వెనుక ఉన్న ప్రధాన లక్ష్యం. అందుకే, ఇప్పుడు అందుబాటులో ఉన్నటువంటి జనాభా లెక్కల ప్రకారమే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ, భవిష్యత్తులో చేయబోయే డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) ద్వారా అసెంబ్లీలలో, పార్లమెంటులో, లోక్ సభలో సీట్లను క్రమబద్ధంగా పెంచడం ద్వారా ఈ రిజర్వేషన్లను అమలు చేయాలని చూశాం. అదేవిధంగా, ఈ సీట్లను పెంచేటటువంటి సమయంలో, ప్రస్తుతం అమలులో

మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లును ఇండీ కూటమిలోని పార్టీలన్నీ ఎంతో కుట్రపూరితంగా వ్యతిరేకించి, బిల్లును పార్లమెంటులో ఓడించడం ద్వారా వారు ఒక చారిత్రాత్మకమైనటువంటి క్షమించరాని తప్పుచేశారు. ఈ దేశ మహిళాలోకం తరపున నేను ఈ దారుణాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్నటువంటి 33 శాతం మహిళా రిజర్వేషన్‌బిల్లు చుట్టూ కాంగ్రెస్ పార్టీ ఆ రోజుల్లో అల్లినటువంటి కపట నాటకాలు, రాజకీయ క్రీడలు మనందరికీ తెలుసు. ఆ బిల్లును దఫదఫాలుగా వాయిదాలువేస్తూ, మహిళలకు కేవలం ఆశలుకల్పిస్తూ వారిని మోసంచేస్తూ వచ్చారు. కానీ, 2023లో ప్రధాని నరేంద్ర మోదీ మహిళలకు చట్టసభల్లో పెద్దపీట వేయాలనే దృఢ సంకల్పంతోనే ఆ రిజర్వేషన్‌బిల్లు ఉభయ సభల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆమోదం పొందింది. రాజకీయాల్లో మహిళలకు పెద్ద ఎత్తున ప్రాధాన్యత కల్పించాలి. చట్ట సభల్లో జరిగే నిర్ణయ ప్రక్రియల్లో వారి భాగస్వామ్యాన్ని మనం గణనీయంగా పెంచాలి. దేశ భవిష్యత్తును నిర్దేశించే చట్టాల రూపకల్పనలో వారు కూడా ప్రముఖమైనటువంటి పాత్ర పోషించాలి అనే ఒకేఒక్క నిస్వార్థ ఆలోచనతో నరేంద్ర మోదీ గారు ఆనాడు ఈ నారీ శక్తి వందన్ అధినియంను తీసుకువచ్చారు.

అయితే ఆనాడు 2023లో చట్టంగా మారినటువంటి ఈ రిజర్వేషన్‌బిల్లు జనాభా లెక్కల (సెన్సస్) తర్వాతే కదా అమలు జరిగేది అంటూ ప్రతిపక్షాలు అనేక విమర్శించాయి. సహజంగా జరగాల్సిన సమయం కంటే ముందే దాని ఫలాలను మహిళలకు అందించాలి అనే ఒకగొప్ప సదాశయంతో ఎన్డీఏ ప్రభుత్వం ఇవాళ కొన్ని కీలకమైన సవరణలను పార్లమెంటులో ప్రవేశపెట్టింది. కానీ, కాంగ్రెస్‌గా ని, టీఎంసీ గాని, సమాజ్ వాదీ పార్టీ (ఎస్పీ) గాని, తమిళనాడుకు చెందిన డీఎంకే గాని... వీరందరూ కూడా ఈ దేశంలో మహిళల యొక్క రాజకీయ హక్కులను నిర్దాక్షిణ్యంగా కాలరాసే విధంగా పార్ల మెంటులో వ్యవహరించారు. వారు ప్రవర్తించిన విధానం కానివ్వండి, వారి అభ్యంతరాలు కానివ్వండి, అన్నిటికీ మించి ఆ మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు సభలో వీగిపోయాక వారు సిగ్గులేకుండా చేసుకున్నటువంటి సంబరాలు చూస్తుంటే చాలా జుగుప్సాకరంగా ఉన్నాయి.

ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు ఆ రిజర్వేషన్ల శాతం కూడా ఏమాత్రం తగ్గకుండా, అదే నిష్పత్తిలో, అదే క్రమంలో ఎవరికీ అన్యాయం జరగకుండా ఉండే విధంగా అత్యంత పకడ్బందీగా ఈ సవరణ బిల్లును రూపొందించడం జరిగింది.

### ఇండీ కూటమి రాజకీయ కుట్రలు

కానీ, ఇండీ కూటమికి చెందినటువంటి పార్టీలు ఈ దేశంలో సాధారణ మహిళలు రాజకీయాల్లో ప్రధానమైనటువంటి పాత్రను వహించడాన్ని అస్సలు జీర్ణించుకోలేకపోయారు. తట్టుకోలేని విధంగా ప్రవర్తించారు. దీని వెనుక వారి రాజకీయ దురాలోచన చాలా స్పష్టంగా కనిపిస్తోంది. ఈ సవరణ బిల్లు అమలైతే, ఈ చారిత్రాత్మకమైన మార్పుకు సంబంధించినటువంటి ఘనత, దీని తాలూకు సానుకూల ఫలితం అంతా కూడా ఎన్డీఏ కే దక్కుతుందని, ప్రత్యేకించి నరేంద్ర మోదీ గారికే ఆ కీర్తి ప్రతిష్టలు చెందుతాయని వారు భయపడ్డారు. దేశ మహిళలంతా మోదీ గారికి బ్రహ్మరథం పడతారనే రాజకీయ అభద్రతా భావం, దురాలోచన వారిలో స్పష్టంగా కనిపించింది.

## కుటుంబ రాజకీయాలు

ఇవాళ దేశ ప్రజలంతా కూడా ఒక నగ్న సత్యాన్ని చూస్తున్నారు. ఇండీ కూటమిలోని పార్టీల నైజం ఎలా ఉందంటే:

కాంగ్రెస్ పార్టీలో: సోనియా గాంధీ గారు చట్టసభల్లో ఉండాలి, ప్రియాంకా గాంధీ గారు చట్టసభల్లో ఉండాలి. డిఎంకె పార్టీలో: కరుణానిధి గారి కుమార్తె కనిమొళి గారు చట్టసభల్లో ఉండాలి. సమాజ్ వాదీ పార్టీలో (ఎస్పీ): అఖిలేష్ యాదవ్ గారి భార్య డింపుల్ యాదవ్ మహిళల తరపున ప్రాతినిధ్యం వహించాలి. కానీ ఈ దేశంలో కష్టపడి పనిచేసే సామాన్య మహిళలెవ్వరూ కూడా రాజకీయాల్లోకి రాకూడదు. చట్ట సభల్లో అడుగుపెట్టకూడదు, వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించకూడదు అనేటు వంటి వారి కుటిల ఆలోచన ఈరోజు సభలో చాలా స్పష్టంగా కనపడింది. కేవలం మీ రాజకీయ కుటుంబాలకు చెందినటువంటి మహిళలు మాత్రమే ఈ దేశంలో చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించాలా? సాధారణ, మధ్యతరగతి, పేద మహిళలకు ఈ దేశ రాజకీయాల్లో, పరిపాలనాపరమైనటువంటి నిర్ణయాల్లో భాగస్వామ్యం ఉండకూడదా? ఇది ఎంత అహంకారపూరితమైన ఆలోచన! ఏళ్ల తరబడి రాజ్యమేలిన ఈ పార్టీల నాయకుల్లో ఉన్నటువంటి ఒక కుసంస్కారం ఈరోజు ఇండీ కూటమి రూపంలో మనకు కళ్ళకు కట్టినట్లు కనపడతా ఉంది.

## సంఖ్యాబలంతో హక్కుల హననం -

ఎలాంటి సరైనటువంటి, ఆమోదయోగ్యమైన కారణం లేకుండానే ప్రతిపక్షాలు ఈ బిల్లును అడ్డుకున్నాయి. ప్రతిపక్షాలు లేవనెత్తిన సాంకేతిక అంశాలకు హోం మంత్రి గారు స్పష్టమైన సమాధానం ఇచ్చారు. "మీరు చేసిన సవరణలు గంట సమయం ఇవ్వండి, నేను ఆ మార్పులను కూడా బిల్లులో ప్రతిపాదిస్తాను" అని అమిత్ షా గారు సభాముఖంగా తెలియజేసినప్పటికీ, మళ్లీ ఉద్దేశ్యపూర్వకంగా వేరే విషయాన్ని ప్రస్తావించి బిల్లును అడ్డుకున్నారు. సాంకేతిక సంఖ్యాబలాన్ని అడ్డం పెట్టుకుని ఈ దేశంలోని సగం జనాభా అయిన మహిళల హక్కులను, మహిళా బిల్లును అత్యంత దారుణంగా ఓడించారు. ఈ బిల్లును ఓడించి సంబరాలు చేసుకున్న కుసంస్కారం వీరిది. ఇది కేవలం 54 ఓట్లకు సంబంధించినటువంటి అంశం కాదు. ఇది ఈ దేశంలో ఉన్నటువంటి వందలకోట్ల మంది సామాన్య మహిళల యొక్క రాజ్యాంగ హక్కులను మీరు అత్యంత కిరాతకంగా కాలరాశారు. ఈ చేదు నిజాన్ని ఈ దేశంలో ఉన్నటువంటి యావత్ మహిళా లోకం కూడా కళ్లారా గమనించింది.

## మహిళల కళ్లెదుటే జరిగిన మోసం

ఒక వైపున మహిళా సాధికారత సాధించాలని మైకుల్లో గొప్పలు చెబుతూనే, మరో వైపున గత రెండు రోజుల్లో మీరు చేసిన మోసాన్ని దేశ ప్రజలు చూశారు. దేశంలో మహిళాలోకమంతా కూడా టీవీలని అంటిపెట్టుకుని కూర్చున్నారు. మాకు ఎప్పటినుంచో రావలసిన 33 శాతం రిజర్వేషన్లు ఎట్టకేలకు 2029 నాటికే వస్తాయేమో అన్న ఆశతో అనేక మంది సామాన్య మహిళలు, స్థానిక సంస్థల ప్రతినిధులు, రాజకీయాల్లో చురుగ్గా ఉన్నటు వంటి మహిళా నాయకులు, అనేక మంది సామాజిక మహిళా కార్యకర్తలు నిన్న సాక్షాత్తు లోక్ సభలోని సందర్శకుల గ్యాలరీ నుండి ఈ చర్చను ఎంతో ఉత్కంఠగా వీక్షించారు. దేశంలోని మారుమూల గ్రామాల నుంచి పట్టణాల వరకు మహిళ లంతా టీవీల చుట్టూ గుమిగూడారు. మరి ఇంతటి చారిత్రక సందర్భంలో మీ యొక్క అమానవీయ ప్రవర్తనని, సరైనటువంటి కనీస కారణాలు కూడా లేకుండా మీరు కేవలం రాజకీయ కక్షతో ఈ బిల్లు ని వ్యతిరేకించినటువంటి విధానాన్ని ఈ దేశంలో యావత్ మహిళాలోకం కూడా చాలా నిశితంగా గమనించింది. వారు ఈ ద్రోహాన్ని ఎప్పటికీ మర్చిపోరు అనేటువంటి విషయాన్ని ఈ సందర్భంగా మేము ఇండీ కూటమికి హెచ్చరికగా తెలియజేస్తూ ఉన్నాం.

**కాంగ్రెస్ పార్టీలో సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ డిఎంకె పార్టీలో కనిమొళి, చట్టసభల్లో ఉండాలి. సమాజ్ వాదీ పార్టీలో డింపుల్ యాదవ్ మహిళల తరపున ప్రాతినిధ్యం వహించాలి. కానీ ఈ దేశంలో కష్టపడి పనిచేసే సామాన్య మహిళలెవ్వరూ కూడా రాజకీయాల్లోకి , చట్ట సభల్లో అడుగుపెట్టకూడదనే కుటిల ఆలోచన సభలో స్పష్టంగా కనబడింది.**

## ఎన్డీఏ భవిష్యత్ కార్యాచరణ

ఈ అంశంపై చర్చించేందుకు కేంద్రమంత్రి కిరణ్ రిజుజు ప్రతిపక్షాలను స్వయంగా పిలిచినా చర్చకు రాలేదు. పైగా ప్రభుత్వం తమను సంప్రదించలేదని అసత్యప్రచారం చేస్తున్నారు. దీన్నిబట్టే వారి కపటత్వం అర్థమవుతోంది.

ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని అడ్డంకులు సృష్టించినా మేము వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు. మహిళా సాధికారత అనే ఈ బృహత్తర ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లేటువంటి విషయంలో మా విధానంలో ఏ విధమైనటువంటి మార్పు, రాజీ లేదు. రాబోయేటువంటి రోజుల్లో ఈ సవరణ బిల్లుకు పార్లమెంటులో ఆమోదం లభింపజేసేలా చేస్తాం. ఈ దేశంలో సామాన్య మహిళల ఆలోచనలు, ఆకాంక్షలను ముందుకు తీసుకెళ్లే విధంగా, వారికి ప్రభుత్వ పరిపాలనలో, చట్టాల రూపకల్పనలో సమాన భాగస్వామ్యం కలిగించే విధంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారు చేస్తున్నటు వంటి ఈ నిజాయితీపూర్వక ప్రయత్నం ఖచ్చితంగా సఫలీకృతం అవుతుంది.

పార్లమెంటులో, ప్రత్యేకించి లోక్‌సభలో నిన్న మీరు వ్యవహరించినటువంటి అప్రజాస్వామిక విధానం, మహిళా వ్యతిరేక వైఖరిని ఊరుకునేది లేదు. దీని వెనుక ఉన్న మీ రాజకీయ కుట్రలను, మీ ద్వంద్వ ప్రమాణాలను పెద్దఎత్తున ఎన్డీఏ కూటమికి చెందినటువంటి భాగస్వామ్య పార్టీలన్నీ కలిసికట్టుగా పల్లెపల్లెకూ, ప్రతి గడపకూ, నేరుగా ప్రజల్లోకి, ముఖ్యంగా మహిళల వద్దకు తీసుకు వెళ్తాయి. మీ అసలు రంగును బట్టబయలు చేస్తాం అనేటువంటి విషయాన్ని ఈ పత్రికా సమావేశం ద్వారా స్పష్టం చేస్తూ ఉన్నాను.

★★★

# కాంగ్రెస్ కుట్రలను తిప్పికొడదాం!



**సాలగ్రామ లక్ష్మీప్రసన్న, భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

భారతీయ సమాజంలో మహిళలకు ఎనలేని గౌరవం ఉంది. భరతమాత ముద్దుబిడ్డలైన మహిళలకు చట్టసభల్లో సముచిత స్థానం దక్కాలన్నది దశాబ్దాల కల. కానీ తమ రాజకీయ ఉనికిని కాపాడుకోవడం కోసం అత్యంత కీలకమైన మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకుంటూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న నీచ రాజకీయాలు యావత్ దేశాన్ని విస్మయానికి గురి చేస్తున్నాయి. కేవలం తమ స్వార్థంకోసం ఈ పవిత్రమైన అంశాన్ని ఉత్తర-దక్షిణ భారతాల మధ్య విభజన రాజకీయంలా మార్చడం అత్యంత దారుణం, హేయం. ఏప్రిల్ 17వ తేదీ దేశచరిత్రలో, ముఖ్యంగా మహిళా లోకానికి జరిగిన ఒక అవమానకరమైన 'చీకటిరోజు'. ఎవ్వరికీ అన్యాయం జరగకుండా చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో తీసుకొస్తే.. ఆ బిల్లును అడ్డుకుని కాంగ్రెస్ నేతలు వ్యవహరించిన తీరు చూస్తుంటే మహాభారతంలోని కౌరవులసభ గుర్తుకు వస్తోంది. మహిళల హక్కుల బిల్లు ఓడిపోతుంటే కాంగ్రెస్ నాయకులు నవ్వుతూ, పార్లమెంట్ లోపల, బయట సంబరాలు చేసుకోవడం వారి మహిళా వ్యతిరేక వైఖరికి నిలువెత్తు నిదర్శనం. నాడు ద్రౌపదికి అవమానం జరిగినప్పుడు కౌరవ సభ ఎలా పతనమైందో, నేడు మహిళలను అవమానించిన ఈ పార్టీలు కూడా కాలగర్భంలో కలిసిపోవడం ఖాయం.

స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మహిళా రిజర్వేషన్ల ఆవశ్యకతను గుర్తించారు. కానీ, దేశాన్ని దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఆ అంశాన్ని ఉద్దేశ పూర్వకంగా నిర్లక్ష్యం చేస్తూ మహిళా లోకానికి తీరని ద్రోహం చేసింది.

## మహిళల పక్షాన మోదీ ధర్మయుద్ధం

నేడు మనగౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ మహిళల పక్షాన నిలిచి మహాభారత తరహా ధర్మయుద్ధం చేస్తున్నారు. మహిళలకు ఎలాంటి అన్యాయం జరగకుండా 'నారీశక్తి వందన్ అధినియం' ద్వారా వారికి రాజకీయ రక్షణ, సాధికారత కల్పించేందుకు మోదీ గారు పూర్తిగా కట్టుబడి ఉన్నారు. రానున్న రోజుల్లో మహిళా రిజర్వేషన్ల లక్ష్యా న్ని తప్పకుండా సఫలీకృతం చేస్తామని ఆయన మనకు భరోసా ఇచ్చారు. నేడు బీసీల జనాభా గణన గురించి మొసలి కన్నీరు కారుస్తున్న కాంగ్రెస్, గతంలో దశాబ్దాల పాటు తాము అధికారంలో ఉన్నప్పుడు ఆ పని ఎందుకు చేయలేదో దేశ ప్రజలకు సమాధానం చెప్పాలి. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మాత్రమే బీసీల ప్రయోజనాల కోసం నిజమైన చిత్తశుద్ధితో పనిచేస్తోంది. కేవలం మహిళలకే కాకుండా, డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలకు గండికొడుతూ కాంగ్రెస్ చేస్తున్న ఈ విభజన రాజకీయాన్ని ప్రజలంతా సమైక్యంగా తిప్పికొట్టాలి.

మహిళలను రాజకీయంగా, సామాజికంగా వెనక్కి నెట్టాలని చూస్తున్న కాంగ్రెస్ కుట్రలను నేడు నారీ లోకం స్పష్టంగా గమనిస్తోంది. మహిళా లోకానికి అన్యాయం చేయాలని చూసిన కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీతో పాటు వారి మిత్రపక్షాల నాయకులు భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. రాజకీయ లబ్ధికోసం మహిళా రిజర్వేషన్లను, డీలిమిటేషన్ ప్రక్రియను అడ్డుకుంటున్న ఈ నేతలందరూ చారిత్రక తప్పిదం చేస్తున్నారు, వీరు ప్రజలకు జవాబు దారీగా బాధ్యత వహించాల్సిందే. నారీ శక్తికి వ్యతిరేకంగా కుట్రలు చేస్తున్న ఈ నాయకులకు రాబోయే రోజుల్లో సమాజం తగిన బుద్ధి చెబుతుంది. కేంద్ర ప్రభుత్వం దేశాభివృద్ధి కోసం, ప్రజల శ్రేయస్సుకోసం ఏ మంచి నిర్ణయం తీసుకున్నా, ఏ చట్టం తెచ్చినా కాంగ్రెస్ పార్టీ, రాహుల్‌గాంధీ అడ్డుకోవడమే ఏకైక ఎజెండా గా పెట్టుకుని పనిచేస్తున్నారు. డీలిమిటేషన్ ప్రక్రియలో మహిళలకు ఏమాత్రం అన్యాయం జరిగినా దానికి కాంగ్రెస్ పార్టీయే పూర్తిబాధ్యత వహించాల్సి ఉంటుంది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తుంటే.. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఏకమై అడ్డుకోవడం వారి అప్రజాస్వామిక ధోరణికి నిదర్శనం. ఈ చీకటి రోజును, కాంగ్రెస్ కుట్రలను గ్రామగ్రామాన ఎండగట్టాలి. మన రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, మండలాలు, జిల్లాల వారీగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాలు ఏకమై కాంగ్రెస్ కపటబుద్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. మహిళా సాధికారత సాధనే లక్ష్యంగా అందరూ ఏకం కావాలి. ఇది కేవలం ఒక రాజకీయ పోరాటం కాదు, ఇది భారతీయ మహిళల ఆత్మగౌరవ పోరాటం. మహిళా హక్కుల కోసం మనమంతా పెద్దఎత్తున గళమెత్తాలి.

**వందేమాతరం!**

# మహిళా హక్కులకు వారసత్వ పార్టీల ద్రోహం

భారతదేశ గతిని, భవిష్యత్తును మార్చే దిశగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ గారు ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నారు. అందులో అత్యంత కీలకమైనది మహిళా రిజర్వేషన్ బిల్లు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ కలను సాకారం చేస్తూ, దేశమంతా సమన్యాయం జరిగేలా ప్రధాని ఒక గొప్ప ఫార్ములాను రూపొందించారు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలకు సీట్ల సంఖ్యలో ఎలాంటి అన్యాయం జరగకుండా డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) ప్రక్రియను ఆయన ముందుకు తీసుకెళ్తుంటే ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయి.

### ఇండీ కూటమి కుట్రలు:

మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా వేలాది మంది సామాన్య మహిళలకు, యువతకు రాజకీయ అవకాశాలు లభిస్తే, తమ ఉనికిని ఎక్కడ కోల్పోతామో అన్న తీవ్రమైన భయంతోనే కాంగ్రెస్, ఇండీ కూటమి నేతలు ఈ బిల్లును అడ్డుకునే కుట్రలు చేస్తున్నారు. గతంలో సోనియా గాంధీ అధికారంలో ఉన్నప్పుడు మహిళా రిజర్వేషన్లపై కేవలం హామీలు ఇచ్చి, చిత్తశుద్ధి లేక నామమాత్రపు ప్రయత్నాలతో కాలయాపన చేశారు. కానీ నేడు, డీలిమిటేషన్ తర్వాత చట్ట సభల్లో మహిళలకు పెద్ద ఎత్తున ప్రాతినిధ్యం లభిస్తుందని స్పష్టంగా తెలిసినా.. అబద్ధాలు, అపోహలు సృష్టిస్తూ విపక్షాలు దేశప్రజలను మోసం చేస్తున్నాయి. పార్లమెంటులో ఈ బిల్లు ఆమోదం పొందలేదని తెలియగానే రాహుల్ గాంధీ, ఇండీ కూటమి నాయకులు సిగ్గులేకుండా సంబరాలు చేసుకోవడం వారి మహిళా వ్యతిరేక ఆలోచనలకు పరాకాష్ట. సామాన్య మహిళలు చట్టసభలకు రావడం ఇష్టం లేని ఈ వారసత్వ రాజకీయ నేతలు, కేవలం తమ కుటుంబ సభ్యులు మాత్రమే పదవుల్లో ఉండాలని కోరుకుంటున్నారు. ఇందిరాగాంధీ, సోనియాగాంధీ, కనిమొళి, డింపుల్ యాదవ్, సుప్రియా సూలే వంటి వారు పార్లమెంట్‌లో ఉంటే చాలు, సాధారణ మహిళలకు చట్టసభల్లో అడుగుపెట్టే అర్హత లేదని కాంగ్రెస్, డీఎంకే, ఎస్పీ, ఎన్సీపీ పార్టీలు తమ చర్యల ద్వారా పరోక్షంగా చెబుతున్నాయి.

### దక్షిణాదికి పెద్ద పీట - చట్టసభల్లో 33 శాతం కోటా తథ్యం:

పార్లమెంట్‌లో మహిళా



**నిషితా రాజ్, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు**



బిల్లు ఆమోదం పొందుతుందని భావించి సంబురాలకు సిద్ధమైన దేశ మహిళల ఆశలపై విపక్షాలు నీళ్లు చల్లాయి. అయితే, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు మహిళా బిల్లు విషయంలో దృఢసంకల్పంతో ఉన్నారు. ఆయన ఒక అడుగు వేశారు, ఇప్పుడు రెట్టించిన ఉత్సాహంతో మరో 10 అడుగులు ముందుకేసి రాబోయే ఎన్నికల్లోపే మహిళా రిజర్వేషన్లను అమలు చేయడం తథ్యం. దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలకు ఏమాత్రం భంగం కలగకుండా చూసేందుకు ప్రధాని మోదీ గారు పకడ్బందీ ప్రణాళిక సిద్ధం చేశారు. గత ప్రభుత్వాలు జనాభా లెక్కల సాకుతో దశాబ్దాల కాలం మహిళా రిజర్వేషన్లను వాయిదా వేస్తూ వస్తే, మోదీ ప్రభుత్వం 106వ రాజ్యాంగ సవరణ ద్వారా 2029 నాటికే రిజర్వేషన్లు అమలు చేసేలా అడుగులు వేస్తోంది. డీలిమిటేషన్ ప్రక్రియలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఇతర దక్షిణాది రాష్ట్రాలకు ఒక్క సీటు కూడా తగ్గకుండా, పైగా సీట్ల సంఖ్య పెరిగేలా ప్రణాళికను సిద్ధంచేశారు. దీని ద్వారా మహిళలతో పాటు ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు కూడా చట్టసభల్లో ప్రాతినిధ్యం భారీగా పెరుగుతుంది. డీలిమిటేషన్, మహిళా బిల్లు ప్రక్రియను అడ్డుకోవడం అంటే కేవలం మహిళలకే కాకుండా, దళిత, గిరిజన వర్గాల హక్కులను కూడా నిర్దాక్షిణ్యంగా కాలరాయడమే. రాజ్యాంగ విరుద్ధమైన మతపరమైన రిజర్వేషన్ల (ముస్లిం కోటా) పేరుతో కాంగ్రెస్, ఇండీ కూటమి నేతలు పసలేని వాదనలు చేస్తూ పవిత్రమైన మహిళా బిల్లుకు అడ్డంకులు సృష్టిస్తున్నారు. సంక్షేమ పథకాలే కాకుండా మహిళలకు రాజకీయ ప్రాధాన్యమిచ్చి చట్టసభల్లో అడుగుపెట్టేలా చేయాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఈ బిల్లును అడ్డుకుని విపక్షాలు విర్రవీగుతున్నాయి. కానీ, వారు ఎన్ని కుట్రలు చేసినా 33 శాతం రిజర్వేషన్ల అమలును ఆపేశక్తి ఎవరికీ లేదు. మహిళలకు రాజకీయ ప్రాధాన్యత దక్కకుండా కుట్రలు చేస్తున్న ఈ పార్టీలకు రాబోయే రోజుల్లో నారీలోకం తప్పక సరైన బుద్ధి చెబుతుంది.

★ ★ ★

# ప్రతిపక్షాలపై ఎన్డీఏ కూటమి ధ్వజం




గత మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలు మహిళా రిజర్వేషన్ బిల్లును కేవలం రాజకీయ నినాదంగానే వాడుకున్నాయి తప్ప, అమలు చేయాలనే చిత్తశుద్ధి ఏనాడూ ప్రదర్శించలేదని  కేంద్ర మంత్రి శ్రీ భూపతిరాజు శ్రీనివాసవర్మ విమర్శించారు. 2023లో ఎన్డీఏ ప్రభుత్వం ఈ బిల్లును ఆమోదింపజేసి, 2029 ఎన్నికల్లోనే 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలనే సదుద్దేశంతో మళ్లీ పార్లమెంట్‌లో ప్రవేశపెడితే.. కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు కలిసి 54 ఓట్ల తేడాతో బిల్లును ఓడించాయని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. కేంద్ర మంత్రి శ్రీ భూపతిరాజు శ్రీనివాసవర్మ సమక్షంలో కూటమి మహిళా నేతలు 'నారీ శక్తి స్వాభిమానం – మళ్లీ జరిగిన అవమానం' పేరిట నిర్వహించిన ప్రత్యేక విలేకరుల సమావేశంలో కాంగ్రెస్, ఇతర మిత్ర పక్షాల తీరును ఎండగట్టారు. గత 25 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీ తన అంతర్గత పదవులైన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు వంటి కీలక స్థానాల్లో మహిళలకు 33 శాతం కేటాయిస్తూ ఆదర్శంగా నిలుస్తోందని కేంద్ర మంత్రి గుర్తుచేశారు. కానీ, ప్రతిపక్షాలు మాత్రం డీలిమిటేషన్ పేరుతో, దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందనే కుంటిసాకులు చెబుతూ మహిళల హక్కులను కాలరాస్తున్నాయని మండిపడ్డారు. వాస్తవానికి, జనాభాతో నిమిత్తం లేకుండా దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఒకే నిష్పత్తిలో 33 శాతంసీట్లు పెంచాలని ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన వివరించారు. దీనివల్ల దక్షిణాది రాష్ట్రాల వాటా లోక్‌సభలో ప్రస్తుతం ఉన్న 128 సీట్ల నుంచి 195 సీట్లకు పెరుగుతుందని, 23.76 శాతంగా ఉన్న ప్రాతినిధ్యం 23.87 శాతానికి పెరుగుతుందని గణాంకాలతో సహా స్పష్టంచేశారు. "అన్ని రాష్ట్రాల్లో సీట్ల సంఖ్యను పెంచుతామని బిల్లులో మెన్షన్ చేయలేదని ప్రతిపక్షాలు సాకు చెప్పినప్పుడు.. ఒక గంట సమయం ఇస్తే ఆ ముసాయిదాను కూడా యాడ్ చేస్తానని అమిత్ షా గారు చెప్పినా వినకుండా ఉద్దేశపూర్వకంగానే బిల్లును ఓడించారు" అని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్‌లో సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, డీఎంకేలో కనిమొళి, సమాజ్ వాదీ పార్టీలో డింపుల్ యాదవ్ వంటి రాజకీయ కుటుంబాలకు చెందిన మహిళలు మాత్రమే చట్టసభల్లో ఉండాలి కానీ, సామాన్య మహిళలు రాజకీయాల్లోకి రాకూడదనేదే ప్రతిపక్షాల అసలు ఉద్దేశమని ఆయన విమర్శించారు. ఈ బిల్లును వ్యతిరేకించిన పార్టీలు దక్షిణాదికి తీరని ద్రోహం చేసిన నాయకులుగా చరిత్రలో మిగిలిపోతారని, వారు భవిష్యత్తులోనైనా తమ తప్పు తెలుసుకుని బిల్లుకు మద్దతు తెలపాలని కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ డిమాండ్ చేశారు.

### మహిళల ఎదురుచూపు : గద్దె అనురాధ (తెదేపా)

మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదంతో చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమవుతుందని దేశ మహిళలంతా ఎంతో ఉత్కంఠగా ఎదురుచూశారు. కానీ ప్రతిపక్షాలు దానిని అడ్డుకుని మహిళా లోకానికి మరోసారి అవమానం చేశాయని తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు గద్దె అనురాధ ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా సాధికారత గురించి ఎంతో ఘనంగా చెప్పుకునే మన దేశం, ప్రపంచంలోని 184 దేశాల జాబితాలో 171వ స్థానంలో ఉండటం అత్యంత బాధాకరం అన్నారు. పితృస్వామ్య భావజాలం ఉన్న కొన్ని పార్టీలు, మహిళలు డెసిషన్ మేకింగ్ విధానంలో ముందుకు రాకూడదనే కుట్రపూరిత ఉద్దేశంతోనే ఈ బిల్లును అడ్డుకున్నాయని ఆమె మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్

మహిళలకు ఆస్తిలో సమానహక్కు, స్థానిక సంస్థల్లో అవకాశాలు కల్పించారని, ఆ తర్వాత నారా చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాల ద్వారా దాదాపు కోటిమంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేశారని ఆమె గుర్తుచేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సైతం 'తల్లికి వందనం' లాంటి పథకాల ద్వారా మహిళలను అత్యంత శక్తిమంతులుగా తీర్చిదిద్దుతోందని అన్నారు. సమాజంలో సగభాగంఉన్న మహిళల స్థితిగతులు మారాలంటే చట్టసభల్లో వారికి రిజర్వేషన్లు అమలు కావడం అత్యంత ఆవశ్యకమని ఆమె స్పష్టం చేశారు.

## ప్రతిపక్షాల కుట్ర :సాలగ్రామ లక్ష్మీప్రసన్న భాజపా రాష్ట్ర ప్రధానకార్యదర్శి

ప్రధాని నరేంద్ర మోడీగారు చట్టసభల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించాలనే గొప్ప సంకల్పంతో 2023లో మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకువచ్చారు. 2029 ఎన్నికల నాటికే ఈ బిల్లును అమల్లోకి తీసుకురావాలనే ఆలోచనతో పార్లమెంట్‌లో మళ్లీ ప్రవేశపెట్టగా, ప్రతిపక్ష పార్టీలు కుట్రపూరితంగా అడ్డుకుని దీన్ని నిర్వీర్యం చేశాయని బీజేపీ నాయకురాలు సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న తీవ్రంగా విమర్శించారు. ప్రతిపక్షాల ఈ అప్రజాస్వామికతీరుపై దేశవ్యాప్తంగా మహిళలందరూ తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారని, 'మహిళా బిల్లు మాకు కావాలి' అని అన్ని చోట్లా ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## మహిళలకు మేలు : పోతురెడ్డి సునీత (జనసేన)

చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే ఈ బిల్లు దేశ చరిత్రలోనే ఒక గొప్ప ముందడుగు అని జనసేన రాష్ట్ర జాయింట్ సెక్రటరీ శ్రీమతి పోతురెడ్డి సునీత కొనియాడారు. మూడు దశాబ్దాలుగా ఈ బిల్లును అడ్డుకుంటున్న పక్షాలు, దేశ జనాభాలో సగభాగం ఉన్న మహిళల పట్ల ఇంకా చిన్నచూపు ప్రదర్శించడం అత్యంత బాధాకరం అన్నారు. "తమ సొంత కుటుంబాలకు చెందిన మహిళలు మాత్రమే రాజకీయంగా ఎదగాలి, సమాజంలోని ఇతర స్త్రీలు డెసిషన్ మేకింగ్ స్థాయికి రాకూడదు" అనే స్వార్థపూరిత ఆలోచనే ప్రతిపక్షాలచర్యల్లో స్పష్టంగా కనిపిస్తోందని ఆమె తీవ్రంగా విమర్శించారు. మహిళలంతా కలిసి ఓట్లు వేస్తేనే నేడు చట్టసభల్లో కూర్చున్న ఆయా పార్టీల నేతలు, రేపు మళ్లీ ఏ మొహం పెట్టుకుని మహిళలను ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. రిజర్వేషన్ సాధించుకునేంత వరకు ఏకతాటిపై నిలబడి పోరాటం చేస్తామని ఆమె హెచ్చరించారు.

## మహిళల ఆగ్రహం: నిషితా రాజ్ (మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు):

గత పది రోజులుగా దేశ మహిళలందరూ ఎంతో ఆశగా ఎదురుచూసిన 33 శాతం రిజర్వేషన్ బిల్లును ప్రతిపక్షాలు తిరస్కరించడాన్ని భారతీయ మహిళలందరూ నిశితంగా గమనిస్తున్నారని మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి నిషితా రాజ్ పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తొలిసారిగా దేశంలో పురుషుల కంటే మహిళల నిష్పత్తి పెరిగిందని, ఇది కేంద్ర ప్రభుత్వ 'స్టాండప్ ఇండియా', 'ముద్రా లోన్స్' వంటి అభివృద్ధి పథకాల వల్లే సాధ్యమైందని ఆమె గుర్తుచేశారు. కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీ, టీఎంసీ, డీఎంకే వంటి పార్టీలు తమ కుటుంబ రాజకీయాలను మాత్రమే కొనసాగించాలనే కుట్రతో దేశ మహిళలకు తీరని అన్యాయం చేశాయన్నారు. ప్రతిపక్షాల తీరుకు నిరసనగా విజయవాడలో జరిగే 'మహా ఆక్రోశ ర్యాలీ' ద్వారా మహిళల సత్తా చాటుతామని, ప్రతిపక్షాలకు రాబోయే రోజుల్లో గట్టి బుద్ధి చెబుతామని ఆమె హెచ్చరించారు.

★★★



# భాజపా ఆవిర్భావం ఒక జాతీయ పునర్నిర్మాణ ప్రారంభం

## విజయవాడలో ఘనంగా బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




"భారతీయ జనతా పార్టీ కేవలం ఒక రాజకీయ పక్షం కాదు, అదొక జాతీయ నిర్మాణ యజ్ఞం. దేశ ప్రయోజనాలే పరమావధిగా ఆవిర్భవించిన మన పార్టీ నేడు 46 వసంతాలు పూర్తి చేసుకుని 47వ ఏట అడుగుపెడుతున్న చారిత్రక తరుణంలో ప్రతి కార్యకర్త వికసిత భారతం దిశగా పునరంకితం కావాలి" అని భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. విజయవాడలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించిన పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. గడిచిన ఏడున్నర దశాబ్దాల సైద్ధాంతిక ప్రయాణాన్ని, పార్టీ సాధించిన అద్భుత విజయాలను, భవిష్యత్ లక్ష్యాలను ఆయన సోదాహరణంగా వివరించారు. 47వ సంఖ్యకు ఉన్న విశిష్టతను వివరిస్తూ, ఆధ్యాత్మికంగా, పౌరాణికంగా ఈ సంఖ్యకు ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. నిష్కామ కర్మతో, ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా కష్టపడి పనిచేసే వారికి ఈ సంఖ్య అద్భుతమైన ఫలితాలను అందిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఒక గొప్ప పరివర్తనకు, చారిత్రక మార్పుకు నాందిపలికే సమయంలో ఈ సంఖ్యను వాడుతుంటారని, ఆ విధంగా భాజపా 47వ ఏట అడుగుపెడుతున్న ఈ తరుణం దేశ, ప్రపంచ చరిత్రలో ఒక గొప్ప మార్పుకు సంకేతంగా నిలుస్తోందని ఆయన ఉద్ఘాటించారు. 1951 అక్టోబర్ 21న డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ నేతృత్వంలో 'భారతీయ జనసంఘ్'గా ప్రారంభమైన ఈ సైద్ధాంతిక ప్రస్థానం నేటికి సరిగ్గా 75 వసంతాలు పూర్తి చేసుకుందని గుర్తుచేశారు. తదనంతరం 1980 ఏప్రిల్ 6న 'భారతీయ జనతా పార్టీ'గా రూపాంతరం చెంది, నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా, భారతదేశపు గతిని మార్చే అజేయ శక్తిగా ఎదిగిందని ఆయన సగర్వంగా ప్రకటించారు.

జాతి నిర్మాణమే పార్టీ పరమావధి అని మాధవ్ స్పష్టం చేశారు. సుమారు వెయ్యి సంవత్సరాల పాటు పరాయి పరిపాలనలో మగ్గిపోయిన భారతదేశాన్ని, ఆ బానిసత్వపు జాడ్యాల నుంచి పూర్తిగా విముక్తి చేసి, ఒక శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దాలనేదే భాజపా ఆవిర్భావ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. 1947లో స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో కేవలం మతం ఆధారంగా జరిగిన దేశ విభజన, దాని వల్ల రగిలిన మత విద్వేషాల కారణంగా జరిగిన అపార నష్టం మరెన్నడూ దేశంలో పునరావృతం కాకూడదని పార్టీ పటిష్టమైన పునాదులు వేసుకుందన్నారు. దేశమంతా ఒకటే, ప్రజలంతా ఒకటే, దేశానికొకటే చట్టం అనే ఉన్నతమైన నినాదంతో, ప్రాంతీయ, కుల, మత, భాషా వైషమ్యాలకు తావులేకుండా ఐక్య భారతాన్ని నిర్మించడమే పార్టీ ప్రధాన అజెండా అని ఆయన తేల్చి చెప్పారు. ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూస్తే వారి వెన్నులో వణుకు పుట్టేలా కాకుండా, ఒక 'విశ్వ గురువు' స్థానంలో ఉంచి ఎంతో శ్రద్ధతో, గౌరవంతో చూసేలా దేశాన్ని తీర్చిదిద్దాలన్నారు. అదే సమయంలో ఈ దేశాన్ని ఆక్రమించుకోవాలనో, బానిసగా చేసుకోవాలనో ఎవరైనా దుస్సాహసం చేస్తే, వారిని వెంటనే తరిమికొట్టే 'శక్తిశాలి భారత్'గా ఆవిర్భవించాలనేది పార్టీ సిద్ధాంతమని ఆయన పునరుద్ఘాటించారు. అందుకే 'నేషన్ ఫస్ట్, పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్' అనే నినాదంతో పార్టీ కార్యకర్తలు నిరంతరం శ్రమిస్తున్నారని ఆయన ప్రశంసించారు.

పార్టీ 75 ఏళ్ల ప్రయాణంలో బలిదానాలు, పోరాటాలతో నిర్మితమైన పునాదులను ఆయన స్మరించుకున్నారు. దేశానికి ఎప్పుడు ముప్పు వాటిల్లినా, అప్పటి ప్రభుత్వాలు దేశ వ్యతిరేక నిర్ణయాలు తీసుకున్నా వీధుల్లోకి వచ్చి అలుపెరగని పోరాటం చేసిన ఘన చరిత్ర భాజపా సొంతమన్నారు. సరిహద్దుల్లో సైనికులు పోరాడితే, పురవీధుల్లో కార్యకర్తలు దేశం కోసం పోరాడారని కొనియాడారు. కాశ్మీర్ పూర్తి స్థాయిలో భారతదేశంలో అంతర్భాగం కావాలని 'చలో కాశ్మీర్' పేరిట చేసిన ఉద్యమంలో పార్టీ తొలి అధ్యక్షుడు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ చేసిన బలిదానం ప్రతి కార్యకర్తకూ స్ఫూర్తిదాయకమన్నారు. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజపేయి లాంటి మహనీయుల అలుపెరగని కృషితో పార్టీ దశదిశలా విస్తరిం

చిందన్నారు. పోర్చుగీసు పాలనలో మగ్గుతున్న గోవా విముక్తి కోసం ఆలిండియా జనరల్ సెక్రెటరీ జగన్నాథరావు జోషి నేతృత్వంలో జనసంఘ్ కార్యకర్తలు ప్రాణాలకు తెగించి పోరాడారని, ఈ ఉద్యమంలో 14 మంది కార్యకర్తలు పోర్చుగీసు తూటాలకు బలయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వారి త్యాగఫలితంగానే 1961లో గోవా భారత్‌లో విలీనమైందన్నారు. బేరుబారి, కచ్ వంటి సున్నితమైన ప్రాంతాలను పొరుగు దేశాలకు ధారాదత్తం చేయడాన్ని పార్టీ తీవ్రంగా వ్యతిరేకించిందని ఆయన గుర్తుచేశారు. 1962 చైనా యుద్ధ సమయంలో ఢిల్లీ ట్రాఫిక్ నియంత్రణ నుంచి రక్తదాన శిబిరాల వరకు ఆర్ఎస్ఎస్, జనసంఘ్ కార్యకర్తలు విశేష సేవలందించారన్నారు. 1965 పాకిస్తాన్ యుద్ధంలో లాహోర్ పై దండయాత్ర చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసి, యుద్ధ విజయానికి పరోక్షంగా కారణమయ్యారని ఆయన తెలిపారు. దేశ భద్రత కోసం 'అణుబాంబు' ఆవశ్యకతను తొలుత గుర్తించి డిమాండ్ చేసిన ఏకైక పార్టీ జనసంఘ్ అని ఆయన స్పష్టం చేశారు.

1975లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దేశంపై ఎమర్జెన్సీ చీకటి రోజులను రుద్దినప్పుడు, ప్రజాస్వామ్య పరిరక్షణకోసం రాజీలేని పోరాటం చేసింది కేవలం జనసంఘ్ మాత్రమేనని ఆయన గుర్తు చేశారు. ఇతర ప్రతిపక్ష పార్టీలు లొంగిపోయినా, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, భారతీయ జనసంఘ్, అఖిల భారత విద్యార్థి పరిషత్ లు 19 నెలల పాటు నిర్విరామంగా ఉద్యమించాయని వివరించారు. సుమారు 50,000 మంది కార్యకర్తలు జైళ్లలో మగ్గారని, మరో 20,000 మంది దేశవిదేశాల్లో అజ్ఞాతంలో ఉండి పోరాడారని, ఈ పోరాట ఫలితమే దేశంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని ఆయన పేర్కొన్నారు. ఇది ఆధునిక భారత చరిత్రలో రెండవ స్వాతంత్ర్య పోరాటంగా నిలిచిపోయిందన్నారు.

సుదీర్ఘ పోరాటాల అనంతరం దేశంలో బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగిన భాజపా, 1996లో తొలిసారి అటల్ బిహారీ వాజపేయి నేతృత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని, ఆ తర్వాత 1999లో సంపూర్ణ మెజారిటీ తో ఏర్పడిన ప్రభుత్వం 'సుపరిపాలన'కు అసలైన అర్థం నేర్పిందని మాధవ్ కీర్తించారు. పోఖ్రాన్ అణు పరీక్షలతో దేశాన్ని అణ్వస్త్ర శక్తిగా నిలపడం, కార్గిల్ యుద్ధంలో శత్రువులను మట్టికరిపించడం వాజపేయి ప్రభుత్వ ఘనతలుగా ఆయన అభివర్ణించారు. తదనంతరం గుజరాత్ ముఖ్యమంత్రిగా శ్రీ నరేంద్ర మోడీ వరుసగా మూడు సార్లు అందించిన అభివృద్ధి నమూనా యావత్ దేశాన్ని ఆకర్షించిందని, ఆయన నాయకత్వంలో 2014లో భాజపా 282 స్థానాలతో సొంతంగా మెజారిటీ సాధించి చారిత్రాత్మక విజయం నమోదు చేసిందని గుర్తుచేశారు. మోడీ గారి నేతృత్వంలో దశాబ్దాలుగా అపరిష్కృతంగాఉన్న ఎన్నో జటిలమైన సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు, అయోధ్యలో భవ్యమైన రామ మందిర నిర్మాణం, ఉమ్మడి పౌర చట్టం దిశగా అడుగులు పడటం దీనికి నిదర్శనమన్నారు. చిట్టచివరి వ్యక్తికి కూడా ఫలాలు అందేలా సుమారు 168 సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. దేశంలో విద్యుత్ లేని గ్రామం, కుళాయి నీరు, మరుగుదొడ్డి లేని ఇల్లు ఉండకూడదనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం పని చేస్తోందని, ఈ అంకితభావమే 2024లో ముచ్చటగా మూడోసారి పార్టీని అధికార పీఠంపై కూర్చోబెట్టిందని ఆయన విశ్లేషించారు. ఉగ్రవాద స్థావరాలపై సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్ ద్వారా దేశ సార్వభౌమాధికారాన్ని రక్షించడంలో ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీపడేది లేదని శత్రువులకు స్పష్టమైన సందేశం పంపామన్నారు. నేడు ప్రపంచంలో ఏ యుద్ధ సంక్షోభం వచ్చినా తలొగ్గకుండా, స్వతంత్ర విదేశీ దౌత్యంతో దేశ ప్రయోజనాలను కాపాడుకుంటున్న ఘనత మోడీ ప్రభుత్వానిదేనని ఆయన ప్రశంసించారు.



దేశ స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాల నాటికి అనగా 2047 కల్లా భారతదేశాన్ని ఒక అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనేదే "వికసిత భారతం" లక్ష్యమని మాధవ్ ఉద్ఘాటించారు. "సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్" నినాదంతో ప్రతి పౌరుడినీ దేశ నిర్మాణంలో భాగస్వాములను చేయాలన్నారు. ఈ మహోన్నత లక్ష్యాన్ని ఆంధ్రప్రదేశ్ లో ప్రతి గడపకూ తీసుకెళ్లేందుకే రాష్ట్ర భాజపా 'మన ఊరు – మన జెండా' అనే విశేష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఆయన ప్రకటించారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం

తరువాయి 51 లో....

# దేశాభివృద్ధే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు



## గుంటూరు జిల్లా మోతడకలో 'మన ఊరు - మన జెండా' కార్యక్రమం

భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గుంటూరు జిల్లా తాడికొండ మండలం మోతడక గ్రామంలో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ముఖ్య అతిథిగా హాజరై, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. తాడికొండ మండల బీజేపీ అధ్యక్షులు బండ అశోక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో, జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావుతో పాటు పలువురు సీనియర్ నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రం అమలు చేస్తున్న పథకాలను, మోతడక గ్రామానికి అందించిన నిధులను పీవీఎన్ మాధవ్ ప్రజలకు సవివరంగా వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 16 వేల గ్రామాల్లో పార్టీ పతాకాలను ఆవిష్కరించే 'మన ఊరు – మన జెండా' కార్యక్రమానికి పీవీఎన్ మాధవ్ మోతడక గ్రామం నుంచే శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో పార్టీ జెండా దిమ్మెలపై వినూత్నంగా క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ క్యూఆర్ కోడ్‌ను తమ మొబైల్ ఫోన్ల ద్వారా స్కాన్ చేస్తే చాలు.. గ్రామాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎన్ని నిధులు కేటాయించిందో గ్రామస్తులందరూ పారదర్శకంగా తెలుసుకోవచ్చని ఆయన వివరించారు. ప్రతి ఇంటికీ బీజేపీ జెండాను ఎగురవేసి, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులదేనని ఆయన దిశానిర్దేశం చేశారు. 47 సంవత్సరాల కాలంలో బీజేపీ పార్టీ దేశంకోసం ఏమి చేసిందో సగర్వంగా ప్రజలకు వివరిస్తోందన్నారు.

మోతడక అభివృద్ధికి కేంద్రం నుంచి రూ.3 కోట్లు తాడికొండ నియోజకవర్గంలోని మోతడక గ్రామంలో 'వికసిత భారత్' పేరుతో కేంద్రం అనేక అభివృద్ధి పథకాలను అమలు చేస్తోందని మాధవ్ తెలిపారు. ఒక్క మోతడక గ్రామాభివృద్ధికే కేంద్ర ప్రభుత్వం సుమారు రూ.3 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిందని ఆయన ప్రకటించారు. గ్రామాల్లో అమలవుతున్న అభివృద్ధి పనుల్లో 90 శాతం నిధులు కేంద్రానివేనని, కేవలం 10 శాతం నిధులు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందని స్పష్టం చేశారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో 'డబుల్ ఇంజిన్ సర్కార్' పేదల సంక్షేమమే ఏకైక ధ్యేయంగా అడుగులు వేస్తోందని ఆయన ఉద్ఘాటించారు.

### మహిళల ఆత్మగౌరవం.. ఇంటింటికీ తాగునీరు

సామాన్య మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పేదల కష్టాలు తెలుసునని, ముఖ్యంగా పేద మహిళలు పడుతున్న ఇబ్బందులను కళ్లారా చూసిన ఆయన 'స్వచ్ఛ భారత్' మిషన్‌ను ప్రవేశపెట్టారని మాధవ్ ప్రశంసించారు. దేశవ్యాప్తంగా 80 కోట్ల మరుగుదొడ్లను నిర్మించి మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడారన్నారు. మోతడక గ్రామంలో సైతం ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మాణం జరిగిందని పేర్కొన్నారు. గతంలో తాగునీటి కోసం బావులు, పంపులవద్ద మహిళలు కిలోమీటర్ల మేర నడిచి పడిన కష్టాలను తొలగించేందుకు 'జల జీవన్ మిషన్' తీసుకువచ్చామన్నారు. ఈ మిషన్ కింద మోతడక గ్రామానికి ఏకంగా రూ. 1.24 కోట్లు కేటాయించి, ప్రతి ఇంటికీ ఉచితంగా ట్యాప్ కనెక్షన్ అందించామని ఆయన వివరించారు. నరేంద్ర మోడీ ఆలోచనల వల్లే ఈ మార్పులు సాధ్యమయ్యాయని హైలైట్ చేశారు. అలాగే, 40 ఏళ్లు దాటిన మహిళలను సర్వైకల్ క్యాన్సర్ నుంచి రక్షించేందుకు ఉచిత నివారణ

పథకాన్ని కేంద్రం అమలు చేస్తోందని గుర్తుచేశారు.

వైద్యం, గృహనిర్మాణం, ఉపాధి 'ఆయుష్మాన్ భారత్' పథకం కింద ప్రమాద బీమా, మెడికల్ ఇన్సూరెన్స్‌కింద ప్రతి పేద కుటుంబానికి రూ.5 లక్షల వరకు కేంద్రం ఉచిత వైద్య సేవలు అందిస్తోందని మాధవ్ తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల ద్వారా గ్రామీణ ప్రజలకు వైద్య సదుపాయాలు మెరుగయ్యాయన్నారు. కోవిడ్ లాంటి విపత్కర సమయంలో ఒక్క మోతడక గ్రామంలోనే 3000కు పైగా వ్యాక్సిన్లు అందించామని, పిల్లలకు ఉచిత టీకాలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని వివరించారు. 'ప్రధానమంత్రి ఆవాస్ యోజన' ద్వారా మోతడక గ్రామంలో 174 పక్కా ఇళ్లను మంజూరు చేసి పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం కింద గ్రామంలో 685 మందికి 120 రోజుల పాటు పని దినాలు కల్పించామని తెలిపారు.

### విద్యార్థులకు, చిన్నారులకు భరోసా

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా బాలింతలకు ఉచిత మందులు, పిల్లల ఆరోగ్య రక్షణ కోసం పోషణ్ అభియాన్ కింద బాలామృతం లాంటి బలవర్ధకమైన ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నామని, గ్రామంలో స్మశాన వాటిక అభివృద్ధికిసైతం రూ.35 లక్షలు కేటాయించామని ఆయన వివరించారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యం 'సబ్‌కా సాత్ – సబ్‌కా వికాస్' నినాదంతో మోడీ సర్కార్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడి గడపకూ చేరుతున్నాయని మాధవ్ హర్షం వ్యక్తం చేశారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా (వికసిత భారత్) మార్చడానికి కేంద్ర ప్రభుత్వం నడుం బిగించిందని, ఈ యజ్ఞంలో గ్రామ గ్రామాన ప్రజలంతా బీజేపీలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధే దేశాభివృద్ధికి పునాది అని ఆయన పునరుద్ఘాటించారు.



తాడికొండ బీజేపీ మండల అధ్యక్షులు బండ అశోక్ సభాధ్యక్షతన జరిగిన ఈ విస్తృత స్థాయి సమావేశంలో..కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులుపనతల సురేష్, సయ్యద్ భాషా, తాడికొండ వ్యవసాయ మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ రమాదేవి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మంచికలపూడి గంగాధర్‌రావు, మండల ప్రధాన కార్యదర్శులు గూడూరు ప్రదీప్, జవ్వాది సురేష్, ఉపాధ్యక్షురాలు కొణతం శ్రీదేవి పాల్గొన్నారు. అలాగే జిల్లా కార్య వర్గసభ్యులు కోటసాంబశివరావు, యువమోర్చా నేతలు వెంకట కృష్ణ, ఆరుద్ర గోపి, షేక్ బిలాల్, మార్గా నరేంద్ర, కంతేటి బ్రహ్మయ్య, వైవి సుబ్బా రావు, దర్శనం శ్రీనివాస్, కొత్తూరు వెంకట సుబ్బారావు, ఎర్ర యశ్వంత్ తదితరులతో పాటు తుళ్ళూరు, మేడికొండూరు మండలాల అధ్యక్షులు, పలువురు నాయకులు, భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ★★★

అధికారంలో ఉన్న ఈ తరుణంలో, భాజపా తన ఉనికిని ప్రతి గ్రామానికి విస్తరించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నిర్దేశించిన ప్రధాన లక్ష్యాలను ఆయన కార్యకర్తలకు వివరించారు. రాష్ట్రంలోని ప్రతిపల్లెలో, ప్రతి కూడలిలో భారతీయ జనతా పార్టీ జెండా సగర్వంగా ఎగరాలని, ప్రతి కార్యకర్త పార్టీ కండువా కప్పుకోవడం గర్వంగా భావాలని ఆయన పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం, మౌలిక సదుపాయాల కల్పన కోసం చేస్తున్న కృషిని ప్రజలకు కళ్లకు కట్టినట్లు వివరించాలని దిశానిర్దేశం చేశారు. అర్హులైన ప్రతి పేదవాడికి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో వారికి సహాయపడాలని,

## పునర్నిర్మాణ ప్రారంభం

ఆ తద్వారా ప్రజల మద్దతును కూడగట్టాలని ఆయన సూచించారు. రాజకీయాలు అంటే భాజపాకి కేవలం అధికారం కోసం చేసే వృత్తి కాదని, ఇదొక జాతీయ నిర్మాణ యజ్ఞమని ఆయన స్పష్టం చేశారు. డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ లాంటి మహనీయుల త్యాగాలను స్మరిస్తూ, త్రికరణ శుద్ధిగా 'మన ఊరు – మన జెండా' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. వికసిత భారతం, వికసిత ఆంధ్రప్రదేశ్, వికసిత గ్రామాలు అనే ఉన్నత లక్ష్యంతో ప్రతి కార్యకర్త అంకితభావంతో ముందుకు సాగాలని రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ తన ప్రసంగాన్ని ముగించారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ముందుగా భాజపా నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పనతల సురేష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ఈ ఒక కులానికి, ప్రాంతానికి మాత్ర మే నాయకుడు కాదని ఆయన సర్వమానవులకు నాయకుడిగా అభివర్ణించారు. దేశంలోని ప్రతి ఒక్కరు కూడా స్వేచ్ఛగా తన ఓటు హక్కును వినియోగించుకోవడానికి, పార్లమెంటులో మహిళా బిల్లు వంటివి ఆమోదానికి ఆయనే కారణమని అన్నారు.

అంబేద్కర్ ఆశయాలను నరేంద్రమోడీ అమలు చేస్తున్నారన్నారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత, పేదలకు, దళితులకు అంత్యోదయ కింద చిట్టచివరివ్యక్తి వరకు కూడా ప్రతి ఫలాలు అందే విధంగా కృషిచేస్తున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడ్డాక భాజపా రాష్ట్ర అధ్యక్షులు పీవిఎన్ మాధవ్ ఆధ్వ ర్యంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కార్యాచరణ రూపొందించి దానిని అమలు చేస్తున్నట్లు వివరించారు. భాజపా ఎన్‌టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరాం మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారత దేశానికి అత్యున్నతమైన రాజ్యాంగాన్ని అందిం చిన వంటి మహనీయుడు, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌గా ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ పిలుపు మేరకు, 13వ తేదీన అంబేద్కర్ గారి విగ్రహాలను నీటితో శుభ్రపరిచి, దీపప్రజ్వలన చేసి ఘనంగా పుష్పాంజలి ఘటించాం. ఈరోజు తుమ్మలపల్లి కళాక్షేత్రం దగ్గర ఆయన నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేయడం ఘన నివాళులు అర్పించినట్లు చెప్పారు. "కుల పునాదులపై ఎవరు కూడా నీతిని, జాతిని నిర్మించలేరు" అని గట్టిగా నినదించిన గొప్ప ఆదర్శమూర్తి బాబాసాహెబ్ అంబేద్కర్‌గా పేర్కొన్నారు. నిమ్న జాతిలో పుట్టి తాను పడ్డ కష్టాలు, అస్పృశ్యత, అనేక ఇబ్బం దులు భావితరాలు కూడా పడకూడదు అనే ఉద్దేశంతోనే ఈ యొక్క బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషిచేశారు. జనహిత వాహిని అనేటువంటి సంస్థను స్థాపించి అనగారిన ప్రజల అభ్యున్నతి కోసం సేవలు చేయడమే కాకుండా, ప్రజలందరూ కుల మతాలకు అతీతంగా ఒకటే అనే నినాదాన్ని ఇచ్చారన్నారు మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ గారు కూడా అంత్యోదయ స్ఫూర్తితో పేదరికంలో మగ్గుతున్న బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలి అనే ఉద్దేశంతో ముందుకువెళ్తున్నారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అయినటువంటి మేము కూడా అంబేద్కర్ గారి ఆశయ సాధన దిశగా కంకణబద్ధులమై ఉన్నాం.

దేశ ప్రజలందరికీ స్ఫూర్తిదాయకమైన ఆయన నినాదం "అందరూ విద్యను అభ్యసించండి, సంఘటితం కండి, పోరాడండి". దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నటువంటి యువకులు అందరు కూడా భావితరాలకు ఈ యొక్క సందేశాన్ని, ఆదర్శాన్ని ముందుకు తీసుకెళ్లాలి అని తెలియజేసుకుంటున్నాను.

★ ★ ★



# మహిళా రిజర్వేషన్ బిల్లే అంబేద్కర్‌కు నిజమైన నివాళి - మాధవ్

అణగారిన, దళిత వర్గాల అభ్యున్నతికి, అలాగే మహిళల సాధికారతకు తన యావత్ జీవితాన్ని అంకితం చేసిన మహానేత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రస్థానం అందరికీ ఆదర్శనీయమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపీవీఎన్ మాధవ్ కొనియాడారు. ఆ మహానేతకు నివాళులు అర్పిస్తూ ప్రసంగించారు.



**ప్రధాని మోడీకి స్ఫూర్తి:** నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తొలిరోజున, తాను ఆ ఉన్నత స్థానంలో ఉండటానికి డాక్టర్ అంబేద్కరే కారణ మని సగర్వంగా ప్రకటించారని మాధవ్ గుర్తుచే శారు. ఏప్రిల్ 14వ తేదీన కేవలం సెలవు దినం గా పరిగణించకుండా, ప్రతిఒక్కరూ తమ కార్యా లయాల్లో అంబేద్కర్ జీవితంపై అధ్యయనం చేయాలని ప్రధాని పిలుపునిచ్చారని పేర్కొన్నారు.

**పంచ తీర్థాల అభివృద్ధి :** ఢిల్లీలో ఇంటర్నేషనల్ అంబేద్కర్ సెంటర్‌ను నిర్మించడంతో పాటు, ఆయన పుట్టి, పెరిగి, చదువుకుని, బౌద్ధాన్ని స్వీకరించి, తుది శ్వాస విడిచిన ఐదు ముఖ్యమైన ప్రదేశాలను కేంద్ర ప్రభుత్వం 'పంచ తీర్థాలు'గా అభివృద్ధి చేసిందని వివరించారు. మాహో నుంచి ఆయన అంత్యక్రియలు జరిగిన ప్రాంతం వరకు అన్నీ పుణ్యక్షేత్రాలుగా మార్చారన్నారు. చదువు, పోరాటమే ఆయుధాలు: విద్య, అధ్యయనం, పోరాటం ద్వారానే అణగారిన వర్గాలకు ఉన్నతి లభిస్తుందని అంబేద్కర్ బలంగా విశ్వసించారని తెలిపారు. ఆయన ఏ విధంగా చదువుకున్నారు, ఎలా పోరాడారు, ప్రజలను ఎలా సమీకరించారు అనే మూడు అంశాలను నేటి సమాజం స్ఫూర్తిగా తీసుకుంటే అన్ని సమస్యలకూ పరిష్కారం దొరుకుతుందన్నారు. అందుకే పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని ఆయన సూచించారు.

వికసిత భారతానికి ఆలంబన: ప్రపంచ సమస్యలన్నింటికీ డాక్టర్ అంబేద్కర్ ఆలోచనా సరళే మార్గదర్శకమని బీజేపీ రూఢిగా భావిస్తోందన్నారు. ప్రతి ఏటా ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా ఒక ఏకాత్మతను సాధించి, భారతదేశాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలపడానికి 'వికసిత భారత్' లక్ష్య సాధనకు ఆ మహానేత ఆశయాలే తమకు ఆలంబనగా స్పష్టంచేశారు.



**చారిత్రాత్మక మహిళా బిల్లు :** 1936లోనే లేబర్ యాక్ట్ ద్వారా మహిళలకు హక్కులు కల్పించి, వారి సాధికారతకు తొలి అడుగు వేసిన దార్శనికుడు అంబేద్కర్ అని కీర్తించారు. ఆయన అడుగుజాడ ల్లో నడుస్తూ, చట్టసభల్లో (శాసనసభ, లోక్‌సభ) మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును ప్రధాని మోడీ తీసుకురావడం ఒక చారి త్రాత్మక నిర్ణయమని మాధవ్ హర్షం వ్యక్తం చేశా రు. చిత్తశుద్ధితో అంబేద్కర్ చూపిన మార్గంలోనే తాము నడుస్తామని పేర్కొన్నారు.

# విజయాల్లో పౌరుల క్రియా శీలక భాగస్వామ్యం కీలకం

**2026 ఏప్రిల్ 26 వ తేదీ న జరిగిన 'మన్ కీ బాత్' కార్యక్రమం 133 వ భాగంలో ప్రధాన మంత్రి శ్రీనరేంద్రమోడీ ప్రసంగం**

దేశప్రగతి, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, అపురూపమైన సాంస్కృతిక వారసత్వం, నవ యువత సాధిస్తున్న అద్భుత విజయాల గురించి వివరించారు. భారతదేశం ఉజ్వలమైన భవిష్యత్తువైపు వేస్తున్న ప్రతి అడుగులోనూ సాధారణ పౌరుల క్రియాశీలక భాగస్వామ్యం ఎంత కీలకమో ఆయన ఈ ప్రసంగంద్వారా కళ్ళకు కట్టినట్లు వివరించారు.



## అణు విద్యుత్ రంగంలో స్వదేశీ సాంకేతి కతతో చారిత్రాత్మక మైలురాయి

భారతదేశం ఎల్లప్పుడూ విజ్ఞానశాస్త్రాన్ని దేశ సామాజిక, ఆర్థిక పురోగతికి ప్రధాన సాధనంగా భావిస్తూ వస్తోంది. ఈ దార్శనికతతోనే మనదేశ శాస్త్రవేత్తలు పౌరఅణు కార్యక్రమాన్ని ఎంతో విజయవంతంగా ముందుకు తీసుకువెళ్తున్నారు. మన శాస్త్రవేత్తలు చేస్తున్న నిరంతరశ్రమ దేశ నిర్మాణంలో, పారిశ్రామికవృద్ధిలో, ఇంధన భద్రత, ఆరోగ్య సంరక్షణ రంగంలో విప్లవాత్మకమైన మార్పులకు నాంది పలికింది. ఈ క్రమంలో తమిళనాడులోని కల్పక్కంలోఉన్న 'ఫాస్ట్‌బ్రీడర్ రియాక్టర్' విజయవంతంగా 'క్రిటికాలిటీ' దశను చేరుకోవడం యావత్ దేశానికి గర్వకారణం. క్రిటికాలిటీ అనేది ఒక అణు రియాక్టర్‌లో మొట్టమొదటిసారిగా స్వీయ–నిర్వహణ అణు శృంఖలచర్య ప్రారంభమయ్యే అత్యంత కీలకమైన ప్రాథమిక దశ. ఇది రియాక్టర్ తన కార్యాచరణ దశలోకి ప్రవేశించిందని కచ్చితంగా సూచిస్తుంది. ఈ ప్రతిష్ఠాత్మక అణు రియాక్టర్ రూపకల్పన పూర్తిగా స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో జరగడం గొప్పవిశేషం. ఇది కేవలం విద్యుత్‌ను ఉత్పత్తి చేయడమే కాకుండా, భవిష్యత్తు అవసరాల కోసం కొత్త ఇంధనాన్ని కూడా స్వయంగా ఉత్పత్తి చేసే వినూత్న వ్యవస్థ. 2024 మార్చిలో కల్పక్కం రియాక్టర్‌లో కోర్ లోడింగ్ ప్రక్రియను తాను స్వయంగా వీక్షించిన అనుభూతిని గుర్తుచేసుకుంటూ శాస్త్రవేత్తలందరికీ అభినందనలు తెలియజేశారు.

## పవన - పునరుత్పాదక శక్తి: ప్రగతిని నడిపిస్తున్న అదృశ్య ఇంధనం

మన ప్రాచీన గ్రంథాలు గాలిని కేవలం ఒక భౌతిక మూలకంగా కాకుండా, ఒక జీవశక్తిగా అభివర్ణించాయి. 'వాయుర్వా ఇతి వ్యష్టిః, వాయురవై సమష్టిః' అనే ఆర్యోక్తి ఈ సత్యాన్నే తెలియజేస్తుంది. నేడు పవన శక్తి భారతదేశ ప్రగతి రథచక్రాలను పర్యావరణ హితంగా ముందుకు నడిపిస్తోంది. పవన ఇంధన ఉత్పాదనలో భారతదేశం 56 గిగావాట్ల భారీ సామర్థ్యాన్ని దాటి, ప్రపంచంలోనే నాల్గవ స్థానంలో నిలవడం మన ఇంజనీర్ల నైపుణ్యానికి ప్రతీక. గడిచిన ఒక్క సంవత్సర కాలంలోనే దాదాపు 6 గిగావాట్ల కొత్త ఉత్పాదన సామర్థ్యాన్ని అదనంగా సాధించడం విశేషం. గుజరాత్, తమిళనాడు, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాలు ఈ రంగంలో అగ్రగామిగా ఉంటూ మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. ఒకప్పుడు కేవలం ఎడారులుగా మిగిలిపోయిన గుజరాత్‌లోని కచ్, పాటన్, బనాస్ కాంతా లాంటి ప్రాంతాలు నేడు పునరుత్పాదక ఇంధన పార్కులతో కళకళలాడుతున్నాయి. దీనివల్ల స్థానిక యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు వస్తున్నాయి. విద్యుత్ పొదుపు స్వచ్ఛమైన పునరుత్పాదక ఇంధన వినియోగం మనందరి ప్రాథమిక బాధ్యత అని ప్రధాని గుర్తుచేశారు.

## బుద్ధ పౌర్ణమి: ప్రపంచ శాంతి, కరుణ, పర్యావరణ స్పృహ

మే నెల ఆరంభంలో వచ్చే బుద్ధ పౌర్ణమి పండుగ కేవలం పవిత్రదినం మాత్రమేకాదు, గౌతమ బుద్ధుడు ప్రపంచానికి అందించిన కరుణ, శాంతి సందేశాలను స్మరించుకునే దినం. నేటి ప్రపంచం అడుగడుగునా ఎదుర్కొంటున్న ఉద్రిక్తతలు, యుద్ధ వాతావరణం మధ్య బుద్ధుని బోధనలు మునుపెన్నడూ లేనంతగా ఆవశ్యకంగా మారాయి. ఈ బౌద్ధ తత్వాన్ని విశ్వవ్యాప్తం చేయడంలో భాగంగా, దక్షిణ అమెరికాలోని చిలీలో డ్రబ్ పోన్ ఓత్జర్ రిన్ పోచే గారి (లడఖ్ వాసి) ఆధ్వర్యంలో ఒక సంస్థ ప్రజల దైనందిన జీవితాల్లో ధ్యానాన్ని, కరుణను పెంపొందిస్తోంది. బౌద్ధ సంప్రదాయం ఎల్లప్పుడూ మనిషిని ప్రకృతితో మమేకమై జీవించమని చెబుతుంది. ఇందుకు నిదర్శనంగా మన దేశంలోని కర్ణాటకలోగల కర్మమఠం 100 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో 700కు పైగా అరుదైన దేశీయ వృక్షాలతో ఒక సజీవ అటవీ ప్రాంతాన్ని సంరక్షిస్తూ ఆదర్శంగా నిలుస్తోంది.

## బీటింగ్ రిట్రీట్ వేడుకలు- భారతీయ సంగీతంతో సాయుధ దళాల వైభవం

జనవరి 23వ తేదీ నుండి మహాత్మా గాంధీ వర్ధంతి అయిన జనవరి 30వ తేదీ వరకు జరిగే గణతంత్ర మహోత్సవాల్లో 'బీటింగ్ రిట్రీట్' అత్యంత ఆకర్షణీయమైన ఘట్టం. గత కొన్నేళ్లుగా ఈవేడుకల్లో భారతీయ సంగీత సంప్రదాయాలకు పెద్దపీట వేయడం ద్వారా ఇది సగటు భారతీయుడికి మరింత దగ్గరైంది. వైమానికదళం ప్రదర్శించిన 'సిందూర్ ఫార్మేషన్', నౌకా దళం అద్భుతంగా ప్రదర్శించిన 'మత్స్య యంత్ర ఫార్మేషన్', సైనికబృందం అత్యంత గర్వకారణంగా ప్రదర్శించిన 'వందేమాతరం' 150 సంవత్సరాల ప్రయాణం, క్రికెట్‌లో భారత జట్టు సాధించిన చారిత్రక విజయం అందరి దృష్టిని ఆకర్షించాయి. ఈ అద్భుతమైన ప్రదర్శనలను ప్రజలు ఎప్పుడైనా వీక్షించేలా తొలిసారిగా 'వేవ్స్' ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లో అందుబాటులో ఉంచారు.

## వన్యప్రాణి పరిరక్షణ - మనిషి, ప్రకృతి మధ్య అద్భుతమైన సహకారం

గుజరాత్‌లోని రాన్ ఆఫ్ కచ్ ప్రాంతానికి వర్షాకాలం ముగియగానే లక్షలాది ఫ్లెమింగో పక్షులు వలస వచ్చి ఆ ప్రాంతాన్నంతా అందమైన గులాబీ రంగుతో నింపేస్తాయి. అందుకే ఆప్రాంతానికి 'ఫ్లెమింగో సిటీ' అనే పేరువచ్చింది. స్థానిక ప్రజలు ఈ పక్షులను తమ కుటుంబ సభ్యుల్లా భావించి 'లాఖాజీ బారాతీలు' అని పిలుచుకుంటూ వాటిని సంరక్షిస్తున్నారు. ఉత్తర ప్రదేశ్‌లోని తరాయి ప్రాంతంలో ఏనుగుల దాడులను అరికట్టడానికి స్థానిక గ్రామస్తులు 'గజ్‌మిత్ర' అనే బృందాలుగా ఏర్పడి అత్యంత సమన్వయంతో పనిచేస్తున్నారు. మధ్య భారతదేశంలోని ఛత్తీస్‌గఢ్‌లో కృష్ణజింకల సంఖ్య గణనీయంగా పెరగడం, ఎడారి ప్రాంతాలకు ఆకర్షణగా నిలిచే బట్టమేక పిట్ట పరిరక్షణ కోసం చేపడుతున్న శాస్త్రీయ బ్రీడింగ్ కేంద్రాల ఏర్పాటు ప్రకృతి పట్ల మనిషి బాధ్యతను చాటిచెబుతున్నాయి.

## ఈశాన్య భారతదేశం- వెదురు రంగంలో ఉపాధి, నూతన విప్లవం

2017లో భారత ప్రభుత్వం వెదురును చెట్ల జాబితా నుండి పూర్తిగా తొలగిస్తూ చట్ట సవరణ చేయడం వల్ల ఈశాన్య రాష్ట్రాల్లో వాణిజ్య అవకాశాలు అనూహ్యంగా మెరుగుపడ్డాయి. త్రిపుర రాష్ట్రానికి చెందిన బిజోయ్ సూత్రధార్, ప్రదీప్ చక్రవర్తి వంటి వారు ఆధునిక సాంకేతికతను జోడించి అద్భుతమైన వెదురు ఉత్పత్తులను తయారు చేస్తున్నారు. నాగాలాండ్‌లోని స్వయం సహాయక బృందాలు, 'ఖోరోలో క్రియేటివ్ క్రాఫ్ట్స్' వంటి సంస్థలు వెదురు ఆధారిత ఆహార ఉత్పత్తులు తయారు చేస్తుండగా, మిజోరంలో వెదురు కణజాల సాగు, సిక్కింలో అగరబత్తులు, గృహాలంకరణ వస్తువుల తయారీ జోరుగా సాగుతున్నాయి.

## భారత జాతీయ ఆర్కైవ్స్- డిజిటల్ మాధ్యమంలో చారిత్రక నిధి

భారత జాతీయ ఆర్కైవ్స్ వారు సుమారు 20 కోట్లకు పైగా అత్యంత అరుదైన చారిత్రక పత్రాలను డిజిటలైజ్ చేసి పారదర్శకంగా ప్రత్యేక వెబ్‌సైట్ ద్వారా ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఇందులో బిర్చ్ చెట్ల బెరడుపై రాసిన 7వ శతాబ్దానికి చెందిన గిల్గిత్ తాళపత్రాలు, గ్రిడ్ రూపంలో రచించిన 8వ శతాబ్దపు గ్రంథం 'శ్రీ భువాలయ', 1857లో రాణి లక్ష్మీబాయి తీసుకున్న నిర్ణయాలను తెలిపే లేఖలు ఉన్నాయి. అలాగే నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితం, మదన్ మోహన్ మాలవీయ స్థాపించిన బనారస్ హిందూ విశ్వవిద్యాలయ వివరాలు, రాజ్యాంగసభకు సంబంధించిన అనేక అరుదైన పత్రాలు ఉంచబడ్డాయి

## యూరోపియన్ బాలికల గణిత ఒలింపియాడ్ - చారిత్రక విజయం

ఫ్రాన్స్‌లోని బోర్డో నగరంలో జరిగిన ప్రతిష్టాత్మక 'యూరోపియన్ బాలికల గణిత ఒలింపియాడ్' పోటీల్లో మనదేశానికి చెందిన విద్యార్థినులు చారిత్రక విజయాన్ని నమోదు చేశారు. కేవలం నాలుగున్నర గంటల పరిమిత సమయంలో అత్యంత కఠినమైన సమస్యలను సాధించి, భారత జట్టు 6వ ర్యాంకును సొంతం చేసుకుంది. ముంబైకి చెందిన శ్రేయ ముంద్రా స్వర్ణ పతకం సాధించగా, సంజన చాకో (రజతం), శివాని భరత్ కుమార్ (కాంస్యం), శ్రిమోయి బేరా దేశానికి గర్వకారణంగా నిలిచారు. దేశవ్యాప్తంగా దాదాపు 6 లక్షల మంది విద్యార్థులు ఈ పోటీ కోసం కఠోర శ్రమ చేస్తారు.

## డిజిటల్ జనగణన 2027- పారదర్శకమైన సమాచార సేకరణ


భారతదేశంలో 2027లో జరగబోయే జనగణన కార్యక్రమం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రక్రియ. ఇది పూర్తిగా సరికొత్త డిజిటల్ విధానంలో జరగనుంది. ప్రతి ఇంటికి వచ్చే జనగణన సిబ్బంది మొబైల్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. పౌరులు సిబ్బంది తమఇంటికి రాకకు 15 రోజుల ముందే తమ కుటుంబ సమాచారాన్ని స్వయంగా నమోదు చేసుకునే సదుపాయం కల్పించారు. ఇలా నమోదు చేసుకున్న వారికి ఒక ప్రత్యేక ఐడీ నంబర్ వస్తుంది. ఇప్పటికే స్వీయ-గణన అమలవుతున్న రాష్ట్రాల్లో కోటి 20 లక్షల కుటుంబాల ఇళ్ళ జాబితా పని పూర్తయింది. ఈ సమాచారం అత్యంత గోప్యంగా ఉంటుంది.

## లోకల్ టు గ్లోబల్ - అంతర్జాతీయ మార్కెట్లలో భారతీయ చీజ్

భారతీయ పాడిపరిశ్రమ తన వైవిధ్యభరితమైన విలువ జోడింపులతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతోంది. బ్రెజిల్ దేశంలో జరిగిన అంతర్జాతీయ చీజ్ (జున్ను) పోటీలో రెండు భారతీయ బ్రాండ్‌లు పురస్కారాలు సాధించాయి. జమ్మూ కాశ్మీర్‌లోని గుజ్జర్ సమాజం తయారు చేసే 'కలారి చీజ్', సిక్కిం, లడఖ్‌లలో యాక్ పాలతో తయారు చేసే మృదువైన 'ఛుర్పి', మహారాష్ట్ర, గుజరాత్‌లలో ప్రసిద్ధి చెందిన 'టోఫ్లీను పనీర్' వంటి దేశీయ రుచులు నేడు ఖండాంతరాలు దాటుతున్నాయి.

★ ★ ★

# భారత్-న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం



భారత్-న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం రెండు దేశాలమధ్య ఆర్థిక సంబంధాలను కొత్తశిఖరాలకు తీసుకెళ్లే చారిత్రాత్మక అడుగు. ఈ ఒప్పందం వల్ల వస్తువాణిజ్యం, సేవలు, పెట్టుబడులు, మేధోసంపత్తి హక్కులు, సాంస్కృతిక సహకారం వంటి రంగాల్లో విస్తృతమైన మార్పులు చోటుచేసుకుంటాయి.

### వస్తువాణిజ్యం: సుంకరహిత మార్కెట్ ప్రవేశం

ఈఒప్పందం ప్రకారం న్యూజిలాండ్ మార్కెట్‌లో భారతీయ ఉత్పత్తులకు నూటికి నూరు శాతం సుంకరహిత ప్రవేశం కల్పిస్తారు. ఇది అమలులోకివచ్చిన వెంటనే అన్ని రకాల సుంకాలు తొలగిపోతాయి. వస్త్రాలు, దుస్తులు, చర్మ ఉత్పత్తులు, పాదరక్షలు, రత్నాలు, ఆభరణాలు, యంత్రపరికరాలు, శుద్ధి చేసిన ఆహార పదార్థాల వంటి కార్మిక ఆధారిత రంగాల్లో పోటీతత్వం గణనీయంగా పెరుగుతుంది. గతంలో న్యూజిలాండ్ పింగాణీ వస్తువులు, తివాచీలు, వాహనాలు, వాహన విడిభాగాలపై పది శాతం వరకు సుంకాలు విధించేది. ఇప్పుడు ఆ అడ్డంకులు తొలగడంతో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు భారీ ఊతం లభించనుంది. భారత్ తన తయారీ రంగం కోసం కలప, కోకింగ్ బొగ్గు, లోహ వ్యర్థాలు సుంకరహితంగా పొందడం వల్ల ఉత్పత్తి వ్యయాలు తగ్గి, పారిశ్రామిక పోటీతత్వం మరింత పెరుగుతుంది.

### సున్నిత రంగాలకు రక్షణ

భారత్ తన ద్వైపాక్షిక వాణిజ్య విలువలో 95 శాతం పరిధిలోకి వచ్చే 70.03 శాతం సుంకం శ్రేణులపై సడలింపులు ప్రతిపాదించింది. అదే సమయంలో 29.97 శాతం సుంకం శ్రేణులను మినహాయింపు జాబితాలో ఉంచింది. పాడి ఉత్పత్తులు, జంతు ఉత్పత్తులు, ఉల్లిపాయలు, శనగలు, చక్కెర, రాగి, అల్యూమినియం వంటి కీలక దేశీయ ఉత్పత్తులు ఈ రక్షణ జాబితాలో ఉన్నాయి. 30 శాతం సుంకం శ్రేణులపై తక్షణమే సుంకాలు రద్దవుతాయి. మరో 35.60 శాతం శ్రేణులను మూడు, ఐదు, ఏడు, పది సంవత్సరాల వ్యవధిలో దశలవారీగా తొలగిస్తారు.

### మానుకా తేనె, ఆపిల్, కివీ: ప్రత్యేక కోటా వ్యవస్థ

న్యూజిలాండ్ నుంచి ఎంపిక చేసిన వ్యవసాయ ఉత్పత్తులకు సుంక రేటు కోటా విధానం వర్తిస్తుంది. మానుకా తేనెపై ప్రస్తుత 66 శాతం సుంకం ఐదేళ్లలో 16.5 శాతానికి తగ్గిపోతుంది. సంవత్సరానికి 200 మెట్రిక్ టన్నుల కోటా అనుమతిస్తారు. ఆపిల్ పండ్లపై ప్రస్తుత 50 శాతం సుంకంతో మొదలై, కోటా పరిధిలో 25 శాతానికి తగ్గుతుంది. కివీ పండ్లకు కోటా పరిధిలో సున్నా శాతం సుంకం వర్తిస్తుంది. ఈ ఉత్పత్తులను వ్యవసాయ ఉత్పాదకత కార్యాచరణ ప్రణాళికలతో అనుసంధానించడం ద్వారా దేశీయ రైతుల ప్రయోజనాలు కాపాడుతూనే వినియోగదారులకు మెరుగైన ఎంపికలు అందుబాటులోకి వస్తాయి.

### సేవలు, నైపుణ్య ఆధారిత వీసాలు

న్యూజిలాండ్‌లో సుమారు 118 సేవా రంగాల్లో భారత్‌కు మార్కెట్ ప్రవేశ కట్టుబాట్లు లభించాయి. కంప్యూటర్ సేవలు, వృత్తిపరమైన సేవలు, ఆర్థిక సేవలు, విద్య, పర్యాటకం, నిర్మాణ రంగాలు ఇందులో ఉన్నాయి. ఈ ఒప్పందం నైపుణ్యం కలిగిన భారతీయ నిపుణుల కోసం 'తాత్కాలిక ఉపాధి ప్రవేశ' వీసా మార్గాన్ని ఏర్పాటు చేసింది. ఎప్పుడైనా 5,000 వీసాల కోటా అందుబాటులో ఉంటుంది. మూడు సంవత్సరాల వరకు నివసించే అవకాశం కల్పిస్తారు. ఆయుష్ ప్రాక్టీషనర్లు, యోగా శిక్షకులు, భారతీయ వంట నిపుణులు, ఐటి నిపుణులు, ఇంజనీర్లు, వైద్య నిపుణులు ఈ మార్గంలో ప్రయోజనం పొందగలరు.

### విద్యార్థులకు ప్రత్యేక అవకాశాలు

గతంలో ఏ దేశంతోనూ లేని విధంగా మొదటిసారిగా న్యూజిలాండ్ భారతీయ విద్యార్థులపై ఉన్న సంఖ్యాపరమైన పరిమితులను తొలగిస్తోంది. చదువుకునే సమయంలో వారానికి కనీసం 20 గంటల పని హామీ ఇస్తుంది.

స్టెమ్ బ్యాచిలర్, మాస్టర్స్ గ్రాడ్యుయేట్లకు మూడు సంవత్సరాల వరకు, డాక్టరేట్ హోల్డర్లకు నాలుగు సంవత్సరాల వరకు పని చేసే అవకాశాలు కల్పిస్తారు. అంతర్జాతీయ అనుభవం కోసం ఏటా 1,000 మంది భారతీయ యువతకు 12 నెలల చెల్లుబాటు గల వర్కింగ్ హాలిడే వీసాలు అందిస్తారు.

### 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు, పరిశ్రమల అభివృద్ధి

ఈఒప్పందం భారత్‌లోకి 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులను సులభతరం చేస్తుంది. పునరుత్పాదక ఇంధనం, డిజిటల్ సేవలు, ఆధునిక మౌలిక సదుపాయాల వంటి రంగాల్లో పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞాన మార్పిడికి ఉమ్మడి వ్యూహాలు రూపొందించారు. మేక్ ఇన్ ఇండియా దార్శనికతకు అనుగుణంగా ఈ పెట్టుబడులు దేశ వృద్ధి లక్ష్యాలను సాధించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. పెట్టుబడులు రావడంలో ఆటంకాలు ఏర్పడితే వాటిని పరిష్కరించేందుకు సమతుల్య సవరణ నిబంధనను కూడా ఒప్పందంలో చేర్చారు.

మేధోసంపత్తి హక్కులు, భౌగోళిక గుర్తింపు ఒప్పందం అమలులోకి వచ్చిన 18 నెలల్లోపు న్యూజిలాండ్ తన భౌగోళిక గుర్తింపు చట్టాన్ని సవరిస్తుంది. వైన్లు, స్పిరిట్లతో పాటు ఇతర భారతీయ ఉత్పత్తులు కూడా నమోదు చేసుకునే అవకాశం లభిస్తుంది. యూరోపియన్ యూనియన్‌కు ఇచ్చిన సమాన హోదా ఇప్పుడు భారత్‌కు విస్తరిస్తుంది. దీనివల్ల న్యూజిలాండ్ మార్కెట్‌లో భారతీయ ప్రతిష్ఠాత్మక జీఐ ఉత్పత్తులకు అధికారికరక్షణ లభిస్తుంది.

### ఔషధాలు, వైద్య పరికరాలు, సాంస్కృతిక సహకారం

భారతీయ ఔషధ, వైద్య పరికరాల ఎగుమతులకు మార్కెట్ ప్రవేశం సులభతరం చేస్తారు. అమెరికా, యూరప్, బ్రిటన్, కెనడా నియంత్రణ సంస్థల తనిఖీ నివేదికలను నేరుగా అంగీకరించడం వల్ల అదే తనిఖీలు పదే పదే జరగాల్సిన అవసరం తగ్గి, ఉత్పత్తులకు వేగంగా అనుమతులు లభిస్తాయి. వాణిజ్య ఒప్పందాల చరిత్రలో తొలిసారిగా ఆయుష్ వైద్య



విధానాలకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. ఆయుర్వేదం, యోగా, యునాని, సిద్ధ, హోమియోపతి వంటి సాంప్రదాయ వైద్య పద్ధతులతో పాటు మావోరీ ఆరోగ్య పద్ధతులకూ ప్రాధాన్యత ఇస్తారు.

★★★

## రాష్ట్రాలకు, ఎంఎస్ఎంఈలకు మేలు

గుజరాత్ రసాయనాలు, రత్నాలు; మహారాష్ట్ర ఔషధాలు, ఆటో విడిభాగాలు; తమిళనాడు వస్త్రాలు, తోలుఉత్పత్తులు; ఉత్తరప్రదేశ్ తివా చీలు, హస్తకళలు; పంజాబ్ వ్యవసాయ ఉత్పత్తులు; కర్ణాటక ఎలక్ట్రానిక్స్, ఔషధాలు వంటి కీలక ఎగుమతి రాష్ట్రాలు మెరుగైన పోటీతత్వం పొందుతాయి. ఆంధ్రప్రదేశ్, కేరళ వంటి తీరప్రాంత రాష్ట్రాలు సముద్ర ఉత్పత్తుల ఎగుమతులద్వారా అధిక ఆదాయం పొంద గలవు. మహిళలు, యువత నడిపే అంకుర సంస్థలు, సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమలు ఈ ఒప్పందం ద్వారా అంతర్జాతీయ సరఫరా వ్యవస్థలో భాగస్వాములు అవుతాయి.

2024-25 ఆర్థిక సంవత్సరంలో ద్వైపాక్షిక వస్తు వాణిజ్యం 1.3 బిలియన్ డాలర్లు నమోదైంది. ఇది గతఏడాదితో పోలిస్తే 49 శాతం వృద్ధిని సూచిస్తుంది. వస్తు, సేవల మొత్తం వాణిజ్యం 2.4 బిలియన్ డాలర్లకు చేరింది. స్వేచ్ఛా వాణిజ్యఒప్పందం అమలుతో సుంకాల రద్దు, సేవల లభ్యత పెంపు, 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు, బలమైన సంస్థాగత వ్యవస్థల ఏర్పాటు సాధ్యమవుతాయి. రాబోయే సంవత్సరాల్లో ద్వైపాక్షిక వాణిజ్యం గణనీయంగా పుంజుకోవడంతో పాటు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ఎగుమతులు విస్తరిస్తాయని, రెండు దేశాల మధ్య మరింత పటిష్టమైన ఆర్థిక భాగస్వామ్యం ఏర్పడుతుందని భావిస్తున్నారు. మొత్తంగా ఈ ఒప్పందం కేవలం వాణిజ్య పత్రం మాత్రమే కాదు . ఇది రైతులు, కార్మికులు, విద్యార్థులు, పారిశ్రామికవేత్తలు, నిపుణులందరికీ కొత్త అవకాశాల ద్వారాన్ని తెరుస్తున్న చారిత్రాత్మక మైలురాయి.

# భారత్-దక్షిణ కొరియా వ్యూహాత్మక భాగస్వామ్యం



ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యేక ఆహ్వానం మేరకు దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ ఈ మయంగ్ ఏప్రిల్ 19 నుంచి 21 వరకు భారతదేశంలో పర్యటించారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అతి కొద్ది రోజులకే తన తొలి విదేశీ పర్యటనకు భారత దేశాన్ని ఎంచుకోవడం ఇరుదేశాలమధ్య ఉన్న ప్రత్యేక అనుబంధాన్ని చాటుతుంది. ఆయన వెంట మంత్రులు, ఉన్నతాధికారులు, ప్రముఖ కంపెనీల సీఈఓలతో కూడిన అత్యున్నత స్థాయి బృందం విచ్చేసింది. ఏప్రిల్ 20న న్యూఢిల్లీలో జరిగిన ద్వైపాక్షిక చర్చలు అత్యంత ఫలవంతంగా ముగిశా యి. 2026 నుంచి 2030 వరకు 'భారత్-దక్షిణ కొరియా ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని' బలోపేతంచేసేదిశగా 'సంయుక్త వ్యూహాత్మక కార్యాచరణ ప్రణాళిక'ను అధికారికంగా ప్రకటించారు.

## వ్యూహాత్మక అనుబంధం, ద్వైపాక్షిక నిర్మాణం

భారత్ తన 'యాక్ట్ఈస్ట్' విధానంలో దక్షిణ కొరియాను కీలక భాగస్వామిగా భావిస్తుండగా, దక్షిణ కొరియా తన నూతన దక్షిణ విదేశాంగ విధానంలో భారతదేశాన్ని కీలక మూలస్తంభంగా పరిగణిస్తోంది. స్వేచ్ఛాయుత, శాంతియుత ఇండో-పసిఫిక్ ప్రాంతంపట్ల ఇరుదేశాల దృక్కోణంలో గల సారూప్యతను నాయకులు గుర్తించారు. ఇండో-పసిఫిక్ ఓషన్స్ ఇనిషియేటివ్‌లో దక్షిణ కొరియా సభ్యత్వాన్ని ప్రధాని మోదీ స్వాగతించారు. ఏటా నాయకుల స్థాయి సమావేశాలు, విదేశాంగ మంత్రుల సంయుక్త కమిషన్, ఆర్థిక మంత్రుల సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. బుసాన్-ముంబయి, ఇంచియాన్-కోల్‌కతా, ఉల్సాన్-చెన్నై నగరాల మధ్య సోదర నగర సంబంధాల ప్రోత్సాహంపైనా వారు హర్షం వ్యక్తం చేశారు.

## భద్రత, రక్షణ రంగ సహకారం

భద్రతా విషయాల్లో ఇరు దేశాలు వ్యూహాత్మక విశ్వాసాన్ని మరింత విస్తృతం చేసుకోవాలని నిర్ణయించాయి. రక్షణ విదేశాంగ వ్యవహారాల సహాయ మంత్రుల స్థాయిలో తొలిసారిగా 2+2 చర్చలు నిర్వహించాలని అంగీకరించారు. సరిహద్దు ఉగ్రవాదంతోసహా అన్ని స్వరూపాల్లో ఉన్న ఉగ్రవాదాన్ని ఇరు నాయకులు నిర్ద్వంద్వంగా ఖండించారు. పహల్గామ్‌లో 2025 ఏప్రిల్ 22న జరిగిన మారణకాండను ఉభయ పక్షాలు తీవ్రంగా ఖండిస్తూ, దాడికి పాల్పడిన వారిని న్యాయస్థానం ముందు నిలబెట్టాల్సిన ఆవశ్యకతను స్పష్టంచేశాయి. రక్షణ రంగంలో 'రక్షణ పరిశ్రమ సహకార మార్గదర్శక ప్రణాళిక-2020'పై అవగాహన ఒప్పందాన్ని పునరుద్ధరించారు. విజయవంతంగా కొనసాగుతున్న కె9-వజ్ర హోవిట్జర్ల సంయుక్త భాగస్వామ్యంపై సంతృప్తి వ్యక్తం చేశారు. రెండు దేశాల రక్షణ రంగ అంకుర సంస్థలు, విశ్వవిద్యాలయాల అనుసంధానం కోసం 'కొరియా-ఇండియా డిఫెన్స్ యాక్సిలరేటర్' అనే నూతన ఆవిష్కరణల వేదికను ప్రారంభించాలని నిర్ణయించారు.

## పారిశ్రామిక సహకారం, వాణిజ్య విస్తరణ

పారిశ్రామిక సహకార కమిటీ ఏర్పాటుపై కుదిరిన ఒప్పందాన్ని ఇరు నాయకులు స్వాగతించారు. ఈ కమిటీ ఆటోమొబైల్, నౌకా నిర్మాణం, రసాయనాలు, సెమీకండక్టర్లు, టెలికాం, డిస్‌ప్లే ప్యానెళ్లు, సెకండరీ బ్యాటరీల వంటి కీలక రంగాలపై దృష్టి సారిస్తుంది. భారత 'సముద్ర రంగ అమృత కాలం' దృక్కోణంతో నౌకానిర్మాణ రంగంలో ద్వైపాక్షిక సహకారానికి కొత్తఅవకాశాలు ఏర్పడ్డాయి. 'కొరియా మెరైన్ ఎక్విప్‌మెంట్ అసోసియేషన్' ముంబ

యిలో కార్యాలయం ప్రారంభించడంపై హర్షం వ్యక్తించారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగంలో నూతన సహకారంపై అవగాహన ఒప్పందం ఖరారైంది. ఒడిశాలో 6 ఎంఎంటి సమీకృత ఉక్కు తయారీ కర్మాగారం ఏర్పాటుకు పోస్కో-జేఎస్ డబ్ల్యూ మధ్య కుదిరిన ఒప్పందాన్ని నాయకులు ఆహ్వానించారు. యూపీఐ విజయం నేపథ్యంలో నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, కొరియా ఫైనాన్షియల్ టెలికమ్యూనికేషన్స్ అండ్ క్లియరింగ్స్ ఇన్‌స్టిట్యూట్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది.



## సాంకేతిక పరిజ్ఞానం, భవిష్యత్ పరిశ్రమలు

కృత్రిమ మేధ, డేటా గవర్నెన్స్, డిజిటల్ వాణిజ్యంపై దృష్టి సారిస్తూ 'భారత్-కొరియా డిజిటల్ బ్రిడ్జ్ ఫ్రేమ్‌వర్క్' అధికారికంగా ప్రారంభమైంది. భారత సెమీకండక్టర్ పరిశ్రమవృద్ధి గురించి ప్రధాని మోదీ వివరించి, కొరియా వాణిజ్య సంస్థలను పెట్టుబడులకు ఆహ్వానించారు. "అందరికోసం ఏఐ" సూత్రంతో రెండు దేశాలు కృత్రిమ మేధ రంగంలో పరిశోధనలు, ప్రతిభపెంపు కోసం సహకరించుకోనున్నాయి. అంతరిక్ష విజ్ఞానంలో ఇస్రో కొరియా ఏరోస్పేస్ అడ్మినిస్ట్రేషన్ మధ్య సంయుక్త కార్యవర్గం ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. బెంగళూరులో జరిగిన 'భారత్-కొరియా అంతరిక్ష దినోత్సవాన్ని' నాయకులు ప్రశంసించారు. కీలక ఖనిజాలు, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలకు సంబంధించి సురక్షిత సరఫరా వ్యవస్థల రూపకల్పన ప్రాధాన్యాన్ని వారు నొక్కిచెప్పారు. వాతావరణ మార్పులపై పారిస్ ఒప్పందంలోని ఆర్టికల్ 6.2 కింద అవగాహన ఒప్పందం కుదిరింది.

## సాంస్కృతిక సంబంధాలు, విద్యా అనుసంధానం

ఉభయ దేశాల సాంస్కృతిక ఆదానప్రదాన కార్యక్రమాన్ని 2026 నుంచి 2030 వరకు పొడిగించాలని నిర్ణయించారు. 2028-29 సంవత్సరాన్ని 'భారత్-దక్షిణ కొరియా స్నేహ సంవత్సరం'గా పాటించాలని అంగీకరించారు. చలనచిత్రం, యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్ రంగాల్లో సహకారంకోసం నూతన అవగాహన ఒప్పందం కుదిరింది. రెండుదేశాలమధ్య అనాదిగాఉన్న బౌద్ధ వారసత్వాన్ని గుర్తుచేసుకుంటూ దక్షిణ కొరియాకు 200 పవిత్ర కళాఖండాలు కానుకగా ఇవ్వడంపై హర్షం వ్యక్తమైంది. విద్యా రంగంలో దక్షిణ కొరియాలోని 'కేఎన్‌యూ10' కన్సార్టియంలో పాల్గొంటున్న 23 భారతీయ ఐఐటీలు, 10 కొరియా జాతీయ విశ్వవిద్యాలయాల మధ్య ఉమ్మడి పరిశోధనలకు అంగీకారం కుదిరింది. భారతీయ విద్యార్థులకు గ్లోబల్ కొరియా స్కాలర్‌షిప్, కొరియా విద్యార్థులకు ఐసీసీఆర్ అటల్ బిహారీ వాజ్‌పేయి, లతా మంగేష్కర్, ఆయుష్ స్కాలర్‌షిప్‌లు అందుబాటులో ఉంటాయి. వీసా, ఇమ్మిగ్రేషన్ ప్రక్రియలను సులభతరం చేయడంతో పాటు విమానయాన అనుసంధానాన్ని పెంచాలని నిర్ణయించారు. భారతదేశంలో కొరియన్ భాష, దక్షిణ కొరియాలో హిందీ భాష బోధనను ప్రోత్సహించాలని కూడా అంగీకారం కుదిరింది.



## అంతర్జాతీయ వేదికలపై సహకారం

అణు సరఫరాదారు దేశాల బృందంలో భారత సభ్యత్వానికి దక్షిణ కొరియా సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ప్రపంచ వాణిజ్య సంస్థ ప్రాతిపదికగా పారదర్శక, వివక్షారహిత బహుళపక్ష వాణిజ్య వ్యవస్థకు రెండు దేశాలు నిబద్ధత పునరుద్ఘాటించాయి. దక్షిణ కొరియా 2028లో జి-20కి అధ్యక్షత వహించనున్న నేపథ్యంలో బహుళపక్ష వేదికలలో సహకరించుకోవాలని నిర్ణయించారు. కొరియా ద్వీపకల్పంలో అణు నిరాయుధీకరణ, శాశ్వత శాంతికి భారత్ మద్దతు ప్రకటించింది. రష్యా-ఉక్రెయిన్ వివాదంలో చర్చలు, దౌత్య మార్గాల ద్వారా శాంతిస్థాపన అవసరాన్ని వారు స్పష్టం చేశారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సత్వర సంస్కరణలు, ప్రజాస్వామ్యబద్ధ విస్తరణకు ఉభయ పక్షాలు ఏకగ్రీవంగా అంగీకరించాయి.

భారత్-కొరియా ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం 2025 నాటికే దశాబ్దం పూర్తి చేసుకున్న శుభ తరుణంలో ఈ పర్యటన రెండు దేశాల మైత్రీ బంధాన్ని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే చారిత్రాత్మక మలుపుగా నిలిచింది.

★★★

# ఆత్మగౌరవ జ్యోతి డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్



రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ 136వ జయంతి కేవలం ఒక చారిత్రక తేదీ మాత్రమే కాదు, ఇది భారతీయ ఆత్మకు జరిగే ఉత్సవం. శతాబ్దాల సామాజిక అసమానతలను సవాలు చేస్తూ, న్యాయం, సమానత్వం, గౌరవం ప్రతి పౌరుడి జన్మహక్కుగా ఉండే భారతదేశానికి పునాదివేసిన గొప్ప దార్శనికుడికి నివాళులర్పించే దినమిది. బాబాసాహెబ్ జీవితం పోరాటం, జ్ఞానం, సంకల్పాలకు ఒక అసమానమైన నిదర్శనం – అత్యంత ప్రతికూల పరిస్థితులలో కూడా విద్య, ఆత్మగౌరవాల జ్యోతిని ఆరనివ్వని జీవితం ఆయనది.

డాక్టర్ అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి. ఆయన రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదు, విశిష్ట ఆర్థికవేత్త, ప్రముఖ న్యాయకోవిదుడు, గొప్ప సంఘ సంస్కర్త, దార్శనికత కలిగిన జాతినిర్మాత. భారతదేశం ఒక బలమైన దేశంగా మారాలంటే, రాజకీయ స్వాతంత్ర్యం మాత్రమే సరిపోదని; సామాజిక, ఆర్థిక న్యాయం కల్పించడం కూడా అంతే అవసరమని ఆయన స్పష్టంగా అర్థం చేసుకున్నారు. ఈ కారణంగానే సమాజంలోని అట్టడుగు వ్యక్తికి సైతం సమాన అవకాశాలు, హక్కులు కల్పించేలా ఆయన రాజ్యాంగంలో నిబంధనలను పొందుపరిచారు.

ఆయన ముందుచూపుకు సంబంధించిన మరో ముఖ్యమైన అంశం పటిష్టమైన సంస్థల రూపకల్పన. ఏ దేశ స్థిరత్వం, పురోగతి అయినా ఆ దేశ సంస్థాగత నిర్మాణాలపైనే ఆధారపడి ఉంటుందని బాబాసాహెబ్ గట్టిగా విశ్వసిం చారు. ఆర్థిక సంఘం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఉపాధి కల్పన కేంద్రాలు (ఎంప్లాయ్ మెంట్ ఎక్స్ఛేంజీలు), కార్మిక విధానాల కోసం ఆయన వేసిన పునాదులు నేటికీ భారతదేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూనే ఉన్నాయి. ఆయన దార్శనికత కేవలం వర్తమానానికి పరిమితం కాలేదు; రాబోయే తరాలకు ఒక బలమైన పునాదిని ఏర్పరిచింది.

అంతేకాకుండా, భారతదేశంలో ఆర్థిక సంఘం ఏర్పాటుకు డాక్టర్ అంబేద్కర్ డాక్టోరల్ థీసిస్ పునాది వేసిందని, అలాగే 1934 ఆర్.బి.ఐ. చట్టం రూపకల్పనకు ఆయన ఆలోచనలే మార్గదర్శకం అయ్యాయని చాలా కొద్దిమందికే తెలుసు. జాతీయ పవర్ గ్రిడ్, దామోదర్ వ్యాలీ ప్రాజెక్ట్, హీరాకుడ్ డ్యామ్, సోన్ రివర్ ప్రాజెక్ట్ వంటి భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అభివృద్ధికి కూడా ఆయన ప్రాధాన్యతనిచ్చారు. ఆయన సామాజిక న్యాయానికి మాత్రమే కాకుండా ఆర్థిక అభివృద్ధికి, దేశ నిర్మాణానికి కూడా ఆద్యుడనడానికి ఈ కార్యక్రమాలే నిదర్శనం. నేడు, మౌలిక సదుపాయాల రంగంలో భారతదేశం వేగంగా దూసుకుపోతున్న తరుణంలో, దశాబ్దాల క్రితం బాబాసాహెబ్ నిర్దేశించిన మార్గం లోనే మనం పయనిస్తున్నామన్నది స్పష్టమ వుతోంది.

కులం, వర్గం, లింగం లేదా పుట్టుక ఆధారంగా ఏ ఒక్క వ్యక్తి వివక్షకు గురికాని భారతదేశం బాబాసాహెబ్ కన్న అతిపెద్ద కల. ఆయన



**లాల్ సింగ్ ఆర్య, ఎస్సీ మోర్చా జాతీయ అధ్యక్షులు**

సామాజిక న్యాయాన్ని కేవలం ఒక నినాదంగా కాకుండా, పాలన, సమాజానికి పునాది సూత్రంగా స్థాపించడానికి కృషి చేశారు. సామాజిక, ఆర్థిక సమానత్వం లభించినప్పుడే రాజకీయ స్వాతంత్ర్యానికి అర్థం ఉంటుందని ఆయన నమ్మారు. సమాజంలోని అణగారిన, పీడిత, అట్టడుగు వర్గాలను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడానికి ఆయన బాబాసాహెబ్ విశేషమైన కృషి చేశారు. ఆయన పోరాటం కేవలం హక్కుల కోసం మాత్రమే కాదు, ఆత్మగౌరవం కోసం. విద్యను సామాజిక మార్పుకు అత్యంత శక్తివంతమైన సాధనంగా ఆయన భావించారు, దళితులు, అణగారిన వర్గాలను ఉన్నత విద్యను అభ్యసించేలా ప్రోత్సహించారు. మనుషులు విద్యావంతులు అయ్యే వరకు తమ హక్కుల పట్ల అవగాహన పెంచుకోలేరని ఆయన గట్టిగా విశ్వసించారు.

నేటి సమకాలీన భారతదేశాన్ని మనం గమనిస్తే, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో, బాబాసాహెబ్ దార్శనికత నిర్దేశించిన దిశలోనే దేశం ముందుకు సాగుతోందని మనకు కనిపిస్తుంది. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్

కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్' అనేది కేవలం నినాదంగా కాకుండా పాలనకు పునాదిగా మారింది. 'అంత్యోదయ' స్ఫూర్తితో, అభివృద్ధి ఫలాలు సమాజంలోని చివరి వ్యక్తికి చేరుకునేలా ప్రభుత్వం భరోసా ఇస్తోంది.

ఆర్థిక సమ్మిళితం (ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్) రంగంలో ప్రభుత్వం వేసిన చారిత్రాత్మక అడుగులు బాబాసాహెబ్ ఆర్థిక తత్వానికి నిదర్శనంగా నిలుస్తాయి. జన్ ధన్ యోజన ద్వారా లక్షలాది మందికి బ్యాంకు ఖాతాలు తెరిచారు. ఈ ఖాతాలను ఆధార్, మొబైల్ ఫోన్‌లతో అనుసంధానం చేయడం ద్వారా ప్రయోజనాలు నేరుగా వారికి అందుతున్నాయి. డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ, ముఖ్యంగా యూపీఐ, భీమ్ యాప్‌లు సామాన్య పౌరులను ఆర్థికంగా సాధికారులను చేసింది, అలాగే వారిని దోపిడీ, అవినీతి నుండి రక్షించింది. ఇదంతా బాబాసాహెబ్ దార్శనికతకు కొనసాగింపుగానే చెప్పవచ్చు, ఇందులో ఆర్థిక సాధికారత సామాజిక విముక్తికి పునాదిగా పరిగణించబడుతుంది.

అంతేకాకుండా, మౌలిక సదుపాయాల రంగంలో చోటుచేసుకుంటున్న సమూల మార్పులు నిజంగా గమనార్హం. పీఎం గతి శక్తి, భారతమాల, సాగరమాల, జాతీయ లాజిస్టిక్స్ విధానం వంటి కార్యక్రమాలు దేశానికి కొత్త ఊపునిస్తున్నాయి. ఇవి కేవలం అభివృద్ధి ప్రాజెక్టులు మాత్రమే కావు. ఒక బలమైన, స్వావలంబన కలిగిన భారతదేశానికి ఇవే పునాది – ఇది బాబాసాహెబ్ ఆర్థిక దార్శనికతతో దగ్గరగా సరిపోలుతుంది.

నేడు భారతదేశం బాబాసాహెబ్ కలలను సాకారం చేసే దిశగా నిలకడగా ముందుకు సాగుతోంది. అయితే, స్వాతంత్ర్యం తర్వాత సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, ఆయనకు దక్కాల్సిన గౌరవాన్ని ఇవ్వడంలో విఫలమైంది. ఎన్నికలలో ఆయనను ఓడించడానికి ప్రయత్నాలు జరిగాయి. పార్లమెంటులో ఆయనను పక్కనబెట్టారు, ఆయన ఆలోచనలకు తగిన ప్రాముఖ్యత ఇవ్వలేదు. ఆయన జీవితకాలంలోనూ, మహా పరినిర్వాణం తరువాత కూడా, బాబాసాహెబ్ రాజకీయ, సామాజిక వారసత్వాన్ని తగ్గించడానికి పదేపదే ప్రయత్నాలు జరిగాయి.

అంతేకాకుండా, ఆయన బతికి ఉండగా బాబాసాహెబ్‌కు 'భారతరత్న' ప్రదానం చేయలేదు, ఆయన జ్ఞాపకాలతో ముడిపడి ఉన్న ప్రదేశాలను నిర్లక్ష్యం చేశారు. ఇది కాదనలేని చారిత్రక సత్యం. ఆయన చేసిన సేవలను పరిమితం చేయడానికి ఏళ్ల తరబడి ప్రయత్నాలు జరిగాయి, తద్వారా కొత్త తరాలు ఆయన నిజమైన ప్రాముఖ్యతను పూర్తిగా అర్థం చేసుకోకుండా అడ్డుకున్నారు.

దీనికి భిన్నంగా, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం బాబాసాహెబ్‌కు నిజమైన అర్థంలో జాతీయ గౌరవం కల్పించడానికి కృషి చేసింది. 'పంచతీర్థ్' రూపకల్పన, లండన్‌లోని ఆయన నివాసాన్ని అంతర్జాతీయ స్మారక కేంద్రంగా మార్చడం, రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకోవడం, ఐక్యరాజ్యసమితిలో ఆయన జయంతిని నిర్వహించడం వంటివన్నీ ఆయన ఆదర్శాలను ప్రపంచ వేదికపై నిలబెట్టాలనే నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తాయి.

సామాజిక న్యాయాన్ని బలోపేతం చేయడానికి కూడా పలు కీలక చర్యలు చేపట్టారు. జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ (NCBC) కు రాజ్యాంగ హోదా కల్పించడం, SC/ST వర్గాల కోసం అట్రాసిటీ నిరోధక చట్టాన్ని మరింత బలోపేతం చేయడం, రిజర్వేషన్లను పొడిగించడం– ఈ నిర్ణయాలన్నీ సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించాలన్న బాబాసాహెబ్ దార్శనికతను ప్రతిబింబిస్తాయి.

మహిళా సాధికారత రంగంలోనూ విశేషమైన పురోగతి సాధించబడింది. బాబాసాహెబ్ మహిళల హక్కుల కోసం గట్టిగా పోరాడారు, ఉమ్మడి పౌర స్మృతి (యూనిఫామ్ సివిల్ కోడ్) వంటి అంశాలపై తన అభిప్రాయాలను స్పష్టంగా వ్యక్తీకరించారు. నేడు మహిళలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా సాధికారులను చేసేందుకు తీసుకుంటున్న చర్యలు, పలు విధాలుగా ఆయన దార్శనికతకు కొనసాగింపే.

నేడు భారతదేశం 'వికసిత భారత్ 2047' లక్ష్యం దిశగా పయనిస్తోంది. ఇది కేవలం ఒక ఆర్థిక లక్ష్యం మాత్రమే కాదు, సామాజిక సాంస్కృతిక పరివర్తనకు చిహ్నం. ఇది ప్రతి వ్యక్తికీ సమాన అవకాశం లభించే, సమ్మిళిత అభివృద్ధి ఉండే , స్వావలంబన పథంలో పయనించే భారతదేశాన్ని సాకారం చేస్తుంది. మిషన్ 2047 కింద, డాక్టర్ అంబేద్కర్ ఆర్థిక తత్వశాస్త్రం, ఆయన సమానత్వ ఆదర్శాలపై ఆధారపడిన 'వికసిత భారత్' నిర్మాణానికి భారత ప్రభుత్వం సంకల్పించింది. సమాన అవకాశాలు, విద్య, స్వావలంబన అనే మూడు మూలస్థంబాలపైనే ఈ సాధికారత, సంపన్న జాతి దార్శనికతను సాకారం చేయవచ్చు. బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ సందేశం చాలా స్పష్టం: సామాజిక సమానత్వం, ఆర్థిక న్యాయం కలగలిసి ముందుకు సాగినప్పుడే భారతదేశం నిజంగా ఒక అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంది. ఆయన కల నేటికీ మిషన్ 2047 కు స్ఫూర్తినిస్తూనే ఉంది.

అంతిమంగా, బాబాసాహెబ్ కల కేవలం ప్రభుత్వాల కృషితో మాత్రమే కాకుండా, ప్రతి పౌరుడి క్రియాశీలక భాగస్వామ్యం ద్వారా సాకారమవుతుంది. మనం ఆయన ఆదర్శాలను మన దైనందిన జీవితాల్లోకి జీర్ణించుకుని, జాతి నిర్మాణానికి అర్థవంతమైన సహకారం అందించాలి.

నేటి భారతదేశం సరికొత్త ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతోంది – తన గతం నుండి స్ఫూర్తి పొందుతూనే భవిష్యత్తు వైపు దృఢమైన అడుగులు వేస్తోంది. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో జరుగుతున్న ఈ ప్రయాణం కేవలం అభివృద్ధి గురించే కాదు, సామాజిక న్యాయం జాతీయ గర్వానికి సంబంధించింది కూడా.

సమానత్వం, న్యాయం, ఆత్మగౌరవ మార్గాన్ని మనకు చూపిన ఆ గొప్ప దార్శనికుడికి ఇదే నిజమైన నివాళి.

★★★

# హజ్ యాత్రకు అపూర్వ సహాయం



ఇస్లాంమతంలో అత్యంత పవిత్రమైన, ప్రతి ముస్లిం జీవితంలో ఒక్కసారైనా నిర్వహించాలని కోరుకునే హజ్‌యాత్ర ఈ ఏడాది ఏప్రిల్ 18, 2026 న భారతదేశం నుండి అధికారికంగా ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా 17 ఎంబార్కేషన్ పాయింట్ల నుండి తొలిబ్యాచ్ యాత్రికులు సౌదీ అరేబియాకు బయలు దేరారు. ఈ ఏడాది మొత్తం 1,75,025 మంది భారతీయ యాత్రికులు ఈ పవిత్ర యాత్రను చేపట్టనున్నారు. ఇది భారతదేశానికి గత దశాబ్దంలో లభించిన అత్యధిక హజ్ కోటా.

### కోటా పెంపు - దౌత్యం సాధించిన విజయం

2014లో 1,36,020గా ఉన్న భారతీయ హజ్ కోటా, నేడు 1,75,025కు చేరుకోవడం భారత ప్రభుత్వం సౌదీఅరేబియాతో సుదృఢ దౌత్య సంబంధాలు నెలకొల్పిన ఫలితమే. కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వశాఖ నోడల్ విభాగంగా వ్యవహరిస్తూ, భారత హజ్‌కమిటీ, రాష్ట్ర ప్రభుత్వాలు, సౌదీ అధికారులతో అత్యంత సమర్థవంతంగా సమన్వయం సాధించింది.

గత ఏడాది ప్రైవేట్ టూర్ ఆపరేటర్లు సౌదీ నిర్దేశించిన గడువులోపు మినాక్యాంప్, వసతి ఒప్పందాలను పూర్తి చేయలేకపోవడంతో సంక్షోభ పరిస్థితి తలెత్తింది. అయినప్పటికీ భారత ప్రభుత్వం సౌదీ హజ్ మంత్రిత్వ శాఖతో నిరంతర సంప్రదింపులు జరిపి, మరో 10,000 మంది యాత్రికుల కోసం 'నుసుక్ పోర్టల్'ను తిరిగి తెరిపించింది. ఇది ఏ ఇతర దేశానికీ లభించని ప్రత్యేక అనుమతి.



### డిజిటల్ సాంకేతిక సహాయం- ఆధునికత అందించిన భద్రత

హజ్ 2026లో భారత ప్రభుత్వం సాంకేతికతను విస్తృతంగా వినియోగించడం అత్యంత విశేషమైన అంశం. 'హజ్ సువిధ యాప్' ను పూర్తిగా అప్‌గ్రేడ్ చేసి, యాత్రికులకు విమాన వివరాలు, వసతి సమాచారం, ఎమర్జెన్సీ ఎస్ఒఎస్ సౌకర్యం, సామాను ట్రాకింగ్, మినా-అరాఫత్-ముజ్దలిఫా ప్రాంతాల డిజిటల్ మ్యాపింగ్ అందుబాటులో ఉంచారు. అంతేకాకుండా ప్రతియాత్రికుడికి 'హజ్ సువిధ స్మార్ట్ రిస్ట్‌బ్యాండ్' అందిస్తున్నారు. ఈ చేతి పట్టీలలో లొకేషన్ ట్రాకర్, పెడోమీటర్, ఖిబ్లా కంపాస్, ఆరోగ్య సమాచారాన్ని నమోదుచేసే సాంకేతిక పరికరాలు అమర్చబడి ఉంటాయి. ఇవి నేరుగా అడ్మినిస్ట్రేటివ్ అధికారుల సిస్టమ్‌తో అనుసంధానమై, తప్పిపోయిన యాత్రికులను తక్షణమే గుర్తించి సహాయం అందించేందుకు వీలు కల్పిస్తాయి.

### ఆరోగ్య సంరక్షణ - మెరుగైన బీమా కవరేజ్

సౌదీ అరేబియాలో ఎండలు తీవ్రంగా ఉండే వేసవిలో హజ్‌యాత్ర నిర్వహించబడుతున్నందున యాత్రికుల ఆరోగ్య భద్రత ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత. మక్కా , మదీనాలో ఇండియన్ హజ్ మెడికల్ కంటింజెంట్ ఆధ్వర్యంలో ఫీల్డ్ ఆసుపత్రులు, డిస్పెన్సరీలు, అంబులెన్స్ సేవల సమగ్ర నెట్‌వర్క్ ఏర్పాటు చేశారు. భారతీయ యాత్రికులకు ఉచిత



**సయ్యద్ బాషా,**
**మైనార్టీ మోర్చా**
**రాష్ట్ర అధ్యక్షులు**

వైద్య సహాయం అందించడమే లక్ష్యంగా ఈ ఏర్పాట్లు జరిగాయి.

ఈ ఏడాది ప్రతి యాత్రికుడికి సుమారు రూ. 6,25,000 వరకు మెరుగైన వైద్య, ఆర్థిక బీమా కవరేజ్ అందిస్తున్నారు. యాత్రలో ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు యాత్రికుల కుటుంబాలకు ఆర్థికభారం పడకుండా ఈబీమా రక్షణ కల్పిస్తుంది.

### రవాణా, వసతి - కొత్త సదుపాయాలు

ఈ ఏడాది సుమారు 60,000 మంది భారతీయ యాత్రికులు మక్కా-మదీనా మధ్య హై-స్పీడ్ రైలు సేవను వినియోగించుకోనున్నారు. సాంప్రదాయ బస్సు ప్రయాణంతో పోలిస్తే ఇది వేగవంతంగా, సురక్షితంగా అలసట లేకుండా ప్రయాణించే వీలు కల్పిస్తుంది. మక్కాలో హోటల్ తరహా వసతి గృహాలు అద్దెకు తీసుకోవడం కూడా ఈ ఏడాది కొత్త ఆకర్షణగా నిలిచింది. అంతేకాకుండా, సాంప్రదాయ 40 రోజుల హజ్‌యాత్ర చేయలేని వారికోసం తొలిసారిగా సుమారు 20 రోజుల స్వల్పకాలిక హ



జ్ ఆప్షన్ ప్రవేశపెట్టారు. ఇది ఉద్యోగులు, వ్యాపారస్తులు వంటి పరిమిత సమయమున్న వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. 45 సంవత్సరాలకు పైబడిన మహిళలు తప్పనిసరి పురుష సంరక్షకుడు లేకుండా సమూహాలుగా యాత్ర చేసే సంస్కరణ కూడా అమలులో ఉంది.

### ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆర్థిక సహాయం

హజ్ యాత్రకువెళ్ళే యాత్రికులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తున్న ఒక్కో వ్యక్తికి రూ. 1,00, 000 ఆర్థిక సహాయం నిజంగా అభినందనీయం. 2026–27 ఆర్థిక సంవత్సరానికిగాను రూ. 6.40 కోట్లు ప్రత్యేకంగా మంజూరు చేయడం ద్వారా రాష్ట్రప్రభుత్వం ముస్లిం సమాజంపై చూపిన ప్రేమ, గౌరవం నిర్వివాదంగా ప్రశంసనీయం

విజయవాడ గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుండి రెండు విడతల్లో ఏప్రిల్ 18న 156 మంది, ఏప్రిల్ 19న 177 మంది మొత్తం 333 మంది యాత్రికులు హజ్‌కు బయలుదేరారు. ఆంధ్రప్రదేశ్ నుండి ఈ ఏడాది 2,000 మందికి పైగా హజ్‌కు వెళ్ళనున్నారు. గన్నవరం సమీపంలోని ఎస్ఎం కన్వెన్షన్ సెంటర్‌లో యాత్రికులందరికీ వసతి, భోజనం సదుపాయం కల్పించారు.

కూటమి ప్రభుత్వం తరపున రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి శ్రీ ఎన్ఎండీ ఫరూక్ ఈ ఏర్పాట్లను స్వ–యంగా పర్యవేక్షించి, యాత్రికులకు ఒక ఆత్మీయ వీడ్కోలు అందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముస్లిం సమాజానికి అందిస్తున్న ఈ సహాయ సహకారాలకు, మైనారిటీ సంక్షేమంపై ప్రభుత్వం పెట్టుకున్న నిబద్ధతకు సమాజం మొత్తం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటోంది.


### కేంద్ర ప్రభుత్వం శ్రద్ధ - మంత్రి రిజిజు శుభాకాంక్షలు

కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి శ్రీ కిరణ్ రిజిజు హజ్ 2026 కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయించడంలో వ్యక్తిగతంగా శ్రద్ధ చూపారు. 1,75,025 మంది యాత్రికులందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు అందించారు. వాస్తవ సమయ మానిటరింగ్, ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం బలోపేతం, మెరుగైన వైద్య పరీక్షలు, సౌదీ అరేబియాలో సమన్వయాన్ని పెంపొందించే చర్యలు చేపట్టారు.

### ఆధ్యాత్మిక ప్రయాణానికి ప్రభుత్వ అండ

హజ్ యాత్ర కేవలం ఒక మతపరమైన విధి మాత్రమే కాదు. అది ముస్లిం సమాజానికి ఆత్మశుద్ధి, ప్రపంచ సోదరభావం, ఆధ్యాత్మిక నవీకరణకు ఒక అనుభవం. అటువంటి పవిత్ర ప్రయాణానికి భారత కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సహాయం, డిజిటల్ సాంకేతిక మద్దతు నుండి ఆర్థిక సహాయం వరకు ముస్లిం సమాజానికి మాటల్లో చెప్పలేని ఊరటను, ధైర్యాన్ని అందిస్తోంది. సురక్షితంగా, ఆనందంగా, ఆధ్యాత్మికంగా సంతృప్తికరంగా హజ్ యాత్ర పూర్తి చేసుకుని స్వస్థలానికి తిరిగి వచ్చే 1,75,025 మంది యాత్రికులందరికీ శుభాకాంక్షలు. ప్రభుత్వం వారి వెంట నిలబడి అన్ని సహాయాలు అందించడం నిజంగా ప్రశంసనీయం. ఇది భారతదేశ బహుళ సంస్కృతీ వికాసానికి నిదర్శనం.

★ ★ ★




# సంక్షేమ హాస్టళ్లను సంస్కరించండి

## రాష్ట్ర ప్రభుత్వానికి అభ్యర్థన



రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లలో సమగ్ర సంస్కరణలు చేపట్టాలని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ప్రభుత్వాన్ని కోరారు. జనతా వారధి కార్యక్రమంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాలను సందర్శించారు. మెట్రిక్, పోస్టు-మెట్రిక్ హాస్టళ్లను పరిశీలించడంతో పాటు విద్యార్థులు, వార్డెన్లు, సిబ్బందితో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న పరిస్థితుల పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జనతా వారధి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్స్ సమస్యలపై కలెక్టర్లకు తమ పార్టీ జిల్లాల అధ్యక్షులు వినతి పత్రాలు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. తాము ప్రస్తావించిన అంశాల్లో కొన్నింటిపై ప్రభుత్వం సానుకూల చర్యలు తీసుకోవడం హర్షణీయమన్నారు. ప్రధానంగా డైట్ బిల్లుల సత్వర చెల్లింపులు, కాస్మోటిక్ ఛార్జీల విడుదల, ఆహార నాణ్యత మెరుగుదల వంటి విషయాల్లో విద్యార్థులకు కొంత భరోసా కలిగించినట్లు ఆయన వెల్లడించారు. అయినప్పటికీ సంక్షేమ హాస్టళ్లలో అనేక సమస్యలు తిష్టవేసినట్లు మాధవ్ తెలిపారు. భవనాలు శిథిలావస్థకు చేరుకోవడం, తాగునీటి కొరత, లోపించిన పరిశుభ్రత, సరైన పోషకాహారం అందకపోవడం, వైద్య సదుపాయాలు, విద్యా సాయం లేకపోవడం వంటి సమస్యల తీవ్రత ఉందన్నారు. కొన్ని చోట్ల తమ సమస్యలను చెప్పేందుకే విద్యార్థులు భయపడుతున్న పరిస్థితి నెలకొనడం పట్ల మాధవ్ ఆందోళన వ్యక్తం చేశారు. వేసవి సెలవులను సావకాశంగా తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా వసతి గృహాల్లో సమగ్ర సంస్కరణలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇందులో భాగంగా హాస్టళ్లలో తల్లిదండ్రుల సమావేశాల నిర్వహణ, విద్యార్థుల సమస్యల నమోదు వ్యవస్థ ఏర్పాటు, మౌలిక సదుపాయాలపై ఆడిట్, ప్రమాదకర భవనాల పునర్నిర్మాణం, డైట్ ఛార్జీల పెంపు, ఆరో ప్లాంట్లు ఏర్పాటు, పరిశుభ్రత పర్యవేక్షణకు బృందాలు, ట్యూటర్ల నియామకం, డిజిటల్ లెర్నింగ్ వంటి సదు-పాయాలు కల్పించాలన్నారు. అన్ని వసతి గృహాల్లో సీసీ టీవీలు ఏర్పాటు చేయడంతో పాటు బాలికల వసతి గృహాలకు మహిళా వార్డెన్ల నియామకం, డీబీటీ విధానంలో పారదర్శకంగా బిల్లుల చెల్లింపు, ఫిర్యాదుల పరిష్కారానికి టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు వంటి పటిష్టమైన చర్యలు చేపట్టాలని మాధవ్ పేర్కొన్నారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు విద్యార్థులతో ఓపెన్ మీటింగ్‌లు నిర్వహించాలన్నారు. సంక్షేమ హాస్టళ్లను వసతి గృహాలుగా చూడకుండా అణగారిన వర్గాల పిల్లల భవిష్యత్తును నిర్మించే కేంద్రాలుగా రూపుదిద్దాలని ఆయన సూచించారు. ప్రతి విద్యార్థి తన హాస్టల్‌ను గర్వంగా భావించే పరిస్థితులు కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా ఆయన పేర్కొన్నారు. తద్వారా వేసవిని సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థిలో ప్రభుత్వంపై నమ్మకం పెంపొందించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని మాధవ్ కోరారు.

# గుజరాత్ మున్సిపల్ ఎన్నికల్లో భాజపా క్లీన్‌స్వీప్




గుజరాత్ మున్సిపల్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ తన ఆధిత పత్యాన్ని నిలుపుకుంది. 9,900కు పైగా స్థానిక సంస్థలకు ఓట్ల లెక్కింపు జరగ్గా భాజపా 6,472 స్థానాల్లో విజయం సాధించింది. భాజపా కాంగ్రెస్, ఇతర పార్టీలపై తిరుగులేని ఆధిక్యాన్ని ప్రదర్శించిం . కాంగ్రెస్ పార్టీ 1,412 స్థానాలను దక్కించుకోగా, స్వతంత్ర అభ్యర్థు లు, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), ఎంఐఎం వంటి ఇతర పార్టీలు కలిసి 597 స్థానాలను గెలుచుకున్నాయి. కొత్తగా ఏర్పడిన 9 మున్సిపల్ కార్పొరేషన్లతో పాటు మొత్తం 15 కార్పొరేషన్లను గెలుచుకుని క్లీన్ స్వీప్ చేసింది. అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరే షన్‌లో 192 కార్పొరేటర్ల స్థానాలకు గాను 160 కార్పొరేటర్లను దక్కించుకుంది.

# ఆస్పత్రుల్లో ఆయుష్మాన్ కార్డులు అనుమతించాలి

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన సీనియర్ సిటిజన్, ఆయుష్మాన్ వయో వందన కార్డులను అంగీకరించేలా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ప్రభుత్వాన్ని కోరారు. వృద్ధుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం దీనిపై తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. బీజేపీ జనతా వారధి కార్యక్రమంలో 'సర్వస్పర్శి- సర్వవ్యాప్తి' కార్యక్రమంలో భాగంగా ప్రజలను కలుస్తున్నప్పుడు పెద్ద సంఖ్యలో వృద్ధులు కలిసి తామెదుర్కొంటున్న సమస్యలను వివరిస్తున్నారన్నారు. అనేక ఆసుపత్రుల్లో ఆయా కార్డులను అంగీకరించక ఇబ్బందులు పడుతున్నట్లు వారు పార్టీ దృష్టికి తీసుకొస్తున్నట్లు తెలిపారు. వృద్ధుల గౌరవం, భద్రత, సౌకర్యాల పరిరక్షణ ప్రతి సమాజం బాధ్యతని మాధవ్ పేర్కొంటూ దీనిపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆయుష్ (ఆయుర్వేద, యోగా, నేచురోపతి, యునాని, సిద్ధ, హోమియోపతి) వైద్యవ్యవస్థ అభివృద్ధి అవసరాన్ని మాధవ్ ప్రస్తావించారు. ప్రాచీన భారతీయ వైద్య విధానాలకు దేశీయంగానే కాక అంతర్జాతీయ స్థాయిలో కూడా గుర్తింపు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఆయుష్ రంగాన్ని మరింత బలోపేతం చేయడం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు సహజ సిద్ధమైన, అందుబాటులో ఉన్న వైద్యం అందించడం ఆరోగ్య పరిరక్షణలో కీలకమని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లోని బీజేపీ మంత్రుల సమన్వయంతో ఆయుష్ ఆసుపత్రులు, వైద్య కేంద్రాలు, విద్యాసంస్థలను అభివృద్ధి చేయడానికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని మాధవ్ సూచించారు.

## ఆలయ భూములకు రక్షణ

హిందూ దేవాలయ భూముల ఆక్రమణలు అడ్డుకుని, శిథిల ఆలయాల పునర్నిర్మాణం చేపట్టాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో వినతిపత్రాలు సమర్పించామని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. జనతా వారధితో పాటు పలు పర్యటనల్లో హిందూ ఆలయ ధర్మకర్తలు, భక్తుల నుంచి ఆయా సమస్యలపై ఆందోళనలు వ్యక్తమవు తున్నాయని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 'హిందూ దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయం, ఆధ్యాత్మికతకు ప్రతీకలు. ఇటీవలి పరిణామాలు కలవరాెడు తున్నాయి. ఆకివీడు రామా లయం పునర్నిర్మాణంలో జరిగిన అల్లర్లు, శ్రీరామనవమి రోజున ఉపసభాపతిపై దాడియత్నం, కొందరికి తీవ్ర గాయాలవడం ఆందోళనకు గురిచేస్తోంది. ఇలాంటి అల్లర్లను ప్రోత్సహించే సూత్రధారులపై చర్యలు తీసుకోవాలి. అభివృద్ధి పేరుతో 8 వేల ఎకరాల దేవాదాయ శాఖ భూములను ప్రభుత్వం తీసుకుంది. రూ. లక్షల కోట్ల విలువైన భూమి ఆక్రమణలకు గురైంది. 1.50 లక్షల ఎకరాలకు పైగా ప్రైవేటు వ్యక్తుల సర్వే నంబర్లలో కలిసిపోయాయి. వీటిపై దర్యాప్తు జరపకుండా ఆ భూములు ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వాలని ప్రకటించడం ఆందోళనకరం. 33 ఏళ్ల దీర్ఘకాలిక లీజు పేరుతో అర్బన్ ప్రాంతాల్లోని ఆలయ భూములు ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వాలనే విధానం సరికాదు. కొందరు అధికారులు గత ప్రభుత్వ ఆలోచనలు కొనసాగిస్తూ ఆలయ భూములు దోచిపెట్టాలన్న ధోరణితో వ్యవహరించడం హిందూ సమాజాన్ని తీవ్రంగా బాధిస్తోంది' అని మాధవ్ తెలిపారు.

## తమిళనాడు మత్స్యకారులపై చర్యలు తీసుకోండి

ఆంధ్ర తీర ప్రాంతంలోకి అక్రమంగా చొరబడి రాష్ట్ర మత్స్యకారులను భయ-భ్రాంతులకు గురి చేస్తున్న తమిళనాడు మత్స్యకారులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ డిమాండ్ చేశారు. నెల్లూరు, ఒంగోలు, బాపట్ల జిల్లాల్లోకి కడలూరు, కారేకల్ ప్రాంతాల నుంచి స్పీడు బోట్లలో వచ్చి దౌర్జన్యాలకు పాల్పడటం పట్ల ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. ఇటీవల నెల్లూరు జిల్లా జువ్వలదిన్నె ప్రాంతంలో అక్రమంగా సంచరిస్తున్న తమిళనాడు బోట్లను స్థానిక మత్స్యకారులు నిర్బంధించడం ఉద్రిక్తతకు దారితీసిందన్నారు. దాడికి పాల్పడుతున్న వారిపై ఏ విధమైన చర్యలు తీసుకోకపోవడంతో స్థానిక మత్స్యకారుల్లో అభద్రతా భావం నెలకొందని పేర్కొంటూ, నిర్బంధించిన బోట్లను రాత్రికి రాత్రే విడుదల చేసి తమిళనాడుకు పంపడం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. తీరప్రాంత మెరైన్ పోలీస్ స్టేషన్లను ఆధునీకరించాలని, మత్స్యకారులను హోంగార్డులుగా భాగస్వామ్యం చేయాలని, కోస్టల్ గార్డు సహకారంతో మెరైన్ పర్యవేక్షణను బలోపేతం చేయాలని సూచించారు. 2010 నుంచి అమలులో ఉన్న కోస్టల్ సెక్యూరిటీ టెక్నికల్ వ్యవస్థను పునరుద్ధరించడంతో పాటు మాజీ నేవీ, స్థానిక మత్స్యకారులను తిరిగి నియమించాలని కోరారు.

మోడీకి కృతజ్ఞతలు..

రాష్ట్రంలోని లక్షలాది మంది మత్స్యకారుల నిరంతర డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని అమరావతిలో ఎన్ఎఫ్‌డీబీ (నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డ్) ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు మాధవ్ తెలిపారు.

# మహిళా బిల్లును కాంగ్రెస్ ఓడించినందుకు ప్రజల నిరసన కార్యక్రమాలు






















Declaration : Rc.(A11)A9/150-11/2023 RNI.NO.70770I1999.




Published and Printed by NOOKALA MADHUKAR on behalf of Bharateeya Janata Party and Printed at Kala Jyothi Process Pvt Ltd, Nidumukkula Village, Guntur -522016, Andhra Pradesh , A.P. Editor : VAMARAJU SREE SATYA MURTHY Phone: 0866-2441135, 9494949059. Email.kamalavani2017@gmail.com